


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం

fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

26-1-2025 ఆదివారం సంపుటి: 30 సంచిక: 358 పేజీలు: 12 వెల: 8.00




## శుభాకాంక్షలు

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

-డా. గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ &మేనేజింగ్ డైరెక్టర్



డి. నాగేశ్వర రెడ్డి (పద్మ విభూషణ్) | నందమూరి బాలకృష్ణ (పద్మ భూషణ్) | ఎం. నగఫణిశర్మ (పద్మశ్రీ)

### డి. నాగేశ్వరరెడ్డి సహా 7గురికి పద్మ విభూషణ్

## బాలకృష్ణకు పద్మభూషణ్, నాగఫణిశర్మకు పద్మశ్రీ

### 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ

### రెండు తెలుగు రాష్ట్రాలకు ఏడు పద్మ పురస్కారాలు

### 139 మందికి పద్మ పురస్కారాలు ప్రకటించిన కేంద్రం

7లో



తెలుగు పద్మశ్రీలు: మంద కృష్ణమాదిగ, కె.ఎల్. కృష్ణ, రాఘవేంద్రాచార్య, మిర్యాల అప్పారావు

# సుపరిపాలనకు దిక్సూచి భారత్

## దేశ ప్రజలకు రాష్ట్రపతి ముర్ము గణతంత్ర దినోత్సవ సందేశం



**న్యూఢిల్లీ, జనవరి 25:** స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఈ ఏడాది గణనీయమైన నిర్ణయాలతో మరింత ముందుకు వెళుతున్నామని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. గణతంత్రదినోత్సవం సందర్భంగా ఆమెదేశప్రజలనుద్దేశించి తన సందేశం ఇచ్చారు. ప్రపంచదేశాలకు ధీటుగా ఎదుగుతున్న భారత్ ఆర్థికవృద్ధిలో కూడా పోటీపడుతోందని, దీనివల్ల ఉపాధి అవకాశాలుపెరిగాయని, రైతులు, కార్మికుల ఆదాయవనరులు పెరిగాయని అన్నారు. 25 కోట్లమందిని పేదరికంనుంచి విముక్తి కల్పించామని రాష్ట్రపతి అన్నారు. ఒకదేశం ఒకే ఎన్నిక వ్యవస్థతో విధానాల్లో ఉన్న లోపాలను అరికట్టడంతోపాటు ఆర్థికభారాన్ని తగ్గించుకోగలుగుతామని ఆమెఅన్నారు. రాష్ట్రాలపైనా ఆర్థికభారం తగ్గుతుందన్నారు. ఎన్నికల షెడ్యూలు నిర్దేశించే బిల్లు దేశ సుపరిపాలనకు నాందిపలుకుతుందని అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కాలంనాటి ఆలోచనా విధానాల శకలాలను రూపుమాపేందుకు ప్రధాని మోడీ ఆధ్వర్యంలో విశేష కృషిజరుగుతోందన్నారు. కొత్త ఆధునిక చట్టాలు తెచ్చామని, ఐపిసి, సిఆర్‌పిసి, సాక్ష్యం చట్టం స్థానంలోనే బిఎన్ఎస్, బిఎన్ఎస్ఎస్, బిఎస్ఎలను తీసుకురాగలిగామని ముర్ము పేర్కొన్నారు. సంక్షేమానికిప్రాధాన్యం, ప్రాథమిక అవసరాలను తీర్చడం, అందరికీ పక్కా ఇల్లు, సురక్షిత మంచినీటి అవసరాలను తీర్చడం ద్వారానే సమ్మిళిత వృద్ధిని >>2

# అమరావతి అభివృద్ధి మొదలు

- దావోస్ నేపథ్యంలో రాష్ట్రానికి రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు
- ఒకప్పుడు ఐటి, ఇప్పుడు ఎఐ గురించి చర్చలు
- బిల్‌గేట్స్ సహకారం మనకుంది..
- 15% జిడిపి వృద్ధి రేటు మా లక్ష్యం: సిఎం చంద్రబాబు




**విజయవాడ,జనవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధి మళ్లీ మొదలయ్యిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. శనివారం మీడియాతో ముఖ్యమంత్రి మాట్లాడుతూ,2028 తర్వాత జీడీపీ వృద్ధిరేటులో చైనాను భారత్ అధిగమిస్తుందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గూగుల్ కంపెనీ వస్తే చాలా ఉద్యోగాలు వస్తాయన్నారు. మనం జాబ్ అడగడం కాదు.. ఇచ్చే స్థితిలో ఉండాలని సీఎం వెల్లడించారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం రూ.12,148 కోట్లు ఇవ్వడంతో పనులు పునః ప్రారంభం అయ్యాయని చెప్పారు. డయాఫ్రమ్ వాల్ పనులు మొదలుపెట్టినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం మళ్లీ రివైవల్ ప్యాకేజీ ఇచ్చిందని పేర్కొన్నారు. విశాఖ రైల్వే జోన్ పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయని చంద్రబాబు చెప్పారు. దావోస్ పర్యటన అనంతరం సిఎం చంద్రబాబు సచివాలయంలోను, ఉండవల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయంలోనే వేర్వేరుగా మీడియాతో మాట్లాడారు..దావోస్ పర్యటనకు సంబంధించిన వివరాలను సిఎం మీడియాకు తెలియజేశారు. దావోస్ అనేది నాకు కొత్త కాదు.. దావోస్‌కు వెళ్లాలని ట్రెండ్ చేసింది నేనే అని అన్నారు. మొట్టమొదటి సారిగా 1995 ముఖ్యమంత్రి అయ్యాక.. 1997 నుంచి దావోస్‌కు వెళ్లినట్లు తెలిపారు. కేవలం రాష్ట్ర ప్రయోజనాల కోసం దావోస్ పర్యటన కొనసాగిందన్నారు.. వివిధ కంపెనీల దిగ్గజాలతో సిఎం సమావేశమై ఎపిలో పెట్టుబడులు పెట్టాలని కోరామన్నారు.. అందుకు వారు సానుకూలంగా స్పందించారు కూడా. తన పర్యటనలో పాల్గొన్న మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ ప్రపంచంలో అత్యుత్తమ కంపెనీలతో మాట్లాడి,రాష్ట్రానికి మంచి పెట్టుబడులు రావడానికి దోహదం చేసారు. దావోస్ పర్యటన కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రసిద్ధ కంపెనీలకు చెందిన ప్రతినిధులను కలిసి వారితో ఒప్పందాలు చేసుకునే వీలు కలిగిందని తెలిపారు. ఏఏ కంపెనీలో ఒప్పందాలు చేసుకున్నామో ప్రజలకు తెలియజేశారు. దావోస్ పర్యటన సందర్భంగా చేసుకున్న ఒప్పందాలపై చాలా మందికి అనుమానాలు ఉన్నాయని విమర్శలు గుప్పించారు.

అమరావతిలో మీడియాతో ఆయన మాట్లాడారు. ఈ ఆర్థికసదస్సులో.. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, నేచర్ ఫార్మింగ్ గురించి మాట్లాడుకున్నాం.. ఐటీ నుంచి ఏఐ వరకూ చర్చించాం అన్నారు. వెయ్యి కి.మీ సముద్రతీరం ఏపీకి గొప్ప అవకాశం అని.. దీన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటే బ్లూ ఎకానమీ పెరుగుతుందని కొనియాడారు. ఒకప్పుడు ఐటీ అంటే.. హైటెక్ సిటీ అనేలా గుర్తింపు తీసుకొచ్చాం అని సిఎం అన్నారు. దావోస్‌లో 27 కంపెనీల ప్రతినిధులతో సమావేశాలు జరిగాయన్నారు. అమరావతిలో పనులు ప్రారంభం కానున్నాయని విద్య, వైద్యం, ఇన్‌ఫ్రా >>2

# జగన్ వద్దన్నా.. రాజీనామా చేశా

### అసత్యాలు పలుకలేకే రాజకీయాల నుంచి తప్పుకుంటున్నా..

### కాకినాడ పోర్టు కేసుతో ఎలాంటి సంబంధం లేదు: విజయసాయి రెడ్డి



శనివారం న్యూఢిల్లీలో రాజ్యసభ చైర్మన్‌కు రాజీనామా సమర్పిస్తున్న విజయసాయి

**విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త :** ప్రస్తుత పరిస్థితుల్లో వైఎస్సార్సీకి న్యాయం చేయలేక తన సీటు కూటమికి పోతుందని తెలిసినా రాజీనామా చేస్తున్నానని విజయసాయిరెడ్డి ప్రకటించారు. రాజ్యసభ చైర్మన్‌కు రాజీనామా పత్రం ఇచ్చిన తర్వాత మీడియాతో మాట్లాడారు. రాజీనామాలకు వైఎస్సార్సీకి న్యాయం చేయలేకపోతున్నందుకే రాజీనామా చేశానన్నారు. జగన్‌కు చెప్పే రాజీనామా చేస్తున్నానని ఆయనవద్దన్నారని.. పార్టీ అండగా ఉంటుందని చెప్పా రన్నారు. కానీ తాను మాత్రం రాజీనామా నిర్ణయం మారదని చెప్పానన్నారు. తాను నీతి, నిజాయితీగా బతకాలనుకుంటున్నానని, చెడ్డపేరు తెచ్చుకోవడం ఇష్టంలేదని విజయసాయిరెడ్డి చెప్పుకొచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో అబద్ధాలు చెప్పకపోతే రాజకీయాలు చేయడం కష్టమని, అబద్ధాలు చెప్పలేక రాజకీయాల నుంచి వైదొలుగుతున్నానన్నారు. బెంగళూరు, విజయవాడ, విశాఖల్లో ఒక్కో ఇల్లు ఉంది కానీ.. ఇంకేమీ లేదన్నారు. తన కుమార్తె, అల్లుడికి వేల కోట్లు ఉన్నాయని వారి ఆస్తులు తనకు ఆపాదిస్తే ఏమీ చేయలేనని చెప్పుకొచ్చారు. చంద్రబాబును రాజకీయంగా వ్యతిరేకించాను తప్ప.. వ్యక్తిగతంగా వైరం పెట్టుకోలేదని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. చెన్నైలో ఉన్నప్పటి నుంచి పవన్ కల్యాణ్‌తో పరిచయం ఉందన్నారు. కేసుల మాఫీ కోసం రాజీనామా చేశానని అంటున్నానని.. ఎన్ని ఇబ్బందులు పెట్టినా జగన్ కేసుల్లో అప్రూవల్‌గా మారలేదన్నారు. కూటమి ప్రభుత్వం చాలా కేసులు పెట్టిందని.. అయినా ధైర్యంగా ఎదుర్కొంటానన్నారు. పోర్టుకేసుతో తనకు సంబంధం లేదని సాయిరెడ్డి చెప్పుకొచ్చారు. వైసీపీలో >>2

## పుణేలో కొత్త వైరస్

# జిబి సిండ్రోమ్


### 73 కేసులు గుర్తింపు

**పూణె, జనవరి 25:** ప్రపంచదేశాలు ఇప్పటికే పలు వైరస్‌లతో సతమతం అవుతుంటే భారత్‌లో ఇపుడు కొత్తగా మరో వైరస్ బయటపడింది. తాజాగా మహారాష్ట్రలోని పూణె ఆసుపత్రుల్లో 73 కేసులు బయటపడ్డాయి. వీరిలో 14 కేసుల్లో తీవ్రత ఎక్కువ ఉన్నట్లు గుర్తించడంతో కేంద్రంకూడా అప్రమత్తం అయింది. కేంద్ర వైద్యఆరోగ్యశాఖనుంచి ప్రత్యేక ప్రతినిధిబృందం ఇపుడు పూణెకు చేరుకున్నారు. ఇంటింటా సర్వేను ప్రారంభించారు. ఈ వైరస్ వివరాలపై ఇప్పటికేవిచారణను ప్రారంభిం చారు. గులియన్ బార్‌సిండ్రోమ్ >>2

### ఇద్దరికి కీర్తిచక్ర 14మందికి శౌర్యచక్ర

# అవార్డులు

**న్యూఢిల్లీ, జనవరి25:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్రం కీర్తిచక్ర, శౌర్యచక్ర అవార్డులను ప్రకటించింది వీటితోపాటే 93 గ్యాలంట్రీ అవార్డులను కూడా రాష్ట్రపతిద్రౌపది ముర్ము ఆమోదించారు. త్రివిధదళాలకు చెందినవారిని గ్యాలంట్రీ అవార్డులకు ఎంపిక చేస్తున్నసంగతి తెలిసిందే. కీర్తిచక్ర అవార్డుకు ఒకరు, ముగ్గురినిశౌర్యచక్ర అవార్డులకు మరణానంతరం ఎంపికచేసారు. పంజాబ్‌రెజిమెంట్‌కు చెందిన 22 రాష్ట్రా రైఫిల్స్‌లోపని చేస్తున్న మేజర్‌మంజిత్‌కు కీర్తిచక్ర అవార్డు లభించింది. ఆర్టిలరీ రెజిమెంట్‌కుచెందిన నాయక్ దిల్వార్‌ఖాన్‌కు మరణానంతరం కీర్తిచక్ర అవార్డునిచ్చారు. ఇక శౌర్యచక్ర అవార్డుల్లో రాష్ట్రీ రైఫిల్స్‌నుంచి యాంటి టెర్రిస్టు ఆపరేషన్‌లో పాల్గొన్న మేజర్ ఆశిష్ దహియాతోపాటు మేజర్‌కునాల్, మేజర్ సతేందర్‌ధంకర్, కెప్టెన్ దీపక్‌సింగ్, అసిస్టెంట్ కమాండెంట్ ఏషెన్‌థంగ్‌నికాన్, సుబేదార్ వికాస్ తోమర్, సుబేదార్ మోహన్‌రామ్, హవల్దార్‌రోహిత కుమార్, హవల్దార్‌ప్రకాష్ తమంగ్‌లకు శౌర్యచక్రఅవార్డులు లభించాయి.




శనివారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబువో సుబియాంటో

## ద్వైపాక్షిక బంధం మరింత పటిష్టం

### భారత్, ఇండోనేసియా అధినేతల వెల్లడి

2లో



# రిపబ్లిక్‌డే వేడుకలకు సిద్ధమైన మున్సిపల్ స్టేడియం

**విజయవాడ జనవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి:** 76వ గణతంత్ర దినోత్సవం జరుపుకోనుంది. దేశవ్యాప్తంగా రిపబ్లిక్ డే సంబరాలు ఘనంగా జరగనున్నాయి. మరోవైపు విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధమైంది. రిపబ్లిక్ డే సందర్భంగా రేపు ఉదయం 9 గంటలకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జాతీయ పథాకాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. పలు శాఖల మంత్రులు, ప్రధాన కార్యదర్శులు కూడా హాజరుకానున్నారు. అనంతరం గవర్నర్ సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించనున్నారు. స్టేడియంలో కవాతులతో పోలీసులు, ఇండియన్ ఆర్మీ, ఎన్సీసీ దళాలు స్కౌట్స్ అండ్ గైడ్స్ బృందాలు పాల్గొననున్నాయి. కార్యక్రమంలో భాగంగా పలు ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన నిర్వహించనున్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. మరోవైపు రాష్ట్ర శాసన మండలి, అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టుల్లో గణతంత్ర దినో >>2



రిపబ్లిక్‌డే రోజున ఢిల్లీలో ప్రదర్శించే ఏటికొప్పాక బొమ్మల శకటం

# ఏటికొప్పాక బొమ్మలతో ఎపి శకటం

**విజయవాడ,జనవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** గణతంత్ర దినోత్సవం వేళ కర్తవ్యపథ్‌లో ఏటికొప్పాక బొమ్మలతో కూడిన ఆంధ్రప్రదేశ్ శకటం ఈసారి ప్రత్యేకంగా నిలవనుంది. ఇది మన పూరా కళాకారుల ప్రతిభకు దక్కిన అరుదైన గౌరవం.అనకాపల్లి జిల్లా ఏటికొప్పాక బొమ్మలు మన రాష్ట్ర కీర్తి కిరీటంలో కలికితురాయిగా మారుతున్నాయి. కళాకారుల ప్రతిభతో, సాంప్రదాయబద్ధంగా ఎటు చూసినా నునుపుగా ఉండే ఈ కళాఖండాలు ఎన్నో ఏళ్లుగా చిన్నారుల చేతుల్లో ఆటవస్తువుల్లా మారి మెరుసున్నాయి. ఎలాంటి రసాయనాలు ఉపయోగించకుండా అడవిలో దొరికే కట్టెలతో ఈ బొమ్మలు తయారు చేస్తారు. శకటంపై ప్రదర్శించనున్న బొమ్మలను తయారుచేసేందుకు సంతోష్ అనే కళాకారుడు ఎంతో శ్రమించి తయారు చేస్తున్నారు. బొమ్మలు దేశవిదేశాల్లోనూ ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకతను సగర్వంగా చాటిచెబుతున్నాయి. ఎటు చూసినా నునుపుగా ఉండే ఈ కళాకండాలు ఎన్నో ఏళ్లుగా చిన్నారుల చేతుల్లో ఆటవస్తువుల్లా మారి మురిసిపోతున్నాయి. చివరికి దేశ ప్రధాని మోడీని సైతం మైమరిపించాయి. ఏటికొప్పాక బొమ్మలు మన రాష్ట్ర కీర్తి కిరీటంలోని ఓ కలికితురాయి.

# జగన్ వద్దన్నా.. రాజీనామా చేశా

>> తన ప్రాధాన్యాన్ని ఎవరూ తగ్గించలేరన్నారు. జగన్ కేసులో అప్రూవర్‌గా మారాలని తనపై ఒత్తిడి వచ్చిందని విజయసాయిరెడ్డి వెల్లడించారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తనపై కేసు నమోదు చేశారని చెప్పారు. లుకౌట్ నోటీసులు కూడా జారీ చేశారని వివరించారు. తన రాజీనామాతో కూటమికే లాభమని ఆయన చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కాకినాడ పోర్టు అంశంలో తనపై కేసు నమోదు చేశారని చెప్పారు. తనపై లుకౌట్ నోటీసులు జారీ చేశారని తెలిపారు. కేవీ రావుతో తనకు సంబంధాలు లేవని సాయి రెడ్డి స్పష్టం చేశారు. విక్రాంత్ రెడ్డిని కేవీ రావు వద్దకు తాను పంపించలేదని అన్నారు. సిఐబి తనను విచారణకు పిలవలేదని తెలిపారు. రాజకీయాల నుంచి తప్పుకుంటే తాను బలహీనుడిగా మారుతానని... అలాంటప్పుడు రాజీనామా చేస్తే తనను కేసుల నుంచి ఎందుకు తప్పిస్తారని ప్రశ్నించారు. న్యూస్ ఛానల్ పెట్టే అంశంపై పునరాలోచన చేస్తానని చెప్పారు. బెంగళూరు, విజయవాడలో ఒక్కొక్క ఇల్లు, వైజాగ్‌లో ఒక అపార్ట్‌మెంట్... ఇవే తన ఆస్తులని తెలిపారు. బిజెపి ఎంపీ పదవి గురించి కానీ, గవర్నర్ పదవి గురించి కానీ తనకు ఎవరి నుంచి ఎలాంటి హామీలు లేవని చెప్పారు. కాగా జగన్ మోహన్ రెడ్డి అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడని, తనలాంటి లాంటి వాళ్ళు 1000 మంది పార్టీ మారిన..ఆయనకి ప్రజాదరణ తగదని విజయసాయిరెడ్డి అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉండగా తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తూ రాజీనామా పత్రాన్ని రాజ్యసభ ఛైర్మన్‌కు అందజేయగా దానిని ఆమోదించారు. విజయసాయి రాజీనామాతో రాజ్యసభలో ఒక స్థానం ఖాళీ అయినట్టు రాజ్యసభ బులెటిన్ విడుదల చేసింది. విజయసాయిరెడ్డి రాజీనామా వ్యవహారం ఇలా ఉండగా, వైఎస్ వివేకా ఘటనపై కూడా ఆయన స్పందిస్తూ మరికొన్ని సంచలన ప్రకటనలు చేశారు. వివేకానందరెడ్డి చనిపోయినట్టు తెలిసి షాక్‌అయ్యానని, వెంటనే అవినాష్‌రెడ్డికి ఫోన్ చేసి వివరాలు అడగగా, అవినాష్ మరో వ్యక్తికి ఫోన్ ఇచ్చారని, ఆ వ్యక్తి గుండెపోటుతో వివేకా చనిపోయినట్టు తనకు చెప్పారని సాయి రెడ్డి వెల్లడించారు. ఫోన్‌లో వచ్చిన సమాచారమే మీడియాకు చెప్పానని ఆయన స్పష్టం చేశారు.

# అమరావతి అభివృద్ధి మొదలు

>> రంగాల్లో కీలకంగా మారుతుందని స్పష్టం చేశారు. పోలవరంలో కూడా కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణంతో పనులు ఊపందుకున్నాయన్నారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పనులు పూర్తి చేసి నీళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. స్టీల్ ప్లాంట్ కోసం కేంద్రం 11,457 కోట్లతో రివైవ్ ప్యాకేజ్ ఇచ్చిందని గుర్తు చేశారు.

ఒకప్పుడు ఐటీ గురించి మాట్లాడేవారు.. ఇప్పుడు ఏఐ గురించి మాట్లాడుతున్నారని సీఎం చంద్రబాబు అన్నారు. అప్పుడు ఐటీ.. ఇప్పుడు ఏఐ యుగం, భవిష్యత్ అంతా గ్రీన్ ఇండస్ట్రీ, గ్రీన్ హైడ్రోజన్ మాత్రమే ఉంటుందన్నారు. భవిష్యత్ అంతా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మీదనే ఉంటుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం భవిష్యత్‌లో బాగా ప్రాధాన్యత సంతరించుకుంటుందన్నారు. మొన్న నేను జూరిచ్ వెళ్లినప్పుడు 500 మంది తెలుగు వాళ్లు వచ్చారు. అందులో చాలా మంది కంపెనీలు పెట్టారు. 100 దేశాల్లో తెలుగువాళ్లు ఉన్నారు. రాబోయే ఐదేళ్లలో మన వాళ్ళు.. అన్ని దేశాలకు వెళతారు. సీఐఐతో కలిసి సింగపూరులోని ఐఎమ్‌బీని కలుపుకొని గ్లోబల్ లీడర్షిప్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తాం. అమరావతిలోనే ఈ సెంటర్‌ను ఏర్పాటు చేస్తాం. మిగతా దేశాల్లో చాప్టర్‌లు ఉంటాయి. దావోస్ అంటే అందరు ఎన్ని ఎంవోయూలు చేశారని అంటారు.

**రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు..**

దావోస్ పర్యాటనంశాలతో పాటు పెట్టుబడుల గురించి సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "విమర్శలు చేసేవారు ఐదేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమైనా తీసుకువచ్చారా?. మాతృభూమి మీద ప్రేమతో వచ్చిన అమరరాజాను వేధించారు. కానీ ఎన్డీయే ప్రభుత్వంలో అటువంటి వేధింపులు ఉండవు. రూ.95 వేల కోట్లతో బిపిసిఎల్ రిఫైనరీ ఏపీలో స్టార్ట్ కాబోతుంది. అతిపెద్ద రిఫైనరీ రామాయపట్నంలో రూ.96 వేల కోట్లతో వస్తుంది. మిట్టల్ ప్లాంట్ అనకాపల్లికి వస్తోంది. రూ.1.35లక్షల కోట్లతో పనులు మెదలుపెడుతున్నారు. మరో సంవత్సరంలో కాకినాడకు గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ రాబోతుంది. మొత్తం రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులతో వివిధ పరిశ్రమలు ఏపీకి రాబోతున్నాయి. గూగుల్ హెడ్‌తో మొన్న మాట్లాడాం. వారికి ఉన్న సమస్యలన్నీ తొలగించా. గూగుల్ సెంటర్ వైజాగ్‌లో ప్రారంభమైన వెంటనే అది గేమ్ ఛేంజర్ అవుతుంది. టీసీఎస్ కూడా వైజాగ్‌లో సెంటర్ ఏర్పాటు చేయబోతుంది. వైజాగ్ త్వరలో ఐటీ హబ్ కాబోతుంది.

**బిల్ గేట్స్ సహకారం..**

దావోస్ పర్యటనలో బిల్ గేట్స్‌తో మాట్లాడిన సమయంలో ఏఐ, దీప్ టెక్ ప్రాజెక్టుల్లో ఏపీకి అడ్వైజర్‌గా ఉండాలని ఆయన్ని కోరాను. అందుకు బిల్ గేట్స్ అంగీకరించారు. బిల్ గేట్స్ వైద్య రంగంలో కొన్ని వినూత్న పద్ధతులు ఏపీలో చేద్దామని చెప్పారు. ప్రివెంటివ్, క్యూరేటివ్ మెడిసిన్‌లోనూ వినూత్న పద్ధతులకు గేట్స్ మిలిందా ఫౌండేషన్ సహకరిస్తుందని ఆయన చెప్పారు. అయితే ఇవన్నీ చేయాలంటే సుస్థిర పాలన, ప్రభుత్వం కొనసాగింపు ఉండాలి. ఆ దిశగానే ప్రయత్నాలు చేస్తున్నాం. దావోస్ పర్యటనకు వెళ్తే మనం నాలెడ్జ్ అప్ గ్రేడ్ చేసుకోవచ్చు. ప్రపంచం ఎటు వెళ్తుందో తెలుసుకోవచ్చు. ప్రపంచం ఇప్పుడు గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఇండస్ట్రీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మీద నడుస్తోంది. మనం కూడా ఆ దిశగా వెళ్లాల్సిన అవసరం ఉంది. ఉత్పత్తులు చేసే వస్తువులు గ్లోబల్ రేంజ్‌లో తయారు చేస్తే ఎక్కువ రేటు సంపాదించవచ్చు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌లో దేశంలోనే ఏపీ హబ్‌గా మారాలి. ఇందు కోసం ప్రయత్నాలు ప్రారంభించాం.

**15శాతం జీడీపీ వృద్ధి రేటు మా లక్ష్యం**

2047 నాటికి 15 శాతం వృద్ధి రేటుతో 58 లక్షల తలసరి ఆదాయం నమోదు చేయించడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. సాంకేతికత పెంచడం, వ్యవసాయం, సేవల రంగం, టూరిజం, ఆక్వా ఇలా అన్ని రంగాల్లో ఎపి అభివృద్ధి చెందేలా చేయడం తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తమ లక్ష్యాల సాధనలో భాగస్వామి కావాలని బిల్ గేట్స్‌ను కోరానన్నారు. బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ద్వారా సహకారం అందించాలని కోరినట్లు తెలిపారు. డీప్‌టెక్, అగ్రి టెక్ లాంటి సాంకేతికతను లక్ష్యాల సాధనకు వినియోగించుకుంటామని అన్నారు.

**వ్యవస్థలను నాశనం చేసి మాపై విమర్శలా?**

గడిచిన ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసి వ్యవస్థలను నిర్వీర్యం చేసిన వాళ్లు మమ్మల్ని విమర్శిస్తున్నారు. ఐదేళ్లలో రూ.1000 కోట్ల ప్రాజెక్టయినా తెచ్చారా అని నేను ప్రశ్నిస్తున్నాను. పెట్టుబడుల కోసం దావోస్ వెళితే తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఒక వ్యక్తి మీద కోపంతో ఒక వ్యవస్థను నాశనం చేయడం ఏ రాష్ట్రంలోనూ జరగలేదు. ప్రజలకు నష్టం చేశారు. సింగపూర్ ప్రభుత్వానికి నేటికీ విశ్వసనీయత ఉంది. అమరావతికి అడగగానే మాస్టర్ ప్లాన్ ఉచితంగా తయారుచేసిచ్చారు. కానీ వారి మీద కేసులు పెట్టి వేధించారు. అమరావతి బ్రాండ్ నాశనం చేశారు. వీళ్ల అరాచకం చూశాక మన ఏపీకి ఎవరు వస్తారు చెప్పండి. నాయకుడిపై నమ్మకం లేకనే నేతలు వారి దారి వారు చూసుకుంటున్నారు.విధ్వంసం చేసిన వ్యక్తులు ఇంకా గొంతు చించుకుటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమర్ రాజా లాంటి సంస్థలను ఏపీ నుంచి తరిమేశారన్నారు. సాధారణ పౌరుడుకి మెరుగైన జీవన ప్రమాణాలు ఇవ్వడం, తలసరి ఆదాయం పెంచడమే తమ ఉద్దేశమని స్పష్టం చేశారు.



శనివారం న్యూఢిల్లీలో జాతీయ ఓటర్ల దినోత్సవ అవార్డులు ప్రదానం చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

# ద్వైపాక్షిక బంధం మరింత పటిష్టం

**న్యూఢిల్లీ, జనవరి 25:** భారత్ ఇండోనేసియా దేశాలమధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతంచేసుకోవాలని రెండు దేశాలు నిర్ణయించాయి. రక్షణ ఉత్పత్తుల తయారీ, వాణిజ్యరంగాల్లో పరస్పరం మేలుజరిగేవిధంగా ముందుకువెళ్లాలని నిర్ణయించుకున్నాయి. ఈ మేరకు ఇండొనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ప్రధానిమోడీ మధ్య జరిగినసమావేశంలో ఒప్పందం కుదరింది. సుబియాంతో మూడురోజుల భారత్ పర్యటనకు వచ్చిన సంగతి తెలిసిందే. ఆదివారం ఢిల్లీలోని కర్తవ్య పథ్‌లోజరిగే రిపబ్లిక్‌డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. శనివారం సమావేశం ముగిసిన తర్వాత ఇరుదేశాధినేతలు మీడియాతోమాట్లాడారు. భారత్‌కు ఇండోనేసియా కీలక భాగస్వామి అని మోడీ వ్యాఖ్యానించారు. 10 సభ్యదేశాలు కలిగిన ఆసియాన్‌తోపాటు ఇండోపసిఫిక్ కూటమిలో ఇండోనేసియాకు భారత్ అత్యంతప్రాధాన్యత ఇస్తోందన్నారు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా సంబంధాలు పటిష్టంచేసుకునేందుకు రెండుదేశాలు అంగీకరించినట్లు తెలిపారు. ద్వైపాక్షిక విధానాలకు సంబంధించి వివిధ అంశాలపై చర్చించామని మోడీ తెలిపారు. రక్షణ ఉత్పత్తుల తయారీ రంగంలో భారత్ ఇండోనేసియా కలిసి పనిచేయబోతున్నట్లు చెప్పారు. ఇండోపసిఫిక్ ప్రాంతంలో చైనా నౌకల సంచారం పెరుగుతున్న నేపత్యంలో సముద్ర రక్షణను బలోపేతంచేసే దిశగా ఇరుదేశాలమధ్య కీలక ఒప్పందం జరిగింది. కృత్రిమమేధ, ఇంటర్నెట్ డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పనపై ఇరు దేశాలు పరస్పర సహకార ఒప్పందం చేసుకున్నాయి. ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరుచు కునేందుకు ఇండోనేసియా కూడా సిద్ధంగా ఉందని ఆదేశ అధ్యక్షుడు సుబియాంతో అన్నారు. ఫిన్‌టెక్, ఎఐ, ఐఒటి, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రారంగాల్లో మరింత సహకారాన్ని పెంపొందించుకోవాలని నిర్ణయిం చినట్లు వెల్లడించారు. ఇండొనేసియానుంచి గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరయిన నాలుగో ప్రముఖుడు ప్రబోవో సుబియాంటో అని మోడీ ప్రశంసించారు.

# సుపరిపాలనకు దిక్సూచి భారత్

>> సాధించగలుగుతామని రాష్ట్రపతి అన్నారు. అణగారిన వర్గాలయిన ఎస్సీ, ఎస్టీ, ఒబిసిలకు కూడా ప్రభుత్వ ఫలాలు నేరుగా లభిస్తున్నాయని ఆమె అన్నారు. దేశప్రజాస్వామ్య వ్యవస్థను మరింత పటిష్టం అయిందనడానికి వీలుగా మొత్తం 15 మంది మహిళా సభ్యులు కీలకపాత్రపోషించారని ద్రౌపదిముర్ము కొనియాడారు. దేశ ఆర్థికవృద్ధి సంక్షేమంలో ఇపుడు మహిళలు కూడా కీలకపాత్రపోషిస్తున్నారని అన్నారు. 20వ శతాబ్దం స్వాతంత్ర్య సమరయోధులు ఆనాటి స్వాతంత్ర్యపోరాట పటిమను గుర్తుకు తెస్తున్నారని, మహాత్మాగాంధీ, రవీంద్రనాథ్‌ఠాగోర్, బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి మహనీయులు చేసిన కృషిని చాటిచెపుతున్నారన్నారు. స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, సహోదరత్వం వంటివి ఆధునిక ఆచరణీయ విధానాలని నాగరిక వారసత్వ సంపదలో వీటన్నింటినీ ప్రజలు అలవరుచుకోవాలన్నారు. స్వాతంత్ర్యపోరాటంలో పాలుపంచుకున్న గిరిజన యోధుడు బిర్సా ముండా 150వ జయంతిని కూడా నేడు అధికారిక వేడుకగా నిర్వహించుకోగలుగుతున్నామని, స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత భారత దేశ అభివృద్ధి ప్రపంచదేశాలకు సైతం తలమానికంగా నిలిచిందని ఆమె కొనియాడారు.

# పుణేలో కొత్త వైరస్ జిబి సిండ్రోమ్

>> (జిబిఎస్) అనిచెపుతున్న ఈ వైరస్ చికిత్సతో నివారించుకోవచ్చని అధికారులు చెపుతున్నారు. నాలుగు రోజుల్లోనే నాలుగురెట్టు కేసులు పెరిగాయి. ప్రాథమికంగా 26 కేసులను గుర్తించిన అధికారులు వీటిలోపెరుగుదలను కూడా గుర్తించారు. అయితే జిబిఎస్ కారణంగా ప్రాణహానిలేదని, ఇప్పటివరకూ మృతిచెందినట్లు ఒక్కకేసుకూడా నమోదుకాలేదు. పెద్ద ఆసుపత్రుల్లో నెలకు ఒకటి రెండుకేసులు వస్తున్నట్లు వైద్య అధికారులే చెపుతున్నారు. గడచిన వారంరోజుల్లో 14 మంది రోగులు ఆసుపత్రుల్లో చేరి వెంటిలేటర్ చిక్సిలు పొందుతున్నారు. క్యాంపిలోబాక్టర్ జెజుని అనే వ్యాధికారక బ్యాక్టీరియా ఈ జిబిఎస్ వైరస్‌కు కీలకమని వైద్యులు చెపుతున్నారు. మనిషిలోని రోగనిరోధక వ్యవస్థపై దాడిచేస్తుందని వైద్యనిపుణులు చెపుతున్నారు. అలాగే మనిషి నరాలను నిర్వీర్యంచేస్తుందన్నారు. మూత్రనమూనాలను సేకరించి పరీక్షలుచేయడంద్వారా ఈ వ్యాధికార బ్యాక్టీరియాను గుర్తించవ్చని ఆసుపత్రుల్లో చెపుతున్నారు.

# ఇస్రోకు గుండెకాయ మన శ్రీహరికోట

**శ్రీహరికోట (తడ), జనవరి 25 ప్రభాతవార్త:** శ్రీహరికోటలో అంతరిక్ష ప్రయోగ కేంద్రం ఏర్పడినప్పుడు ఇంత వేగంగా అభివృద్ధి చెందుతుందని ఏ ఒక్కరూ అనుకోలేదు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థకు మన తెలుగు నేల శ్రీహరికోట గుండెకాయగా మారింది. ఎంతో పురాణ చారిత్రక ప్రసిద్ధి చెందిన ఈ నేల ప్రస్తుతం అగ్రదేశాలతో పోటీపడి సత్తా చాటుతోంది. దేశాన్ని ఏలిన రాష్ట్రపతులు, ఉప రాష్ట్రపతులు, ప్రధానులు, ఉప ఉపప్రధానులు, మహా విజ్ఞానవంతులైన శాస్త్రవేత్తలు ఈ నేలలో కాలుమోపారు. ఐదు దశాబ్దాల ముందు శ్రీహరికోట పరిస్థితి వేరు. ఇప్పటి పరిస్థితి వేరు. అప్పట్లో చల్లా యానాదులు, తూర్పురెడ్లుగా పిలిచే ఒక తెగ వారు ఈ దీవిలోని 18 గ్రామాల్లో నివసించేవారు. అయితే డాక్టర్ విక్రమ్ సారాభాయ్ శ్రీహరికోటను గుర్తించి అంతరిక్ష ప్రయోగ కేంద్రానికి అనుకూలంగా ఉంటుందని కేంద్రప్రభుత్వానికి సిఫార్సు చేశారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా సూళ్లూరుపేటకు సమీపంలో ఉన్న శ్రీహరికోట దీవి ఒకవైపు బంగాళాఖాతం, మరోవైపు పులికాట్ సరస్సు వలన చుట్టూ నీళ్లతో నిండి ఉండేది. ఈ దీవిలోని గ్రామాల ప్రజలు తమకు ఏ సరుకులు కావాలన్నా పడవలలో తడకు వెళ్లి అక్కడి కొనుగోలు చేసి మళ్లీ పడవలలో తిరిగి వెళ్లేవారు. క్యూలెక్స్ దోమలు, బోదకాలు వ్యాధులతో బాధపడేవారు చిన్న కమతాలుగా మారి వ్యవసాయం పనులు చేసుకునేవారు. ఆ గ్రామాల ప్రజలను జాతి ప్రయోజనాల దృష్ట్యా అప్పటి ఉమ్మడి నెల్లూరు, ఉమ్మడి చిత్తూరు జిల్లాలకు తరలించిన కేంద్రప్రభుత్వం వారికి కొన్నిచోట్ల పునరావాసం కల్పించింది. 1971 అక్టోబర్‌లో శ్రీహరికోట హై ఆటిట్యూడ్ రేంజ్ (షార్)గా దీన్ని పేర్కొన్నారు. ఆ తర్వాత సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ షార్‌గా మార్పు చేశారు.

1979 నుంచే మన ఉపగ్రహాల ప్రయోగం

మొట్టమొదట కేరళలోని తుంబాలో కొన్ని చిన్న రాకెట్లను ఎగరేసిన ఇస్రో అనంతరం షార్ నుంచి ఉపగ్రహాలను ప్రయోగించే స్థాయికి చేరుకుంది.

## ఈ నెల 29న ఉదయం ప్రతిష్టాత్మక శత ప్రయోగం

### ప్రపంచ శాస్త్రవేత్తల చూపు మన షార్ వైపు

వందలాది మినీ ఉపగ్రహాల పరిశోధనల అనంతరం 1979 నుంచి మనమే స్వయంగా ఉపగ్రహాలు, రాకెట్లు రూపొందించుకునే స్థాయికి చేరుకున్నాం. ప్రారంభంలో స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ 3 (ఎస్ఎల్‌వి3) పేరుతో నాలుగు రాకెట్లు ఆగ్మెంటెడ్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎఎస్ఎల్‌వి) సిరీస్‌లో మరో నాలుగు ఉపగ్రహాలను ప్రయోగించారు. ఆ తర్వాత అసలు సిసలైన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పిఎస్ఎల్‌వి) సిరీస్ మొదలయింది.

ఈ నిజమైన రాకెట్‌ను వివిధ రూపాల్లో డిజైన్లు చేసి ఇప్పటికి 60 ప్రయోగాలు చేపట్టారు. ఆ తర్వాత జియో సింక్రనస్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో ప్రస్తుతం జరుగుతున్న 100వ ప్రయోగంతో 17 సంఖ్యకు చేరనుంది. వీటన్నింటికీ తోడు ఎక్కువ బరువు గల ఉపగ్రహాలను అంతరిక్షంలో చేర్చడానికి అప్పట్లో బాహుబలిగా పేరు తెచ్చుకున్న మార్క్3, ఎల్‌విఎం3 వంటి సిరీస్ కొనసాగుతోంది. ఈ తరహా రాకెట్‌తోనే చంద్రయాన్-3ని ప్రయోగించి అగ్ర రాజ్యాల సరసన భారత్ చేరింది. మళ్లీ తక్కువ ఎత్తులో ఉపగ్రహాలను ప్రవేశపెట్టడానికి స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ అనే నూతన సిరీస్‌ను ప్రారంభించారు. ఇవన్నీ ఇలా ఉంటే వివిధ పరిశోధనల కోసం ఇతర రాకెట్లు కూడా శ్రీహరికోట నుంచే నింగికి ఎగిరాయి. ఎపిఎల్‌వి, ఆర్ఎల్‌వి, ఎటివితో పాటు ప్రైవేటు సంస్థలు రూపొందించిన స్కైరూట్, అగ్నిబాణ్ ప్రయోగాలు కూడా శ్రీహరికోట నుంచే జరిపారు. దీంతో శతక ప్రయోగానికి షార్ సిద్ధమయింది. ఈ మధ్యలో కేంద్రప్రభుత్వాల్లో మార్పులు, రాష్ట్రప్రభుత్వాల్లో వచ్చిన మార్పులు కూడా షార్ అభివృద్ధికి ఏమాత్రం ఇబ్బంది పెట్టలేదు.

## దావోస్‌లో విస్తృత చర్చలు

**విజయవాడ జనవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి:** దావోస్ సదస్సులో కీలకంగా మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ వ్యవహరించారు.ఒక స్థిరమైన ప్రణాళికతో ఆయన జాతీయ. అంతర్జాతీయ స్థాయి కంపెనీలతో ఆయన చర్చలు జరిపి,పెట్టుబడులకు ఒప్పించారని మంత్రి కార్యాలయ వర్గాలు వెల్లడించాయి.గత ఐదేళ్ల వైకాంగ్రెస్ పార్టీ పరిపాలనలో దెబ్బతిన్న ఏపీ బ్రాండ్ పునరుద్ధరణే లక్ష్యంగా ప్రపంచ ఆర్థిక సదస్సు లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తన గళాన్నివినిపించారు. దావోస్ వేదికగా నాలుగు రోజులపాటు జరిగిన డబ్ల్యూఈఎఫ్‌లో 30 మందికిపైగా గ్లోబల్ పారిశ్రామిక వేత్తలతో ఆయన భేటీ అయ్యారు.రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, పెట్టుబడులకు ఉన్న అవకాశాలను పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులకు వినిపించారు. విరామం లేకుండా వరుస భేటీలు కొనసాగించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక ప్రకటించిన పెట్టుబడిదారుల అనుకూల విధానాలు ప్రోత్సాహకాలు, పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణం, కృత్రిమ మేధ,క్లీన్ ఎనర్జీలాంటి రంగాల్లో ప్రాధాన్యతలను పారిశ్రామికవత్తేలకు లోకేశ్ వివరించారు.

# సిద్ధమైన మున్సిపల్ స్టేడియం

>> త్సవ వేడుకలు నిర్వహించనున్నారు. రేపు ఉదయం 8 గంటలకు అసెంబ్లీ భవనం ప్రాంగణంలో శాసన మండలి అధ్యక్షులు కె.మోషేన్ రాజు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. ఉ.8.15 గం.లకు అసెంబ్లీ భవనం వద్ద శాసన సభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. సచివాలయం మొదటి బ్లాకు వద్ద ఉదయం 7.30 గంటలకు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సీఎస్ విజయానంద్ పాల్గొననున్నారు. నేలపాడులోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం వద్ద ఉ.10 గం.లకు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింఘ్ ఠాకూర్ జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 26-01-2025, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
ద్వాదశి రా.8.55
జ్యేష్ఠ ఉ.8.25
వర్జ్యం : సా.4.37-6.16
దు.సా.4.33-5.18
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** తెలివితేటలకు పదును పెట్టి వ్యాపార లావాదేవీలలో లాభపడుతారు. నూతన వస్త్ర కొనుగోలు.

**వృషభం:** గతంలో మీవలన సహాయమును పొందిన వ్యక్తులు అవసరమైనప్పుడు అందుబాటులో ఉండరు,

**మిథునం:** చిన్న చిన్న పనులకు కూడా ఎక్కువగా శ్రమించవలసి వస్తుంది. ఆశ్చర్య కరమైన విషయాలను తెలుసుకుంటారు.

**కర్కాటకం :** ప్రజా సంబంధాలు వృద్ధి చేసుకోవడానికి ప్రాముఖ్యతనిస్తారు. ఖర్చులు బరువుగా పరిణమిస్తాయి.

**సింహం:** నూతన ఆదాయ మార్గాలను ఈ క్రమంలో అన్వేషిస్తారు. కీళ్ళ నొప్పులు బాధిస్తాయి.

**కన్య :** కీలక విషయాలలో గోప్యతను పాటించడం ఎంతైనా అవసరం, దూర ప్రయాణాలు.

**తుల :** మీ సలహాలు, సూచనలు కోరుతూ ఇతరులు మిమ్మల్ని ఆశ్రయిస్తారు. వస్తు సేకరణ.

**వృశ్చికం:** ఎంతసేపూ ఎదుటివారు మీకు హితవు చెప్పడమేగానీ, కనీసం మీరు చెప్పేది ఎవరు వినరు.

**ధనుస్సు:** గతంలో అమ్మే ఉద్దేశ్యంలో కొన్న స్థలాన్ని ఇప్పుడు అమ్మకానికి పెడతారు. ఆదాయం పెరుగుతుంది.

**మకరం:** పొదుపుపైన దృష్టిని సారిస్తారుగానీ, అనుకూల ఫలితాలను అందు కోలేరు.

**కుంభం:** రొటీనే సంతకాలు, అగ్రి మెంట్లు, ఆర్థికపరమైన లావాదేవీల విషయంలో నిదానం అవసరం

**మీనం :** ప్రతి విషయాన్ని కీడెంచి మేలెంచమన్న విధంగా ఆలోచిస్తారు. కోపతాపాలకు దూరంగా వుండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## ఆరోజు తిరుపతిలో భక్తుల రద్దీని

# ఎందుకు ఊహించలేకపోయారు!?

**తిరుపతి,జనవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఆలయంలో ముగిసిన పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు ముందుగానే వరుసగా మూడురోజులకు ఒకేసారి టోకెన్లు జారీచేస్తామని ప్రకటన చేసిన టిటిడి అధికారులు, భక్తుల రద్దీని ముందుగానే ఎందుకు ఊహించలేకపోయారనేది ఇప్పుడు సమాధానం లేని ప్రశ్నగా మారింది. సాధారణంగానే మోక్షమార్గం వైకుంఠద్వార దర్శనాలకు భారీగా భక్తులు తమిళనాడు, కర్నాటక, తెలుగురాష్ట్రాల నుండి రావడం పరిపాటి. అదీ టిటిడి ఒకేసారి 1.20లక్షల దర్శన టోకెన్లు ఆఫ్‌లైన్‌లో జారీచేయడం కూడా తొక్కిసలాటకు కారణంగానే భావిస్తున్నారు. ఈనెల 8వతేదీ రాత్రి తిరుపతిలోని బైరాగిపట్టెడ పద్మావతిపార్కు, శ్రీనివాసం, విష్ణునివాసంలో భారీగా భక్తులు చేరారు.ఇక్కడ సరైన ఏర్పాట్లు, భక్తుల నియంత్రణ చర్యలు తీసుకోవడంలో భద్రత యంత్రాంగం విఫలమైందనే బాధిత భక్తుల వాదన వినిపించారు. పదిరోజుల వైకుంఠద్వారదర్శనాలకు భక్తుల రద్దీ అనూహ్యంగా ఉంటుందని ముందుగానే తెలిసినా అందుకు అవసరమైన జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో ఎవరి నిర్లక్ష్యం, ఎవరి తప్పిదమనేది ఇప్పుడు విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.సత్యనారాయణమూర్తి విచారణలో తేలనున్న అంశం. క్షేత్రస్థాయిలో 8వతేదీ మధ్యాహ్నానికి పరిస్థితి అంచనా వేసినా సాయంత్రం 6గంటలకు అందుకు తగ్గట్లు చర్యలు తీసుకోవడంలో టిటిడి అధికారులు, విజిలెన్స్‌సెక్యూరిటీ, పోలీసు అధికారులు, రెవెన్యూ యంత్రాంగం కూడా సరైన నిర్ణయాలు తీసుకోలేకపోయారనేది తప్పిదంగానే భావిస్తున్నారు. రాత్రి సమయంలో ఒక్కసారిగా జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనపై సిఎం చంద్రబాబునాయుడు కూడా జిల్లా కలెక్టర్ , టిటిడి ఈఓపై తీవ్రస్థాయిలో

## అందుకు తగ్గట్లు భద్రత ఏర్పాట్లు చేయలేదెందుకు

### సిఎం చంద్రబాబు అధికారులపై ఆగ్రహం

ఆగ్రహం చెందారు. వ్యూహాత్మకంగా భక్తుల రద్దీని అంచనావేయడంలో పోలీసు,రెవెన్యూ, టిటిడి విజిలెన్స్ అధికారులు విఫలమవడం, ముందుగానే పసిగట్టలేక భద్రత విధుల్లో నిమగ్నమైన పోలీసు అధికారులు విఫలమయ్యారనే విషయం సిఎం తప్పుపట్టారు. కుట్రపూరితంగా జరిగిందా?లేక ఉన్నఫళంగా భక్తుల రద్దీనేపథ్యంలో చోటుచేసుకుందా అనేది మంత్రుల కమిటీ కూడా అనుమానాలు వ్యక్తం చేశారు. సాధాణంగా రద్దీనెలకొంటే అదనపు పోలీసు బలగాలను రప్పించడం, భక్తులను నియంత్రించి ఒకక్రమపద్ధతిలో అనుమతించడం చేయాలి. అలాంటిదేమీ ముందుజాగ్రత్తలు తీసుకోకుండా

పద్మావతిపార్కువద్ద భక్తులను వదలడానికి గేట్లు తెరవడం కూడా పెద్ద ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. ఈఘటనపై ఇప్పటికే రెండు కేసులు కూడా నమోదయ్యాయి. మొత్తంమీద న్యాయవిచారణకు ప్రభుత్వం ఆదేశించడంతో మూడునాలుగురోజుల్లో విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సత్యనారాయణమూర్తి బాధ్యతలు చేపట్టాక ఎవరెవరికి నోటీసులు జారీచేయనున్నారు?బాధితులైన భక్తుల నుండి వెలువడే వాదనలు, విచారణకు హాజరైన పోలీసు,టిటిడి అధికారులు నుండి రాబట్టే సమాధానాలు ఏముంటాయో?,ఆ తరువాత చర్యలు ఇంకెందరిపై ఉంటాయనేది టిటిడి, పోలీసు,రెవెన్యూవర్గాలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.

## విజయసాయి వ్యవహారం

# వైఎస్సార్సీ అంతర్గతం

### - సిఎం చంద్రబాబు

**విజయవాడ.జనవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** విజయసాయి రెడ్డి రాజకీయాలను వదిలిపెట్టడం వైకాంగ్రెస్ పార్టీ అంతర్గత పరిణామాల్లో భాగమని,ఈ విషయంపై తమకు ఆసక్తి లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసాయి విజయసాయి రాజకీయ సన్యాసంపై చంద్రబాబు శనివారం మీడియాతో మాట్లాడుతూ.. విజయసాయి రాజీనామా అనేది వాళ్ల పార్టీ అంతర్గత సమస్య అని అన్నారు. ఆ పార్టీ పరిస్థితి ఎలా ఉందో మనం అర్థం చేసుకోవచ్చని తెలిపారు. నేను అంతకుమించి ఆ విషయంపై కామెంట్ చేయను అని స్పష్టం చేశారు. వైకాంగ్రెస్ పార్టీ కీలక నేత విజయసాయి రెడ్డి రాజకీయాలకు గుడ్‌బై చెప్పేయడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. శనివారం ఉదయం రాజ్యసభ సభ్యత్వానికి కూడా విజయసాయి రాజీనామా చేశారు. ఢిల్లీలో ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌ను కలిసి రాజీనామ పత్రాన్ని కూడా అందజేశారు.

**తెలుగుజాతి కోసం హైదారాబాద్‌ను అభివృద్ధి చేసా**

హైదరాబాద్ ఒక్క తెలంగాణది మాత్రమే కాదని, తెలుగు ప్రజలందరిదని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. దాని అభివృద్ధిని చూసి తాను గర్వపడతానన్నారు. ఎపికి హైదరాబాద్ లేదు అని రేవంత్ రెడ్డి అన్న వ్యాఖ్యలపై స్పందించిన సిఎం చంద్రబాబు ఈ కామెంట్ చేసారు.నేను హైదరాబాద్‌ను తెలుగు జాతి (కమ్యూనిటి) కోసం అభివృద్ధి చేశాను.. దానిని ఎవరూ ఎలా చెప్పుకున్నా పర్వాలేదు అని తెలిపారు. సృష్టించిన సంపదను ఎవరూ ధ్వంసం చేయాలని అనుకోరని, కొందరు వికృతంగా ఆలోచించి అలాంటి పనులు చేస్తారని మండిపడ్డారు. తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందితే అది దేశాభివృద్ధికే చెందుతుందని వెల్లడించారు. షిప్ బిల్డింగ్ కోసం ఎపిలో చాలా అవకాశాలు ఉన్నాయని, కొన్ని ప్రోత్సాహకాలు ఇస్తే చాలా పరిశ్రమలు ఎపికి వస్తాయని స్పష్టం చేశారు. కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కోసం జిందాల్‌తో చర్చించానన్నారు. ఇతరరాష్ట్రాలు,దేశాలతో మన స్నేహసంబంధాలు, మన నెట్వర్క్ తప్పనిసరిగా పరిశ్రమలు తీసుకువచ్చేందుకు ఉపయోగపడతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. సింగపూర్ వాళ్లకు కూడా జగన్ ప్రభుత్వం విధ్వంసం చూపించిందని.. అందువలనే వాళ్లు రావడానికి విముఖత చూపించారని తెలిపారు. ఎపి అంటే గ్లోబల్‌గా అసహ్యం వేసే పరిస్థితికి తీసుకువచ్చారని మండిపడ్డారు. రాజకీయాల్లో అర్హత లేని వ్యక్తులు వస్తే ఇటువంటి పరిస్థితి వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు చేశారు.

# తిరుమల సమాచారం

## వేణుగోపాలస్వామి ఆలయానికి భారీగా ఆదాయం



**తిరుమల,జనవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకొండపై దేవాదాయశాఖ పరిధిలో ఉన్న హథీరాంజీమఠం నిర్వహణలోని వేణుగోపాలస్వామి ఆలయం, జాపాలీ ఆంజనేయస్వామి ఆలయాలకు భక్తుల తాకిడి రోజురోజుకూ పెరుగుతోంది. ఇందుకు అనుగుణంగా ఆర్టీసి అధికారులు కూడా ప్యాకేజీ ఛార్జీలతో బస్సులను నడుపుతున్నారు. దీంతో ఆయా ఆలయాలకు భక్తులు పోటెత్తుతున్నారు. కాగా తిరుమలలోని ఈ రెండు ఆలయాల హుండీలను లెక్కించగా 18లక్షలు రూపాయలు వేణుగోపాలస్వామి హుండీ రాబడి , జాపాలి ఆంజనేయస్వామి ఆలయంకు 30.81లక్షలు రూపాయలు ఆదాయం లభించినట్లు ఎఇఒ శ్రీనివాసులురెడ్డి, దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ఫణిరాజు, సూపరింటెండెంట్ కేశవులు తెలిపారు.

## తొక్కిసలాట ఘటనలో సేలం బాధితుల కుటుంబానికి పరిహారం అందజేత



**తిరుమల,జనవరి 25ప్రభాత వార్తప్రతినిధి:** దేవుని దర్శనానికి వచ్చి తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన తమిళనాడు సేలంకు చెందిన మృతురాలు మల్లిక కుటుంబానికి టిటిడి ఆర్థికసాయం అందజేసింది. ముందుగా ప్రకటించిన మేరకు 25లక్షలు రూపాయలు ఆర్థిక పరిహారం చెక్కురూపంలో మృతురాలు కుమారుడు రమోష్‌కు టిటిడి బోర్డు సభ్యులు నరేష్‌కుమార్, రామ్మూర్తి, శాంతారాం,కృష్ణమూర్తి అందజేశారు. వారి కుటుంబసభ్యుల వివరాలను ఈ బృందం తీసుకుంది. ఇప్పటికే పలువురు మృతుల కుటుంబాలకు పరిహారం అందించిన విషయం తెలిసిందే.

## కేరళ పాలక్కాడ్ భక్తురాలికి పరిహారం చెల్లింపు



**తిరుమల,జనవరి 25ప్రభాత వార్తప్ర తినిధి:** తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కేరళ పాలక్కాడ్‌కు చెందిన వి.నిర్మల కుటుంబానికి టిటిడి 27లక్షల రూపాయలు చెక్కు పరిహారం అందించింది. శనివారం టిటిడి బోర్డు సభ్యులు నరేష్ కుమార్, రామ్మూర్తి, శాంతారాం ఈ విరాళం ఆమె కుటుంబానికి అందజేశారు. మరో 2లక్షల రూపాయలు బోర్డుసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అందజేశారు.

## బాలాజీ ఆరోగ్యవరప్రసాదినికి విరాళం



**తిరుమల,జనవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న పలు పథకాలకు దాతలు విరాళాలందిస్తున్నారు. శనివారం టిడిపి రాష్ట్రప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామ్ తన పుట్టిన రోజు సందర్భంగా 10లక్షల రూపాయల చెక్కును టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజే శారు. డాక్టర్ కోడెల శివప్రసాద్‌రావు ఛారిట బుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు వైద్యసేవల ద్వారా ప్రాణాలు కాపాడుతున్న బాలాజీ ఆరోగ్యవర ప్రసాదినికి అందజేయడం ఆనందమన్నారు.

## డిఎస్పీల ప్రమోషన్లపై రీ రివ్యూ చేయాలి
# హైకోర్టు కీలక ఆదేశాలు..

**విజయవాడ జనవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డీఎస్పీల ప్రమోషన్ల విషయంలో ఏపీ హైకోర్టు కీలక ఆదేశాల జారీ చేసింది. ప్రమోషన్లపై ఇచ్చిన ఆదేశాలు రీ రివ్యూ చేయాలని హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. 1995 బ్యాచ్ సీఐలకు ప్రమోషన్ ఇవ్వకుండా 1996 బ్యాచ్‌కి ప్రమోషన్లు ఇచ్చింది గత ప్రభుత్వం అయితే, గత ప్రభుత్వ ఆదేశాలపై హైకోర్టును ఆశ్రయించారు 1995 బ్యాచ్ అధికారులు. నిబంధనలు, సర్వీస్ రూల్స్‌కి విరుద్ధంగా ప్రమోషన్‌లు ఇచ్చారంటూ హైకోర్టులో రిట్ పిటిషన్ వేశారు కొందరు 1995 బ్యాచ్‌కు చెందిన అధికారులు దీనిపై విచారణ జరిపిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు. ప్రమోషన్లను రీ రివ్యూ చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

## కలెక్టర్ డా. జి.లక్ష్మీశ బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ పురస్కారం



**విజయవాడ,జనవరి25.ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశకు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు2024 లభించింది. శనివారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. అత్యంత పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపకల్పన, అర్హులైన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేందుకు నిర్వహించే వినూత్న కార్యక్రమాలు, ఓటర్లను జాగృతం చేయడం తదితర అంశాల్లో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు కలెక్టర్ లక్ష్మీశ ఈ అవార్డును అందుకున్నారు. అవార్డు అందుకున్న లక్ష్మీశను సీఎస్ విజయానంద్‌తో పాటు మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ డా. నిమ్మగడ్డ రమేష్ కుమార్, జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎ. వెంకటేశ్వరరావు,అధికారులు అభినందించారు.

## ఆర్ఓఆర్ అప్పీళ్ల విచారణ బాధ్యతలు ఆర్డీఓకు!

**విజయవాడ జనవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి:** రికార్డ్సు ఆఫ్ రైట్స్ అప్పీళ్లను విచారించే అధికారాన్ని జిల్లా రెవెన్యూ అధికారుల నుంచి తిరిగి రెవెన్యూ డివిజన్ అధికారులకు అప్పగించాలని ఏపీ రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఆర్ఓఆర్‌పై రైతులు నుంచి వచ్చిన దరఖాస్తులపై తహసీల్దారు నిర్ణయాలు తీసుకోవాలి. హక్కుల నమోదులో తహసీల్దారు ద్వారా న్యాయం జరగలేదని భావిస్తే రెవెన్యూ డివిజన్ అధికారి వద్ద రివిజన్ పిటిషన్ వేసుకోవచ్చు. ఆ తరువాత హైకోర్టును ఆశ్రయించేలా నిబంధనలు ఉన్నాయి. ఆర్డీఓ కార్యాలయాల పరిధిలో కేసుల విచారణ సాగుతున్నందున నివాస ప్రాంతాల నుంచి రైతులు రాకపోకలు సాగించేందుకు సులువుగా ఉండేది. ప్రతి జిల్లాలో రెండు నుంచి మూడు రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు ఉండటంతో సమస్యలూ త్వరగా పరిష్కారమయ్యే వీలుండేది. నిబంధనల మార్పునకు రెవెన్యూ శాఖ తయారు చేసిన ప్రతిపాదనలపై త్వరలో జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించి, ఆమోదముద్ర వేయనుంది. తహసీల్దారు ఇచ్చిన ఆదేశాలపై నెల రోజుల్లోగా రైతులు ఆర్డీఓకు అప్పీల్ చేయాలి. అప్పీల్ తేదీ అనుసరించి 3 నెలల్లోగా ఆర్డీఓ పరిష్కరించాలని ప్రతిపాదనల్లో పేర్కొంది. వైకాపా ప్రభుత్వం అప్పీళ్ల విచారణ బాధ్యతలు ఆర్డీఓ నుంచి డీఆర్వోకు ఇవ్వడం వల్ల రైతుల అవస్థలు పడుతున్నారు. డీఆర్వో కార్యాలయాల్లో ఇబ్బడిముబ్బడిగా కేసులు పెరిగిపోతున్నాయి.



# బంగారుతాపడం ఇంకా ఎప్పటికి?

**- ఆలయంలో ద్వారపాలకుల తలుపులకు బంగారు మలాం జాప్యమే?**
**- ఊసేలేని మహాద్వారం బంగారువాకిలి స్వర్ణమయం**

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన బంగారువాకిలిలో ద్వారపాలకులుగా ఉన్న జయవిజయుల తలుపులు బంగారుతాపడం చేయాల్సిన పనులకు "బ్రేక్"పడిందా?అనే అనుమానాలు టిటిడి వర్గాల్లో వ్యక్తమవ తున్నాయి. ఎప్పుడో గత ఏడాది పూర్తికావాల్సిన ఈ పనులు ఇంకా కాగితాలకే పరిమితమై పోయాయి. ఇప్పటికే తిరుమలేశుని ఆలయం లోపల మహద్వారం వాకిలి, గోపురం, ఆనంద నిలయం బంగారుమయం వంటి బంగారు తాపడం పనులు చేపట్టాలని గతంలో అనేక పాలకమండళ్ళు నిర్ణయించినా ఆ దిశగా ఇప్పటివరకు పనులు మొదలుకాలేదు.అదే సమయంలో గత మార్చినెలలో అప్పటి ధర్మకర్తలమండలి సమావేశంలోనూ 1.69కోట్ల రూపాయలు అంచనాతో బంగారువాకిలిలో ఉన్న జయవిజయుల తలుపులు బంగారుతాపడం చేయాలని నిర్ణయించింది. అయితే ఈ పనులు ఎప్పుడో పూర్తికావలసి ఉన్నా గత ప్రభుత్వం మారడం, ధర్మకర్తలమండలి వైతొలగడంతో ఆ పనులు ఎక్కడికక్కడే ఆగిపోయాయి.ఈ పనులు పూర్తయితే ఆలయంలోపల బంగారువాకిలి తరహాలో జయవిజయులు కొలువైన తలుపులు కూడా మరింత తళతళ మెరిసిపోతాయి. ఆలయ పవిత్రత పెంపొందించడంలో భాగంగా బంగారుమలాం పనులు చేయాలని నిర్ణయించినా ఇంతవరకు ఆ దిశగా కార్యాచరణ ముందుకు సాగలేదు. ప్రస్తుతం రోజువారీగా 80వేలమంది భక్తులు అన్ని రకాల దర్శనాలలో (ఉదయం వేళ సుప్రభాతసేవ,విఐపి బ్రేక్ తప్ప)మహాలఘు విధానం జయవిజయుల వరకే అనుమతిస్తున్నారు. భక్తులు తదేకంగా గోవిందా... గోవింద నామాలతో కులశేఖరపడికి సమీపంలో కొలువైన దివ్యమంగళరూపాన్ని వీక్షించి తమ జీవితం ధన్యంచేసుకుంటున్నారు. ఇక్కడ తలుపులు కూడా కొంత బంగారుపూత తగ్గిందనేది భక్తుల సమాచారం. బంగారు స్వామిగా కీర్తింపబడుతున్న తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ద్వారాలు బంగారు తాపడం మయం చేయాల్సిన పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయనేది భక్తుల్లో వినిపిస్తున్న ప్రశ్నలు.రెండున్నరేళ్ళ క్రిందట అప్పటి పాలకమండలి తీర్మానం చేసినా ఈ పనులు నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు. వెంకన్న ఆలయంలో మహద్వారం నుంచి బంగారువాకిలి, గోపురం బంగారుతాపడం చేయాలని ,ఈ పనులు వైఖానస ఆగమోక్తంగానే చేపట్టేందుకు కూడా పాలకమండలి నిర్ణయించింది. ప్రధానమైన మహద్వారం ప్రవేశం నుంచి వెండివాకిలి, బంగారువాకిలి, ఆలయ గోపురాలు ముఖ్యమైనవి, ఇందులో మహద్వారం గడపలకు, తలుపులు ఎప్పుడో కొన్ని దశాబ్దాల క్రిందట బంగారుతాపడం చేశారు.

దీంతో ఇప్పుడు ఇవి చూడటానికి కొంత పేలవంగా కనిపిస్తున్నాయి. అలాగే మూలవిరాట్టు శ్రీవారు కొలువైఉన్న బంగారువాకిలిని కూడా స్వర్ణమయం చేయాలని టిటిడి నిర్ణయం తీసుకున్నా ఆచరణకు నోచుకోలేదు. మరీ ప్రస్తుత ధర్మకర్తలమండలి ఈ విషయంగా మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుంటారా?అనేది కూడా టిటిడి వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

# నిరాడంబర నాయకులు ఇద్దరే లాల్‌బహదూర్ శాస్త్రి, కర్పూరీ ఠాగూర్

### శాసనమండలి సభ్యుడు దువ్వూరి రామారావు



భారతరత్న కర్పూరీ ఠాగూర్ పుస్తకావిష్కరణ దృశ్యం

**విజయవాడ,జనవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశ రాజకీయ చరిత్రలో నిజాయితీకి నిరాడంబరతో జీవించిన నాయకులు ఇద్దరే ఉన్నారని అందులో ఒకరు లాల్ బహుదూర్ శాస్త్రి ,మరొకరు కర్పూరీ ఠాగూర్ అని శాసనమండలి సభ్యులు దువ్వూరి రామారావు వ్యాఖ్యానించారు. భారతరత్న కర్పూరి ఠాకూర్ శతజయంతి ముగింపు సందర్భంగా శనివారం విజయవాడ బుక్ ఎగ్జిబిషన్ గ్రంథాలయ మందిరంలో శనివారం ఉదయం జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. రాజకీయాలతో నిమిత్తం లేకుండా వెనుకబడిన తరగతుల ప్రజలు అందరూ ఐక్యతగా ఉంటే సాధించడం సాధ్యమైనని అన్నారు. సభలో ముందుగా కర్పూరి ఠాకూర్ కు భారతరత్న ప్రకటించిన సందర్భంగా వివిధ పత్రికల్లో వచ్చిన వ్యాసాలతో కూడిన గ్రంథాన్ని ఆయన ఆవిష్కరించారు. ప్రముఖ సాహితీవేత్త విమర్శకులు గుంటూరు లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ కర్పూరి ఠాగూర్ అగ్రవర్ణాలతోనే కాకుండా బీసీలలో అగ్రవర్ణం భావజాలం కలిగిన వారితో కూడా పోరాటం చేయాల్సి వచ్చిందని అన్నారు. బీసీల్లో అత్యంత వెలుకుబడిన కులాలు వారు కూడా అధికారంలో పాలుపంచుకున్నప్పుడే నిజమైన సాధికారిక అవుతుందని అన్నారు.

ముఖ్య అతిథి సీనియర్ ఐఏఎస్ అధికారి బి. రామారావు మాట్లాడుతూనేటి తరం బీసీ నాయకులు యువకులు కర్పూరి ఠాగూర్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసిన శంకర్రావు మాట్లాడుతూ భవిష్యత్తు అంతా బీసీల దేనిని వ్యాఖ్యానించారు. గ్రంథ సంపాదకులు డాక్టర్ ఎం ప్రభాకర్, అన్నవరపు బ్రహ్మయ్య, సిహెచ్ వివి సత్యనారాయణలు మాట్లాడుతూ కర్పూరి ఠాగూర్ జీవితాన్ని పాఠ్య పుస్తకాలలో పాఠ్యాంశంగా ఉంచాలని కోరారు.

బీసీ నాయకులు కొలనుకొండు శివాజీ, నమ్మి అప్పారావు లు మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాలకు అద్యుడిగా నిలిచే భారతరత్న కర్పూరం ఠాగూర్ వర్ధంతి, జయంతి వంటి కార్యక్రమాల సందర్భంగా ఆయనను గుర్తు చేస్తూ కేంద్ర ప్రభుత్వం లోని సమాచార శాఖ కనీసం ప్రకటనలు కూడా విడుదల చేయకపోవడం విచారకరమన్నారు.

ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాకేష్ విద్యాసంస్థల అధినేత ఎన్వి రావు, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్

ఈ మీరా ప్రసాద్ ,సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్కాపురం కనకారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మువరపు భాను ప్రసాద్, బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నేడు మద్యం దుకాణాలు బంద్

**విజయవాడ,జనవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** భారతగణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏపీలో మద్యం షాపులు బంద్ కానున్నాయి. మద్యం షాపులతో పాటు మటన్, చికెన్ షాపులు కూడా మూసివేయాలని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఇప్పటికే ఆదేశాలు కూడా జారీ చేసింది. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఏపీలోని అన్ని ప్రాంతాల్లో ఈ ఆదేశాలు వర్తిస్తాయని మున్సిపల్ అధికారులు స్పష్టం చేశారు. జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా ఎక్కడా కూడా వైన్ షాపు ఉండవు. ఈరోజు రాత్రి నుంచే మద్యం దుకాణాలు క్లోస్ అవుతాయి. అలాగే బార్లు, పబ్స్ కూడా మూసివేస్తారు. దీంతో అలర్ట్ అయిన మద్యం ప్రియులు ముందుగానే వైన్ షాపుల వద్దకు వాలిపోయి తమకు కావాల్సినంత మద్యాన్ని కొనుగోలు చేసి స్టోర్ చేసుకుంటున్నారు. రాష్ట్రంలో చికెన్,మటన్, మత్స్య ఉత్పత్తుల అమ్మకాలను ప్రభుత్వం ఆదేశించింది.

# ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది

**- కలెక్టర్ డా.జి. లక్ష్మీశ, సిపి ఎస్.వి. రాజశేఖర్‌బాబు - విజయవాడలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం**



విజయవాడలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ, సిపి ఎస్.వి. రాజశేఖర్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ

**విజయవాడ.జనవరి 25,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజాస్వామ్య పురోగమణానికి ఓటు పునాది వంటిదని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని ప్రజా స్వామ్య పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని యువత తప్పనిసరిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ, నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజశేఖర్‌బాబు కోరారు.15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ పాత ప్రభుత్వ ఆసుపత్రి నుండి ప్రారంభమైన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ, సిపి ఎస్.వి. రాజశేఖర్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు అమ్యులమైనదని ప్రజాస్వామ్య సామాజంలో పౌరుడికి ఉన్న అత్యంత శక్తివంతమైన అహింసా సాదనం ఓటు హక్కు అన్నారు. స్వాతంత్రం వచ్చినప్పుటి నుండి మన రాజ్యాంగం పౌరులందరికి సమాన ఓటు హక్కును కల్పించిందన్నారు. అర్హత, మతం, కులం, జాతి వంటి వివక్షతలకు తావులేకుండా పొందిన ఓటు హక్కును పవిత్ర హక్కుగా పరిగణించాలన్నారు. ఆరోగ్య కరమైన ప్రజాస్వామ్యం కోసం దేశంలోని యువత అత్యంత చిత్త శుద్ధితో ఓటు హక్కును వినియోగించుకుని ఇతరలకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎటువంటి ప్రభావం లేకుండా దేశాన్ని ప్రపంచ దేశాలలో శక్తివంతమైన దేశంగా నిలబెట్టడంలో ఎన్నికల వ్యవస్థ కీలక పాత్ర వహిస్తుందన్నారు. 1950వ సంవత్సరంలో ఏర్పాటైన భారత ఎన్నికల సంఘం వ్యవస్థాపక రోజైన జనవరి 25వ తేది జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకోవడం అనందదాయకమన్నారు. పౌరులను చైతన్యవంతులను చేసి ఓటర్లుగా నమోదు చేసే లక్ష్యంతో ఎన్నికల సంఘం ఓటర్ల నమోదు ప్రక్రియను చేపట్టడం జరిగిందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించేందుకు ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత తమ పేరులను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవడం ద్వారా ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో భాగస్వామ్యులు కావాలన్నారు. యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓటు హక్కును పొందలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటర్లగా నమ్మోదె ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వా మ్య వ్యవస్థపై స్థిరమైన విశ్వాసం కలిగి స్వచ్ఛ న్యాయమైన శాంతియుత ఎన్నికల గౌరవాన్ని నిలబెట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలన్నారు. ఎన్నికల్లో కుల మతాలకు తావు లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

## ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలించేందుకు 10 రోజులపాటు పర్యటించనున్న శ్రీలంక ప్రతినిధి బృందం

**విజయవాడ,జనవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎంతో విస్తృతంగా అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాన్ని పరిశీలించేందుకు శ్రీలంక ప్రతినిధి బృందం 10 రోజులపాటు పర్యటించనుంది. శ్రీలంకలోని సర్వోదయ శ్రమదాన శ్రమదాన ఉద్యమం నుంచి 11 మంది సభ్యులతో కూడిన ప్రతినిధి బృందం రైతు సాధికార సంస్థ అమలు చేస్తోన్న ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ మెడల్పై అవగాహన కోసం జనవరి 27 నుండి ఫిబ్రవరి 7, 2025 వరకు రాష్ట్రంలోని 4 జిల్లాలలో పర్యటించనుంది. ప్రపంచ స్థాయిలో సుస్థిర వ్యవసాయ అభ్యాసాలను ప్రోత్సహించడానికి కట్టుబడిన నౌ పార్టనర్స్ సంస్థ శ్రీలంకలోని రెండు గ్రామాలలో ప్రకృతి వ్యవసాయ మోడల్ను అమలు చేయడానికి ఫైలట్ ప్రాజెక్ను ప్రతిపాదించింది. ఈ పర్యటన ద్వారాప్రతినిధి బృందం ఎపిసిఎన్ఎఫ్ మెడల్ను సందర్శించి శ్రీలంకలో సుస్థిరమైన వ్యవసాయ పద్ధతులను అమలు చేయడానికి ప్రయత్నిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పర్యావరణ సమతౌల్యాన్ని పునరుద్ధరించడం, రైతుల సాధికారతను పెంపొందించడం, మరియు ఆహార భద్రతను మెరుగుపరచడంలో గ్లోబల్ గుర్తింపు పొందడాన్ని ఈ పర్యటన చాటి చెబుతోంది. 10 రోజుల కార్యక్రమంలో ముఖ్యంగా అనంతపురం, కాకినాడ, అల్లూరి సీతా రామరాజు, విశాఖపట్నం నాలుగు జిల్లాలలో అనేక ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను బృంద సభ్యులు సందర్శిస్తారు. ప్రకృతి వ్యవసాయ రైతులతో ముచ్చటించారన్నారు.

## తిరుమలలో చిరువ్యాపారిపై వైఎస్సార్సీ నేతల హత్యాయత్నం

**తిరుపతి,జనవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో చిరువ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తున్న బోయన బాబుపై కొందరు ప్రత్యర్థులు కాపుకాచి హత్యాయత్నానికి పాల్పడ్డారు. ప్రత్యర్థులు ఇనుపరాడ్‌తో చేసిన దాడిలో బాబు తలపై బలంగా గాయాలవగా చేయి అడ్డుపెట్టడంతో చేతివేళ్ళు విరిగిపోయాయని పోలీసులు తెలిపారు. దీనికి ఆర్థికలావాదేవీలే కారణమని బాధితుడి బందువులు తెలిపారు. తిరుపతి సత్యనారాయణపురం అన్నమయ్యనగర్‌లో నివాసముంటున్న బాబు శుక్రవారం రాత్రి తంబువానిగుంటలోని స్నేహితులతో మాట్లాడి ఇంటికి వెళుతుండగా రాత్రి 9.50-10గంటల ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు బాబును అడ్డగించి రాడ్‌తో దాడిచేశారు. ఈదాడిలో తీవ్రంగా రక్తగాయాలవడంతో స్థానికులు రుయాకు తరలించారు. కాగా తిరుమలలో హోటల్ వ్యాపారం చేసుకుంటున్న వైసిపి యువనాయకుడు ప్రవీణ్ హోటల్ అవసరాలకు 30లక్షల రూపాయలు బాబు మధ్యవర్తిగా తీసిచ్చాడని అది అడిగిన దానికి కులం అతను , అతని కుటుంబం, కొంతమంది స్నేహితులు కలసి ఈ దాడికి పాల్పడ్డారని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తీసుకున్న డబ్బులు అడిగినందుకు బాబు తలకు బలమైన గాయమడంతో కంటిచూపు తగ్గిందన్నారు.

# ఫిబ్రవరి 1న హౌసింగ్ లబ్ధిదారులకు సిఎం చేతులమీదుగా ఇళ్ల తాళాలు

### - సమాచార మంత్రి కొలుసు పార్థసారధి



**విజయవాడ,. జనవరి 25,ప్రభాత వార్తప్రతి నిధి** :ఫిబ్రవరి 1న హౌసింగ్ లబ్ధిదారులకు సీఎం చేతులమీదుగా ఇళ్ల తాళాలు అందచేస్తామని సమాచార పౌరసంబంధాలశాఖా మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు.తణుకు నియోజకవర్గంలోని తేతలిలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇళ్ల లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు అందించే కార్యక్రమం లాంచనంగా ప్రారంభిస్తారని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖామాత్యులు కొలుసు పార్థసారథి తెలిపారు. అదే రోజు రాష్ట్ర వ్యాప్తంగా పూర్తయిన 1.14 లక్షల ఇళ్ల ను ప్రతి నియోజకవర్గంలో శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆయా నియోజకవర్గాల్లో ఇళ్ల లబ్ధిదారులకు తాళాలు అందచేస్తారని వివరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశమందిరంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖామాత్యులు కొలుసు పార్థసారథి శనివారం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ సొంత ఇళ్లు కలిగి ఉండాలన్నదే సీఎం చంద్రబాబు ఆకాంక్ష అని అన్నారు. గత ప్రభుత్వం తీరుతో పేదలకు ఇళ్లు అందించే పథకం కుంటుపడిందని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మళ్లీ గాడిలో పెట్టి అర్హులందరికీ ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కేంద్రం నుంచి వచ్చిన రూ. 4,500 కోట్ల నిధులను గత ప్రభుత్వం పక్కదారి పట్టించడంతో ఇబ్బందులు తలెత్తాయన్నారు. గత ప్రభుత్వ నిర్వాకంతో కుదేలైన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి నేపథ్యంలో సైతం పేదలకు ఇళ్లు అందించాలన్న ఏకైక లక్ష్యంతో రూ. 502 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. 2024 డిసెంబర్ తో నే పీఎంఏవై 1.0 గడవు ముగిసినప్పటికీ సీఎం చంద్రబాబు కృషితో 2025 డిసెంబర్ వరకు కేంద్ర ప్రభుత్వం సమయం పెంచడం జరిగిందన్నారు. దీంతో హౌసింగ్ అధికారులకు, సిబ్బందికి పేదల ఇళ్లు త్వరగా పూర్తి చేయాలన్న ఆదేశాలు ఇప్పటికే ఇవ్వడం జరిగిందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. రాష్ట్రంలో అక్కడక్కడా ఇసుక కొరత సమస్య ఉందని గుర్తించి ప్రభుత్వం రూ. 5.19 కోట్లు తక్షణం కేటాయించి ఉచిత ఇసుక అందించే ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

దీంతో పేదల ఇళ్ల నిర్మాణాల్లో ప్రగతి కనిపించిందన్నారు. పేదల ఇళ్ల నిర్మాణం కేవలం సంక్షేమం మాత్రమే కాదని రాష్ట్ర పురోగతికి కారణంగా పేర్కొన్నారు. పీఎంఏవై పథకం లో భాగంగా 7 లక్షల ఇళ్లను ఈ ఏడాది డిసెంబర్ కు పూర్తి చేయాలన్న లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.

మరోవైపు ఈథర్‌నెట్, ఆప్టికల్, వైర్‌లెస్, మొబిలిటీ వంటి నెట్‌వర్కింగ్‌లో సాంకేతికతలను అందించడం, డేటా సెంటర్లు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌లో పేరున్న మల్టీనేషనల్ టెక్నాలజీ సంస్థ సిస్కో చైర్మన్, సీఈవో చుక్ రాబిన్స్‌తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగస్వామి కావాలని చుక్‌రాబిన్స్ దగ్గర సీఎంఆకాంక్ష వ్యక్తంచేశారు. విశాఖపట్నం లేదా తిరుపతిలో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్‌ఏర్పాటుకుయోచన చేయాలని రాష్ట్రంలో ప్రతిభకు లోటు లేదని చెప్పారు. ఎల్జీకెమ్ లిమిటెడ్ సీఈవో షిన్ హక్ చియోల్‌కు రాష్ట్రంలో వివిధరంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. లిథియం అయాన్‌బ్యాటరీప్లాంట్ ఏర్పాటు యోచనలోఉన్న ఎల్జీ కెమ్ అనుబంధసంస్థ ఎనర్జిని రాష్ట్రంలో నెలకొల్పాల్సిందిగా ముఖ్యమంత్రికోరారు. పెట్రోకెమికల్ రంగంలో యూనిట్లు మూలపేటవిశాఖలోనూ, సెమీకండక్టర్ యూనిట్ తిరుపతిలోనూ నెలకొల్పేందుకు ఉన్నఅవకాశాలను పరిశీలించమని సూచించారు. రాష్ట్రంలో తయారీకి అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటువేగంగా ప్లాంట్ ఏర్పాటయ్యేలా పూర్తి మద్దతిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. అలాగే ఆంధ్రప్రదేశ్, దక్షిణకొరియా మధ్య పెట్టుబడుల కోసం ఎల్జీ కెమ్ సీఈవోను అంబాసిడర్‌గా ఉండాలని అభ్యర్థించారు. పళ్ల రసాలు, శీతల పానీయాలు, బీర్లు, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్, ఉత్పత్తి చేసే కార్ల్స్‌బెర్గ్ గ్రూప్ సీఈవో జాకబ్ ఆరుప్ ఆండర్సన్‌తోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలుజరిపారు. ఇంటిగ్రేటెడ్ బ్రూవరీ, బాట్లింగ్‌యూనిట్‌ను రాష్ట్రంలో ఏర్పాటుచేయమని కోరారు. ఇందుకోసం విశాఖపట్నం, కృష్ణపట్నం, శ్రీసిటీలోని ఇండస్ట్రియల్ పార్కులను పరిశీలించమని సూచించారు. బార్లీ, మొక్కజొన్న, వరి వంటి అధిక నాణ్యమైన ఆహార ఉత్పత్తులను సేకరించేందుకు రాష్ట్రంలోని రైతులతో భాగస్వామి కావాల్సిందిగా కోరారు.

# తెలుగు రాష్ట్రాలకు దావోస్ పెట్టుబడుల వెల్లువ

**డాక్టర్ వై.నాగేశ్వర్‌రావు**

తెలుగు రాష్ట్రాలు దావోస్‌లో పెట్టుబడుల సమీకరణలో పోటీపడ్డాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఒకే సమయంలో దావోస్ చేరుకుని భారీఎత్తున పెట్టుబడుల సేకరణ విజయవంతం చేశారు. ఈ విషయంలో తెలంగాణ సరికొత్త రికార్డులు నెలకొల్పింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర చరిత్రలో భారీ పెట్టుబడుల రికార్డు నమోదు చేసింది. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో ఇప్పటివరకు రూ.1,78,950 కోట్ల పెట్టుబడులను తెలంగాణ సాధించింది. గత ఏడాది దావోస్ పర్యటనలో రాష్ట్రానికి రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అప్పటితో పోలిస్తే ఈసారి నాలుగు రెట్లకు మించిపెట్టుబడులు రావటం విశేషం. దావోస్ వేదికపై ఈసారి తెలంగాణ రాష్ట్రం అందరి దృష్టిని ఆకర్షించింది. రాష్ట్రముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖమంత్రి శ్రీధర్‌బాబు సారథ్యంలో తెలంగాణ రైజింగ్ బృందం దావోస్‌లో వివిధ పారిశ్రామికవేత్తలతో నిర్వహించిన సమావేశాలన్నీ విజయవంతమయ్యాయి. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమివ్వటం ప్రపంచ దిగ్గజ పారిశ్రామికవేత్తలను అమితంగా ఆకట్టుకుంది. దీంతో పాటు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, రీజనల్ రింగ్ రోడ్డునిర్మాణం, మెట్రోవిస్తరణకు ప్రభుత్వం ఎంచుకున్న భవిష్యత్తు ప్రణాళికలు పెట్టుబడుల వెల్లువకు దోహదపడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న తెలంగాణ రైజింగ్ 2050విజన్ గేమ్ ఛేంజర్‌గా నిలిచింది. అన్నిరంగాలకు అనుకూలమైన వాతావరణం ఉన్న హైదరాబాద్ గ్రేటర్ సిటీ పెట్టుబడుల గమ్యస్థానంగా మరోసారి ప్రపంచానికి చాటి చెప్పినట్లయింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సరళతర పారిశ్రామిక విధానంతో పాటు ఇటీవల ప్రకటించిన క్లీన్‌అండ్ గ్రీన్ పాలసీ ప్రపంచ పారిశ్రామికవేత్తలను దృష్టిని ఆకర్షించింది. దేశ విదేశాలకు చెందిన పేరొందిన 20 ప్రముఖ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. ఐటీ, ఏఐ, ఇంధన రంగాల్లో అంచనాలకు మించినట్లుగా భారీపెట్టుబడులను సాధించింది. దావోస్‌లో వరుసగా మూడు రోజుల పాటు ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాల ప్రకారం రూ.1,78,950 కోట్ల పెట్టుబడులతో పాటు రాష్ట్రంలో 49,500 మంది యువతకు ఉద్యోగాలు లభించనున్నాయి. **సన్ పెట్రో కెమికల్స్:** భారీ పంప్డ్ స్టోరేజీ జల విద్యుత్తు, సోలార్ విద్యుత్తు ప్రాజెక్టుల ఏర్పాటు. నాగర్ కర్నూలు, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో ప్లాంట్లు. 3400 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ హైడ్రో విద్యుత్తు. 5440 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటు. రూ.45,500 కోట్ల పెట్టుబడులు, 7,000 ఉద్యోగాలు.



**అమెజాన్ వెబ్ సర్వీసెస్:** ఏఐ, క్లౌడ్ సర్వీసెస్ డేటా సెంటర్లలో భారీ పెట్టుబడులు. రూ.60,000 కోట్లు. **కంట్రోల్‌ఎస్:** తెలంగాణలో అత్యాధునిక ఏఐ డేటాసెంటర్ క్లస్టర్. 400 మెగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్. రూ.10,000 కోట్లు, 3,600 మందికి ఉపాధి. **జెఎస్ డబ్ల్యూ సంస్థ:** రాష్ట్రంలో మానవ రహిత ఏరియల్ సిస్టమ్స్ తయారీ యూనిట్ రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు తెలంగాణ అభివృద్ధిలో ఈ ప్రాజెక్టు క్రియాశీలంగా మారనుంది. రూ.800 కోట్ల పెట్టుబడులు, 200 ఉద్యోగాలు. **స్కైరూట్ ఏరో స్పేస్:** తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్ టెస్టింగ్ యూనిట్ ఏర్పాటు. రూ.500 కోట్ల పెట్టుబడులు. **మేఘా ఇంజనీరింగ్:** 3 కీలక ఒప్పందాలు రాష్ట్రంలో 2160 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ఇంధన ఉత్పత్తి ప్రాజెక్ట్. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ ప్రాజెక్టు. అనంతగిరిలో వరల్డ్ క్లాస్ లగ్జరీ వెల్నెస్ రిసార్ట్. రూ.15000 కోట్ల పెట్టుబడులు, 5250 మందికి ఉపాధి. హెచిసిఎల్. **టెక్ సెంటర్:** హైటెక్ సిటీలో3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హెచ్సీఎల్ కొత్త క్యాంపస్. 5000 మందికి ఉపాధి. **విప్రో:** హైదరాబాద్‌లో విప్రో కంపెనీ విస్తరణ. గోపనపల్లి క్యాంపస్‌లో కొత్త ఐటీ సెంటర్. 5,000మందికి ఉద్యోగాలు. **ఇన్ఫోసిస్:** హైదరాబాద్‌లో ఇన్ఫోసిస్ క్యాంపస్ విస్తరణ. పోచారంలో ఐటీ క్యాంపస్‌లో కొత్త సెంటర్. రూ.750 కోట్ల పెట్టుబడులు, 17,000 ఉద్యోగాలు. **యూనిలివర్ కంపెనీ:** కామారెడ్డి జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ, రిఫైనింగ్ యూనిట్. రాష్ట్రంలో బాటిల్ క్యాప్‌లను ఉత్పత్తి చేసే కొత్త తయారీ యూనిట్ ఏర్పాటు. దాదాపు వెయ్యి ఉద్యోగాలు. **టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్:** హైదరాబాద్‌లో అత్యాధునిక డేటా సెంటర్ ఎర్పాలు. 300 మెగావాట్ల సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ ఏర్పాటు. రూ.15,000 కోట్ల పెట్టుబడులు. **ఉర్సా క్లస్టర్స్:** అమెరికాకు చెందిన మరో కంపెనీ ఉర్సా క్లస్టర్స్ అత్యాధునిక అర్టిఫిషియల్ డేటా సెంటర్ హబ్‌ను స్థాపించనుంది. రూ.5000 కోట్ల పెట్టుబడులు. **బ్లాక్‌స్టోన్:** ప్రపంచ అగ్రగామి సంస్థ బ్లాక్‌స్టోన్ హైదరాబాద్లో 150 మెగావాట్ల డేటా సెంటర్ ఏర్పాటు. రూ.4,500 కోట్ల పెట్టుబడులు.. **అక్షత్ గ్రీన్ టెక్** (మైత్రా ఎనర్జీ గ్రూప్ కంపెనీ): అత్యాధునిక సోలార్ సెల్స్, మాడ్యూల్స్ తయారీ యూనిట్ ఏర్పాటు. రూ.7,000 కోట్ల పెట్టుబడులు. **ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్:** ఆరోగ్య సంరక్షణలో ప్రపంచంలో పేరొందిన ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ కంపెనీ దాదాపు 800 మంది ఉద్యోగులకు సదుపాయం ఉండేలా హైదరాబాద్‌లో కొత్త ఆఫీసు. **సుహానా మసాలా, ఎకో ఫ్యాక్టరీ ఫౌండేషన్:** సంగారెడ్డిలో ప్రస్తుతమున్న సుహానా ప్లాంట్ పక్కనే కొత్తగా ఎక్సెలెన్స్ సెంటర్ ఏర్పాటు. దావోస్ పర్యటనకు వెళ్లిన సీఎం చంద్రబాబు మైక్రోసాఫ్ట్ మాజీ సీఈవో బిల్ గేట్స్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీలో మంత్రి నారాలోకేశ్ కూడా పాల్గొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా ఉన్నప్పుడు మైక్రోసాఫ్ట్ పెట్టడంతో హైదరాబాద్ రూపురేఖలు మారిపోయాయని బిల్‌గేట్స్‌కు చంద్రబాబు గుర్తుచేశారు. దక్షిణ భారత్‌లో గేట్స్ ఫౌండేషన్ కార్యకలాపాలకు ఏపీని గేట్‌వేగా నిలపాలని లోకేశ్ కోరారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఏపీలో ఐటీ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఏపీలో ఏర్పాటు చేయనున్న ప్రపంచస్థాయి ఏఐ యూనివర్సిటీ సలహా మండలిలో భాగస్వామ్యం వహించాలని కోరారు. మీ అమూల్యమైన సలహాలు ఏపీలో ఐటీ అభివృద్ధికి దోహదం చేస్తాయని బిల్‌గేట్స్‌కి తెలిపారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ హెల్త్ ఇన్నోవేషన్ అండ్ డయాగ్నోస్టిక్స్‌ని ఏర్పాటు చేయడానికి బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ తరఫున ప్రభుత్వంతో భాగస్వామ్యం వహించాలని కోరారు. ఏపీలో ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ ఎకో సిస్టంని నడపడానికి ఆఫ్రికాలో హెల్త్ డ్యాష్‌బోర్డుల తరహాలో సామాజిక వ్యవస్థాపకతలో ఫౌండేషన్ తరఫుననైపుణ్య సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఫౌండేషన్ సహకారంతో స్థానికంగా ఉత్పత్తులపై ప్రపంచఆవిష్కరణలను అమలుచేసేలా ప్రభుత్వం పనిచేస్తుందని హామీ ఇచ్చారు. చంద్రబాబుని చాలాకాలం తర్వాత కలవడం చాలా ఆనందంగా ఉందని బిల్‌గేట్స్ తెలిపారు. 1995లో ఐటీకోసం 2025లో ఏఐకోసం బిల్‌గేట్స్‌తో భేటీ అయ్యాయని చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్‌చేశారు. ఎన్నో ఏళ్ల తర్వాత బిల్‌గేట్స్‌ని కలవడం చాలా ఆనందంగా ఉందన్నారు. గూగుల్ క్లౌడ్, పెప్సీకో, పెట్రోనాస్‌సంస్థ ప్రతినిధులతో చర్చించి ఏపీలో పెట్టుబడులు పెట్టాలనికోరారు. ప్రపంచంలోనే అతిపెద్ద సముద్ర రవాణా కంపెనీలలో ఒకటైన డెన్మార్క్‌కు చెందిన మెర్‌ఎస్కె సంస్థ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపింది. 130దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తూ, ప్రపంచ రవాణారంగంలో ప్రముఖవాటా కలిగి ఉన్న మెర్‌ఎస్కె రాష్ట్రానికి వస్తే సముద్రరవాణాలో దేశంలోనే ఏపీ అగ్రగామి రాష్ట్రం అవుతుందని సీఎం అభిప్రాయం వ్యక్తంచేశారు. ఈ క్రమంలో మెర్‌ఎస్కె కంపెనీ సీఈవో విన్సెంట్ క్లర్క్‌తో సీఎం చర్చలు జరిపారు. వెయ్యి కిలోమీటర్ల పైగా తీరప్రాంతంకలిగిఉండటం, విస్తారంగా పోర్టులు ఉండటం ఏపీకి బలమని విన్సెంట్ క్లర్క్‌కు సీఎం తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా భారీఉత్పత్తులు, వాణిజ్య వస్తువులు సముద్రమార్గం ద్వారా రవాణా చేయడం లో ఆసంస్థ కీలకంగా ఉందని ఏపీకివస్తే వేలాదిమందికి ఉద్యోగావకాశాలు దక్కుతాయని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. ●

రాష్ట్రం

మణిపూర్

# మళ్లీ పక్కచూపులు

**ఎ.వి.వి ప్రసాద్**

గత సంవత్సరం లోక్‌సభ ఎన్నికల ముందు బిజెపితో చేతులు కలిపిన జెడియు అధినేత నితీశ్ కుమార్ మళ్లీ పక్కచూపులు చూస్తున్నారా? మణిపూర్‌లో గతవారం సంభవించిన రాజకీయ పరిణామాలను పరిశీలిస్తే ఇదే అనుమానం కలుగుతుంది. పక్కచూపులు చూడడం నితీశ్‌కు కొత్త కాకపోయినా అధికార పార్టీచేతులు వదలడం మంచిది కాదని కూడా తెలిసే ఉంటుంది. కొన్ని దశాబ్దాలుగా బీహార్‌లోను, జాతీయ రాజకీయాల్లోను చక్రం తిప్పినవాడే ఆయన. అయితే ఆ చక్రం సరిగా తిరగనప్పుడల్లా పక్కచూపులు చూస్తుంటారు. కొన్నాళ్లు లాలూతో చేతులు కలిపి, మరికొన్నాళ్లు కాంగ్రెస్‌తో కలిసినడచి, ఇప్పుడు బిజెపితో పరుగుపెడుతూ మళ్లీ పక్కచూపులు ఎందుకనేది అర్థం కాని విషయం. కేంద్రంలో అమిత్‌షాతో నితీశ్‌కు పొసగడం లేదనీ, ఎన్డీయె కార్యక్రమాలకు హాజరవడం మానేశారనీ పరిశీలకులు భావిస్తున్నారు. అదే సమయంలో ఆర్‌జెడి అధినేత లాలూయాదవ్ 'మీ కోసం మా తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి' అనే ప్రకటన చేయడం కూడా అందరిలో అనుమానాలను మరింతగా పెంచింది. అయితే నితీశ్ లాలూ ఆహ్వానాన్ని సున్నితంగా తిరస్కరిస్తూ 'నేను ఏ తలుపులవైపు చూడడం లేదు' అంటూ సమాధానమివ్వడంతో అప్పటికి ఆ విషయం తెరమరుగైంది. కానీ గత బుధవారం (22, జనవరి) మణిపూర్ జెడియు అధ్యక్షుడు కెఎస్‌హెచ్ బీరేన్ సింగ్ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకొంటున్నట్లు ప్రకటించి సంచలనం సృష్టించారు. దానితో జెడియు భవిష్యత్తుపై అందరిలో మళ్లీ అనుమానాలు మొదలయ్యాయి. రాష్ట్ర గవర్నర్ అజయ్‌కుమార్ భల్లాకు కూడా బీరేన్‌సింగ్ మద్దతు ఉపసంహరణ లేఖను పంపించారు. బీరేన్‌సింగ్ ప్రకటన రాజకీయవర్గాల్లో సంచలనం సృష్టించడమేగాక, కేంద్రంలోని ఎన్డీయె అధినేతలను కూడా కొంత కలవరపాటుకు గురిచేసింది. నిజానికి జెడియు మద్దతు ఉపసంహరణవల్ల మణిపూర్‌లోని బిజెపి ప్రభుత్వానికి వచ్చిన నష్టం ఏమీలేదు. రాష్ట్రంలో మొత్తం60 అసెంబ్లీ సీట్లు ఉండగా వాటిలో 37బిజెపి బుట్టలోనే ఉన్నాయి. అంటే అసెంబ్లీలో బిజెపి బలం సాధారణ మెజారిటీ కంటె ఎక్కువే. దానికితోడు నాగాపీపుల్స్ ఫ్రంట్‌కు చెందిన ఐదుగురు, మరో ముగ్గురు స్వతంత్రుల మద్దతు కూడా బిజెపికి లభిస్తోంది. అంటేమిత్రులతో కలిసి బిజెపి బలం 45వరకు ఉంది. ఒకరు కాదు ఒకేసారి పదిమంది మద్దతు ఉపసంహరించుకొన్నా బిజెపి ప్రభుత్వానికి నష్టంరాదు గనుక బీరేన్ సింగ్ ప్రకటన తర్వాత కూడా అధికారపార్టీ నిశ్చితంగానే ఉంది. బీరేన్ నిర్ణయంతో ఉలిక్కిపడిన జెడియు తర్వాత కొద్ది సమయంలోనే ఓ ప్రకటన చేస్తూ ఆయన నిర్ణయంతో పార్టీకి సంబంధం లేదనీ, బీరేన్‌పై క్రమశిక్షణ చర్యగా పార్టీ రాష్ట్ర అధ్యక్ష స్థానం నుండి తొలగిస్తున్నామనీ స్పష్టం చేసింది. ఇక్కడ గమనించవలసిన విషయం మరొకటి ఉంది.



నితీశ్‌కుమార్

గత అసెంబ్లీ ఎన్నికలలో జెడియుకు 6 సీట్లు లభించగా, ఐదుగురు అప్పుడే బిజెపిలోకి ఫిరాయించారు. వారిపై విచారణ స్పీకర్ ట్రిబ్యునల్‌లో పెండింగ్‌లో ఉంది. బీరేన్‌ను జెడియు నుంచి బహిష్కరించి ఉంటే పరిణామాలు ఎలా ఉండేవో గానీ, నితీశ్‌కుమార్ ఆ పనిచేయకుండా బీరేన్‌ను పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యత నుంచి మాత్రమే తొలగించారు. బిజెపి ప్రభుత్వానికి రాష్ట్రంలోను, కేంద్రంలోను తమ మద్దతు కొనసాగుతుందని నితీశ్ స్పష్టం చేయడంతో ప్రస్తుతానికి జెడియు టీకప్పులో తుఫాను సద్దుమణిగినట్లు కనిపించినా రాజకీయ విశ్లేషకులు మాత్రం నితీశ్ ధోరణిని అనుమానిస్తూనే ఉన్నారు. 'ఇండియా కూటమి' నుంచి జెడియు బయటికి వచ్చిన తర్వాతకూడా రాహుల్, సోనియా గాంధీలతో నితీశ్ మంతనాలు జరుపుతూనే ఉన్నారనీ, మళ్లీఏదో ఒక సమయంలో ఆయన కూటమిని మార్చవచ్చునీ పరిశీలకులు భావిస్తున్నారు. విశ్వవిద్యాలయాలలో వైస్ ఛాన్సలర్ల నియామకానికి సంబంధించి రాష్ట్రాల అధికారాలను కత్తిరించి, గవర్నర్లకు విశేషాధికారాలు ఇస్తూ యుజిసి చేసిన ప్రతిపాదనలను వ్యతిరేకించిన పార్టీలలోజెడియు కూడా ఉంది. నితీశ్‌కుమార్ బహిరంగంగానే యుజిసి ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ ప్రకటనలు చేశారు. కేంద్రంతో తాను మాట్లాడుతాననీ, యధాపూర్వ స్థితిని కొనసాగించేట్లు చేస్తానని కూడా ప్రకటించారు. ఈ విషయంలోనే అమిత్‌షాకు, నితీశ్‌కు విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. ఎన్డీయె తీసుకొన్న నిర్ణయాలను మిత్రపక్షాలు గౌరవించాలని అమిత్‌షా అన్నారనీ, అయితే యుజిసినిబంధనల మార్పు ప్రతిపాదనలను మాత్రం తాను అంగీకరించలేనని నితీశ్ కరాఖండిగా చెప్పారనీ అంటున్నారు. ఆ తర్వాత మరికొన్ని పరిణామాలుకూడా సంభవించాయి. ఎన్డీయె మిత్రపక్షాల భేటీకి నితీశ్ కుమార్ హాజరు కాకపోవడం అందరిలో అనుమానాలను పెంచింది. మణిపూర్‌లోని తాజా పరిణామం ఆ అనుమానాలన్నిటికి మరింత బలం చేకూర్చింది. జెడియుకు మణిపూర్‌లో మిగిలిన ఒక్క సభ్యుడు విపక్షంతో చేతులు కలిపినప్పుడు ఇక 'మద్దతు కొనసాగిస్తాం'అని జెడియు అనడంలో అర్థం ఏముంది. ఒక్క సభ్యుడైనా మిగిలితే మద్దతు ఇవ్వడమో, మానడమో జరుగుతుంది. కానీ జెడియుకు రాష్ట్రంలోఇప్పుడు ఒక్కఎమ్మెల్యే కూడాలేనట్లే. అటువంటప్పుడు మద్దతు కొనసాగిస్తామనడం వట్టి మాటే అవుతుంది. మణిపూర్ వరకు బిజెపి జెడియు సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. నితీశ్ కదలికలు ఎప్పుడు ఎటు ఉంటాయో ఎవరూ చెప్పలేరు గనుక కేంద్రంలో బిజెపితో ఆయన పొత్తు ఎంతవరకు కొనసాగుతుందన్నదీ అనుమానమే. మణిపూర్ పరిణామాలను బిజెపి చాలా సీరియస్‌గా తీసుకొన్నదనే అంటున్నారు. జాతీయస్థాయిలో కూడా జెడియు మద్దతుఉన్నా లేకపోయినా ఎన్డీయె ప్రభుత్వానికి నష్టం ఏమీలేదు గనుక త్వరలో మరికొన్ని పరిణామాలు సంభవించగలవనే అభిప్రాయమే వినిపిస్తోంది. ఢిల్లీఎన్నికల ఫలితాల తర్వాత జెడియు నుంచి కొన్ని కీలక నిర్ణయాలు వినిపించవచ్చని కూడా భావిస్తున్నారు. చూడాలి మరి. ●


దేశం

బెలారస్

# నాజీ నేతకే మళ్లీ పగ్గాలు!

**గన్ని మోహన్**

ముప్పయి ఏళ్లపాటు ఏకచ్ఛత్రాధిపత్యంలో పాలించిన నాయకుడు మళ్లీ ఈ చిన్న యూరోప్ దేశంలో పాలనాపగ్గాలు చేపట్టేందుకు తనవంతు నియంతృత్వకార్యాచరణ అమలుకు సిద్ధం అవుతున్నాడు. అలెగ్జాండర్ లుకాషెంకో ఈపేరు యూరోప్ దేశాల్లో అందరికీ తెలిసిందే. ఒపక్కరష్యాతో అంటకాగుతూ తనపై ఉన్న అసమ్మతిని రష్యాసాయంతోనే నిర్దాక్షిణ్యంగా అణిచివేస్తూ 30ఏళ్లపాటు నిరాఘాటంగా పాలించిన ఈ నియంత నేత ఇప్పుడు కావాలనే ఈఏడాది ఆగస్టులో జరగాల్సిన ఎన్నికలను మరింత ముందుకు జరిపి జనవరిలో నిర్వహించేందుకు సన్నద్ధం అయ్యాడు. ఈసారి కూడా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలుజరుగుతాయన్న నమ్మకాలు అక్కడి ప్రతిపక్షాలకు లేదు. ఎందుకంటే 2020లో జరిగిన ఎన్నికలప్పుడు 80శాతం ఓటింగ్‌పడి అధికార పగ్గాలు చేపట్టిన అలెగ్జాండర్ లుకాషెంకో ఏడోసారి ఎన్నికయ్యేందుకు తహతహలాడి పోతున్నారు. ఆ దేశ సెంట్రల్ ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలన్నీ కూడా ఆయన కనుసన్నల్లోనే జరుగుతాయని అక్కడి ప్రతిపక్షాలు ఏకరువు పెడుతుంటాయి. ఇప్పటికే 65వేల మందిని అరెస్టుచేసారు. వేలాదిమందిని పోలీసుల సాయంతో హింసల పాలు చేసాడు. తనకు వ్యతిరేకంగా నిరసన వాణి వినిపించిన ఎవ్వరినైనా వదిలిపెట్టలేదు. స్వతంత్ర మీడియా సంస్థలన్నీ కూడా మూతపడ్డాయి. ఒక విధంగా చెప్పాలంటే జర్మనీ నాజీల పాలనను గుర్తుకు తెచ్చేవిధంగా లుకాషెంకో పాలన కొనసాగుతోంది. ఒకప్పుడు సోవియట్ కూటమిలో భాగంగా ఉన్న ఈదేశం సోవియట్‌పతనం తర్వాత స్వతంత్రదేశంగా ఆవిర్భవించినా ఇప్పటికీ రష్యా కనుసన్నల్లోనే కొనసాగుతోంది. లాత్వియా, లిథువేనియా, పోలాండ్ దేశాలమధ్య ఉన్న ఈ చిన్న దేశంలో ఎన్నికలు నిర్వహించాలంటే అధ్యక్షుడి కనుసన్నల్లోనే జరగాలి. బెలారస్ మాజీ వ్యవసాయ డైరెక్టర్ అయిన లుకాషెంకో మొదటిసారిగా 1994లో ఎన్నికయ్యారు. అస్తవ్యస్తంగా మారిన మార్కెట్ సంస్కరణల తర్వాతజీవన ప్రమాణాల్లో విపత్కర పరిస్థితులు నెలకొనడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారు. ప్రజల అసమ్మతిని బుజ్జగించేందుకు అవినీతిపై నిరంతరాయంగా పోరాటంచేస్తామంటూ హామీలు కుమ్మరించాడు. అయినా ప్రజలు లుకాషెంకోను నమ్మలేదు. తనపాలన మొత్తం రష్యానుంచిసబ్సిడీలు, ఆర్థికసాయం వంటి వాటిపైనే ఆధారపడిన లుకాషెంకో చివరకు రాజకీయంగా తననుతాను నిలదొక్కుకునేందుకు కూడా రష్యాపైనే ఆధారపడ్డాడు. ఇందుకోసం 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రకు బెలారస్ భూభాగాన్ని వినియోగించుకోడానికి అనుమతించాడు. తర్వాత రష్యా వ్యూహాత్మక అణ్వాయుధాలను కూడా తన దేశంలో నిల్వచేసేందుకు అనుమతించాడు. ఆద్యంతం హిట్లర్‌ను పోలిన నియంతృత్వభావాలున్న లుకాషెంకోను పదవీకాలం ప్రారంభంలోనే అతని చేష్టలనుచూసి యూరోప్ చివరి నియంతఅని పిలిచేవారు.




అలెగ్జాండర్ లుకాషెంకో

అందుకుతగ్గట్లుగానే ఇప్పుడు ఈ బెలారస్ అధినేత వ్యవహార శైలికూడా కొనసాగుతోంది. సోవియట్ రష్యాపైనే ఆధారపడిన లుకాషెంకో పుతిన్‌కు బహిరంగ ఆరాధకుడిగా మారిపోయారు. రష్యాశైలి నియంత్రణలను పునరుద్ధరించాడు. రష్యాకు వ్యతిరేకంగా బెలారస్‌భాషను ఉపయోగించడాన్ని కట్టడిచేసాడు. తమ దేశ ఎరుపుతెలుపు జాతీయ జెండాను వదిలివేయాలని ప్రజలపై ఒత్తిడితెచ్చాడు. బెలారస్ అగ్రశ్రేణిభద్రతాసంస్థ కూడా సోవియట్ కెజిబి తరహాలోనే ఉంది. తలవెనుక బుల్లెట్లు పేల్చి మరణశిక్షలను అమలుచేసే ఐరోపా ఖండంలోని ఏకైకదేశంగా బెలారస్‌కు పేరుతీసుకురావడంలో లుకాషెంకోయే కారకుడనిచెప్పాలి. అణిచివేతలో తనకుతానే సాటి అని నిరూపించుకున్న లుకాషెంకో జనవరి చివరినాటికి ఏడోసారి అధ్యక్షుడుగా ఎన్నికయ్యేందుకు అన్నిహంగులు సిద్ధం చేసుకున్నాడు. మూడు దశాబ్దాల్లో అరెస్టుచేసిన వారిని జైళ్లలో కుక్కారు. వారంతా ఇప్పుడు జీవితపు చివరిక్షణాల్లో అనారోగ్య సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. వీరిలో 1300 మందికి పైగా రాజకీయ ఖైదీలు కూడా ఉన్నారు. వారిలో నోబెల్‌శాంతి బహుమతి గ్రహీత అలెస్ బియాలియాట్స్కికూడా ఒకరు. అధికార దాహం, పదవీకాంక్షతో నిలువెల్లా నియంతృత్వం నింపుకున్న లుకాషెంకో పదవీకాలం ఆగస్టు వరకూ ఉన్నా ముందస్తు ఎన్నికలకు వెళ్లాడు. ఎన్నికల్లో విజయంకోసం యూరోప్ దేశాలను సంతృప్తిపరిచేందుకు అన్నట్లుగా 250మంది రాజకీయ ఖైదీలకు క్షమాభిక్ష పెట్టాడు. 30ఏళ్లక్రితం నాటి ఎన్నికల వలేకాకుండా ఈసారిఎన్నికల్లో తనకు పతిపక్షమే లేకుండా చేసుకున్నారు. లుకాషెంకోను సవాల్ చేసే ధైర్యంచేసిన నాయకులంతా ఇప్పుడుజైళ్లలో ఉన్నారు. నాటి ఎన్నికల్లో లుకాషెంకోను సవాల్ చేసి ఆతర్వాత దేశంవిడిచి పారిపోయిన ప్రతిపక్ష నేత స్వియాట్లానా సిఖానౌ స్కాయా ప్రస్తుత ఎన్నికలపై విడియో విడుదలచేస్తూ ఈ ఎన్నికలు అంతా ఒకప్రహసనమని ప్రస్తుత అభ్యర్థికి వ్యతిరేకంగా ఓటువేయాలని ఆమె బెలారసియన్లకు పిలుపునిచ్చారు. ఆమె భర్తసయార్హే సిఖా నౌస్కి నాలుగేళ్లక్రితం జరిగిన ఎన్నికల్లో పోటీ చేసేందుకు యత్నించి జైలుపాలయ్యారు. ఇప్పుడు జరిగే ఎన్నికల్లోకూడా పుతిన్ మద్దతు పుష్కలంగా ఉంటుందని లుకాషెంకో విశ్వాసం. రష్యా కూడా అందుకు అనుగుణంగా తనకు కలిసివచ్చే నేతకు అన్నివిధాలా అండదండలందిస్తోంది. కొత్తగారష్యా నుంచి తనకుభద్రతా హామీలు లభించేఒప్పందం కూడా బెలారస్ నేతకు కలిసొచ్చింది. ఇప్పటికే డజన్లకొద్దీ రష్యన్ వ్యూహాత్మక అణ్వాయుధాలను తన బెలారస్ సరిహద్దులో ఉంచేందుకు లుకాషెంకో అంగీకరించారు. నాటో మిత్రదేశాలను లక్ష్యంగా చేసుకునే రష్యా ఈ విస్తరణ చేపట్టి బెలారస్‌ను స్థావరంచేసుకుంది. ఈ పరిణామాల క్రమంలో జరిగే బెలారస్ ఎన్నికలు మళ్లీ నియంత పాలనకే దారిస్తున్నాయని భావించడంలో ఎలాంటి సందేహంలేదు. బెలారసియన్లకు మళ్లీ నియంతపాలనే దిక్కు అవుతోందని అక్కడితాజా పరిస్థితులు తేటతెల్లం చేస్తున్నాయి. ●

# మన రాజ్యాంగం.. మన అంబేద్కర్

**మేకిరి దామోదర్**

భారత రాజ్యాంగానికి 75వసంతాలు నిండినాయి. రాజ్యాంగం అంటే కేవలం దేశ పరిపాలనకు సంబంధించిన నియమాలు, సూత్రాల సమాహారం కాదు!. స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావాలు మూలస్తంభాలుగా దేశ ప్రజల సర్వతోముఖాభివృద్ధిని కాంక్షించి సమున్నత ఆశయంతో కూడుకుంది. అలా 75ఏళ్లుగా సామాజిక, ఆర్థిక, లింగ భేదాలకు అతీతంగా దేశ ప్రజలందరి జీవితాలను ప్రభావితం చేస్తూనే ఉంది మన రాజ్యాంగం. ఈరోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, సమానత్వం, రాజ్యాంగం నుంచి సంక్రమించినవే. వ్యక్తి నిరక్షరాస్యుడు కానీ, విద్యాధికుడు కానీ, కూటికి లేని నిరుపేద గానీ, ధనవంతులు కానీ అందరూ రాజ్యాంగం పరిధిలో మనుగడ సాగిస్తున్న వారే. చట్టం ముందు అందరూ సమానులే. కూటికి లేని వారు కుబేరులు ఒకే వరుసలో నిల్చొని ఓటు వేస్తున్నారన్నా, ఇష్టం వచ్చిన మతాన్ని అనుసరిస్తున్నారన్నా, స్వేచ్ఛగా మాట్లాడగలుగుతున్నారన్నా, వివక్ష లేకుండా చదువుకో గలుగుతున్నారన్నా మెరుగైన జీవనం జన్మ హక్కుగా మారిందన్నా ఇదంతా ముమ్మాటికీ మన రాజ్యాంగం పుణ్యమే. ప్రపంచంలో నాగరిక దేశాలమని తమకు తామే కితాబులిచ్చుకున్న అమెరికా, బ్రిటన్‌లు కూడా వివక్షలేకుండా పౌరులకు ఓటు హక్కు కల్పించలేదు. కానీ భారత రాజ్యాంగం మాత్రం స్వాతంత్రం పొందిన వెంటనే కులం, మతం, లింగభేదం, చదువు, ధనిక పేద లాంటి వివక్ష లేకుండా వయోజనులందరికీ సార్వజనీన ఓటుహక్కు కల్పించింది. మనలాగే వలస పాలనలో మగ్గి, స్వాతంత్రం పొంది ప్రజాస్వామ్య బాటపట్టిన అనేక దేశాలు కాలక్రమంలో నిర్వీర్యమయ్యాయి. నియంతృత్వంలోకో సైనిక పాలనలోకో వెళ్లిపోయాయి. ప్రపంచంలో ఎక్కడా లేనన్ని భాషలు, సంప్రదాయాలు, భిన్న మతాలు, కులాలు ఉన్నప్పటికీ దేశ విభజన అల్లకల్లోల పరిస్థితులు, అస్తవ్యస్త ఆర్థిక స్థితిగతుల్లోనూ పొరుగు దేశాలతో ప్రత్యక్ష పరోక్ష యుద్ధాలు అంతర్గత ఎమర్జెన్సీలా మారిన ఈశాన్య రాష్ట్రాలు, పంజాబ్, కాశ్మీరులో పెచ్చరిల్లిన ఉగ్రవాదం! ఇలా విదేశీ శత్రువులు స్వదేశీ సంక్షోభాలు ఎన్ని ఎదురైనా భారత్‌లో ప్రజాస్వామ్యం నిలబడటమే కాదు బలపడింది. కారణం మన రాజ్యాంగం జాతిని ఐక్యంగా నిలిపి దేశంగా కలిపి ఉంచుతున్న రక్షాబంధన్ మన రాజ్యాంగం. భారత రాజ్యాంగ రచనా కమిటీ చైర్మన్‌గా చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిన పేరు డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్. అపార మేధో సంపత్తి, దార్శనికతతో రాజ్యాంగానికి ఆత్మగా, ప్రజలకు పౌర హక్కులు ప్రసాదించిన మహానుభావుడు. సామాన్య దళిత కుటుంబంలో పుట్టి, స్వశక్తితో ఎదిగి తాను ఆర్జించిన జ్ఞానాన్ని దేశపౌరుల అభ్యున్నతి కోసం ధారపోసిన ప్రజాస్వామ్యవాది. ప్రాథమిక హక్కులతో ప్రజలకు శాశ్వత రక్షణను కల్పించారు. సమాజంలోని అన్ని వర్గాలకు రాజ్యాంగ బద్ధమైన రక్షణ కల్పించారు. పౌరులకు విస్తృత స్థాయిలో వ్యక్తిగత స్వేచ్ఛ ప్రసాదించారు. సామాజిక రుగ్మతులను నిర్మొహమాటంగా విమర్శించిన ధైర్యశాలి. భవిష్యత్తులో రాజ్యాంగానికి వచ్చే ప్రమాదాలను ఆనాడే గ్రహించారు. రాజ్యాంగాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రజలదేనని ఆనాడే హెచ్చరించారు. ప్రజాస్వామ్య మూలాలను పరిరక్షించుకోవడానికి ఏం చేయాలో! ఏం చేయకూడదో? రాజ్యాంగ సభలో దిశా నిర్దేశం చేశారు. దేశం ముఖ్యమా నమ్మిన మత విశ్వాసాలు, సిద్ధాంతాలు ముఖ్యమా అన్న విషయాన్ని భారతీయులు తెలుసుకోవాలన్నారు. దాన్ని బట్టి దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. రాజకీయ పార్టీలు దేశం కంటే తమ సిద్ధాంతాలకు ప్రాధాన్యమిస్తే మాత్రం మళ్లీ మనం స్వాతంత్రాన్ని కోల్పోవడం ఖాయం. అలా జరగని వ్వవద్దు. దేశం కోసం చివరి రక్తబొట్టు కూడా ధారపోయడానికి జాతి సిద్ధంగా ఉండాలన్నాడు. సామాజిక ఆర్థిక లక్ష్యాలను సాధించుకోవడానికి రాజ్యాంగ పద్ధతులను మాత్రమే అనుసరించండి. పౌరహక్కుల ఉల్లంఘన, సహాయ నిరాకరణ లాంటి విప్లవ పద్ధతులను తక్షణం విడనాడండి. వీటిని ఎంత తొందరగా త్యజిస్తే మనకు అంత మేలు. దేశానికి జీవితాంతం సేవలందించిన గొప్ప వ్యక్తుల కు కృతజ్ఞత చూపించండి. తప్పులేదు. కానీ అభిమానానికి హద్దులు ఉంటాయని గుర్తించండి. వ్యక్తి ఆరాధన విషయం లో అప్రమత్తంగా ఉండండి. మతంలో మోక్ష సాధనకు భక్తి ఓ సాధనం కావచ్చు.. రాజకీయాల్లో అదే భక్తి పతనానికి అంతిమంగా నియంతత్వానికి దారితీస్తుందని గుర్తుపెట్టుకోం డి అన్నారు. రాజకీయపరంగా సమానత్వం రాజ్యాంగం ఇచ్చింది. ప్రతి ఓటుకు సమాన విలువ ఉంది. సామాజిక ఆర్థిక అంశాల్లో మాత్రం ఈ సమానత్వం లేదు. ఒక మనిషికి ఒక్కటే విలువ అన్న సూత్రాన్ని మనమంతా నిరాకరిస్తున్నాం. ఈ వైరుధ్యాన్ని రూపుమాపాలి. లేకపోతే ఈ అసమానతలతో నష్టపోతున్న వారంతా తిరగబడ తారన్నారు. ఈ ప్రజాస్వామ్య సౌధాన్ని కూల్చివేస్తారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను కలిపి చూడండి. వీటిని విడదీస్తే ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదం. సమానత్వం నుంచి స్వేచ్ఛను విడదీయలేము. అలాగే స్వేచ్ఛ నుంచి సమానత్వం కూడా. ఇవి విడివిడిగా ఉంటే అందరిపై కొందరు ఆధిపత్యం చెలాయిస్తారు. ఎన్నికల్లో ఒకే పార్టీకి బ్రహ్మాండమైన మెజారిటీనిస్తే నియంతృత్వానికి దారులు తెరుచుకొనే ప్రమాదంఉంది. మన బాధ్యతలు మర్చిపోవద్దు. స్వాతంత్ర్యం మనపై పెద్ద బాధ్యతను పెట్టిందనే విషయాన్ని మర్చిపోవద్దు. ఏ తప్పు జరిగినా ఇక బ్రిటిష్ వాళ్లను విమర్శించలేం. మనల్ని మనమే నిందించుకోవాలి.




*రాజ్యాంగ మౌలిక స్వరూప సిద్ధాంతాన్ని( బేసిక్ స్ట్రక్చర్ డాక్ట్రిన్) ప్రతిపాదించింది. ఈ సూత్రం ప్రకంపనలు సృష్టించిందనే చెప్పాలి. ప్రాథమిక హక్కులతో సహా రాజ్యాంగంలోని ఏ అధికరణాన్నైనా సవరించే అధికారం పార్లమెంటుకు ఉందని పేర్కొంటూనే మౌలిక స్వరూపాన్ని మార్చకూడదంటూ కట్టడి చేసింది. అయితే సంక్షోభం ఎదురైన ప్రతిసారి తన మూలాల సహాయంతో మరింత బలోపేతం అవుతూనేఉంది. నేటి పాలకుల పాలనా విధానాలలో నియంతృత్వం, అధికార దుర్వినియో గం, రాజ్యాంగబద్ధ పాలనను చేయకపోవడం మూలంగా ఆర్థిక, సామాజిక సమానత్వం సాధించబడలేదు. వారి వైఫల్యా లను కప్పిపుచ్చుకోవడానికి రాజ్యాంగంపై నెపం మోపడం మంచిది కాదు. రాజ్యాంగబద్ధ పాలనే ముమ్మాటికీ మనదేశానికి శ్రేయస్కరం.*

"ప్రజల యొక్క, ప్రజల కొరకు, ప్రజల చేత నడిచే ప్రభుత్వం" అనే సిద్ధాంతాన్ని ప్రతిష్టించదలచిన మన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే.. ఆ దారిలో ఎదురయ్యే దుష్టశక్తులను ఏరిపారేయాలన్నారు. రాజ్యాంగం విఫలమైతే రాజ్యాంగాన్ని విమర్శించవద్దు. దాన్ని అమలు చేసే వారిని నిందించాలన్నారు. దేశానికి గాని, జాతికి గాని సంఖ్యా బలం ఒక్కటే సరిపోదు. ప్రజలు విద్యావంతులై ఆత్మ గౌరవంతో విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగు పడుతుంది. ఏడున్నర దశాబ్దాల రాజ్యాంగ ప్రస్థానంలో దేశ పౌరుల ప్రజాస్వామ్య హక్కులకు రక్షణగా నిలిచిన భారత రాజ్యాంగం పెను సవాళ్లను ఎదుర్కొంది. పలు పరీక్షలకు గురైంది, అలా రాజ్యాంగ ఘర్షణను కేశవానంద భారతి కేసు (1973) మలుపు తిప్పిందనే చెప్పాలి. భారతదేశ చరిత్రలోనే దీన్నో చరిత్రత్మాక తీర్పుగా న్యాయ కోవిదులు పేర్కొంటారు. ఈ కేసులో 13మంది న్యాయమూర్తుల ధర్మాసనం. రాజ్యాంగ మౌలిక స్వరూప సిద్ధాంతాన్ని ( బేసిక్ స్ట్రక్చర్ డాక్ట్రిన్) ప్రతిపాదించింది. ఈ సూత్రం ప్రకంపనలు సృష్టించిందనే చెప్పాలి. ప్రాథమిక హక్కులతో సహా రాజ్యాంగంలోని ఏ అధికరణాన్నైనా సవరించే అధికారం పార్లమెంటుకు ఉందని పేర్కొంటూనే మౌలిక స్వరూపాన్ని మార్చకూడదంటూ కట్టడి చేసింది. అయితే సంక్షోభం ఎదురైన ప్రతిసారి తన మూలాల సహాయంతో మరింత బలోపేతం అవుతూనే ఉంది. నేటి పాలకుల పాలనా విధానాలలో నియంతృత్వం, అధికార దుర్వినియోగం, రాజ్యాంగబద్ధ పాలనను చేయకపోవడం మూలంగా ఆర్థిక, సామాజిక సమానత్వం సాధించబడలేదు. వారి వైఫల్యా లను కప్పిపుచ్చుకోవడానికి రాజ్యాంగంపై నెపం మోపడం మంచిది కాదు. రాజ్యాంగబద్ధ పాలనే ముమ్మాటికీ మనదేశానికి శ్రేయస్కరం. ●



# ప్రపంచానికి దిక్సూచిగా భారత్ ఎన్నికల వ్యవస్థ
## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**న్యూఢిల్లీ జనవరి 25:** భారత ప్రజాస్వామ్య వ్యవస్థప్రపంచంలోనే అత్యంత ప్రాచీనమైన వ్యవస్థ అని అన్నిదేశాలు ఇపుడు మనదేశాన్నే అనుసరిస్తున్నాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆమె ఎన్నికల ప్రక్రియను సజావుగా సాఫీగా నిర్వహించిన అధికారులకు అవార్డులు, ప్రశంసా పత్రాలను బహూకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ఎన్నికల వ్యవస్థను ఇపుడు ప్రపంచంలోని అనేక దేశాలు అనుసరిస్తున్నాయని ఆమె గుర్తుచేసారు. ఆధునిక ప్రపంచంలో భారతప్రజాస్వామ్య వ్యవస్థ విశిష్ట గుర్తింపు కలిగిన వ్యవస్థ అని అన్నారు. మన ప్రజాస్వామ్యవ్యవస్థ పారదర్శకమని ఎన్నికల్లోనే రుజువయిందన్నారు. ఈసారి ఎన్నికల్లో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారని ఇదే మన సమాజానికి దేశాభివృద్ధికి నిదర్శనమన్నారు. 85 ఏళ్లు దాటిన వారికి కూడా ఈసారి ఎన్నికల యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లుచేయడం, దివ్యాంగ ఓటర్లు, మారుమూల గ్రామాల్లోని గిరిజనులుసైతం ఓటుహక్కు వేసుకునే విధంగా ఏర్పాట్లుచేయడం మన ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టతకు నిదర్శనమని ముర్ము పేర్కొన్నారు. ఎన్నికలసంఘం స్థాపించిన రోజును ప్రతి ఏటా కూడా 2011నుంచి జాతీయ ఓటర్ల దినోత్సవంగా పరిగణిస్తున్నారు. ఓటర్లను చైతన్య పరచడం, యువ ఓటర్లకకు ఓటుహక్కు ప్రాధాన్యతవివరించడం వంటివి ఎన్నికల సంఘం కొనసాగిస్తోంది.

ఈ ఎన్నికల ప్రక్రియకు అను నసంధానం అయిన బాధ్యతలు, ఆలోచనలు అన్నీ కూడా మనప్రజాస్వామ్య వ్యవస్థ వివిధ కోణాలకు నిదర్శనమని అన్నారు. ఎన్నికల సంఘం విడుదలచేసిన ప్రతిజ్ఞ ఈసందర్భంగా పౌరులకు మార్గనిర్దేశనంచేస్తుందన్నారు. ఓటర్లు కూడా చైతన్యవంతులయి తమకు నచ్చినవారిని ఎన్నుకోవాలనుకోవడం కంటే సమాజాభివృద్ధికి కృషిచేస్తారన్న నమ్మకం ఉన్నవారిని ఎన్నుకునేందుకు ప్రాధాన్యత నివ్వాలనిసూచించారు. ఎలాంటిప్రలోభాలకు లొంగకూడదని ఆమె హితబోధ చేసారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్, ఇతర కమిషనర్లు, జిల్లాలు, రాష్ట్రాల ముఖ్య కార్యనిర్వహణాధికారులు పాల్గొన్నారు.



# యమునా నది మూడేళ్లలో ప్రక్షాళన
## ఢిల్లీ కోసం బిజెపి మూడో మేనిఫెస్టో

**న్యూఢిల్లీ, జనవరి 26:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ఎవరికి వారు హామీల వర్షం కురిపిస్తున్నారు. బిజెపి అయితే ఎట్టి పరిస్థితులోనూ ఈ సారి పాలన పగ్గాలుచేపట్టేందుకు అన్ని శక్తియుక్తులు ఉపయోగిస్తోంది. సీనియర్ బిజెపినాయకుడు కేంద్ర హోం మంత్రి బిజెపి చివరి హామీ పత్రాన్నిశనివారం విడుదలచేసారు. యమునా నదిని మూడేళ్లలోనే ప్రక్షాళనచేయడం 1700 అనధికార కాలనీలకు యాజమాన్య హక్కులు కల్పించడం, గిగ్‌వర్కర్లు, కార్మికులకు సంక్షేమ పథకాలు అమలుచేస్తామని ప్రకటించారు. ఈసందర్భంగా అమిత్‌షా ఆప్ సుప్రీమో అరవింద్ కేజ్రీవాల్‌పై విమర్శలు చేసారు. ఆయనొక అబద్ధాల పుట్ట అని ఎన్నికల హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదని, ప్రజలకు ద్రోహంచేస్తున్నారని ఇలాంటి అబద్ధాల కోరులు, విద్రోహకారులను ఎన్నికల్లో తొలగించాలని కోరారు. బిజెపి తనమేనిఫెస్టోలో ఏడాదికి నాలుగువేలరూపాయల వరకూ ఉచిత రవాణాకు హామీ ఇచ్చింది. ఢిల్లీ మెట్రోలో ఈసౌకర్యం కల్పిస్తోంది. నేషనల్ కామన్ మొబిలిటీ కార్డు వ్యవస్థనుప్రవేశపెడుతోంది. కేంద్రమంత్రి తన హామీల్లో కాలనీలను రెగ్యులరైజ్ చేయడంతోపాటు అవసరమైన లబ్దిదారులకు ఇళ్ల నిర్మాణానికి ఆర్థికసాయం అందిస్తామని ప్రకటించారు. అలాగే మరికొన్ని కొత్త పథకాలను కూడా గిగ్ వర్కర్లు, కార్మికులకోసం ప్రకటించారు. గిగ్ వర్కర్స్ సంక్షేమబోర్డు ఏర్పాటుచేసి పదిలక్షల బీమాతోపాటు ఐదులక్షల ప్రమాద బీమా కూడా కల్పిస్తామని ప్రకటించారు. 50వేల ఉద్యోగాల ఖాళీలను పారదర్శక విధానంలో భర్తీచేస్తామని, 20 లక్షలకుపైగా స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అంతేకాకుండా ఢిల్లీలో గ్రాండ్ మహాభారత్ కారిడార్‌ను ఏర్పాటుచేస్తామని తెలిపారు. కేంద్రం ఇప్పటివరకూ ఢిల్లీలోని రోడ్లు భవనాలపై రూ.15వేలకోట్లు ఖర్చుచేసిందని, ఎయిర్‌పోర్టులను ఆధునీకరణకే రూ.21వేల కోట్లు వ్యయంచేసినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం భారీ మొత్తం ఖర్చుచేయకపోతే ఢిల్లీలో నివసించే మౌలికవసరులే ఉండేవికాదని అమిత్‌షా చెప్పారు. కేజ్రీవాల్ హయాంలో మున్నెన్నడూ లేని విధంగా అవినీతి పెరిగిపోయిందన్నారు. కుంభకోణాలమయం అయిందన్నారు.

# మమతాకు మహామండలేశ్వర్ హోదా ఎలా ఇస్తారు?
## ట్రాన్స్‌జెండర్ సన్యాసిని హేమాంగి సఖి ప్రశ్నలు

**మహాకుంభ్‌నగర్(యుపి), జనవరి 25:** ఒకప్పటి బాలివుడ్ అందాల తార మమతా కులకర్ణి సన్యాసం తీసుకున్న సంగతి తెలిసిందే. ప్రయాగరాజ్‌లో జరుగుతున్న కుంభమేళాలో ఆమె సన్యాస దీక్షను స్వీకరించారు. కాషాయ వస్త్రాలు నుదుటిపై తిలకం, కాంతిమాల ధరించి మమతా కులకర్ణి కొత్తలుక్‌లో దర్శనమించారు. మహామండలేశ్వర్‌గా పట్టాభిషేక సమయంలో మమతా కులకర్ణి చాలాఎమోషనల్‌గా కనిపించారు. ఆమె మహాదేవుడు, వమాకాళి ఆజ్ఞమేరకు సన్యాసం స్వీకరించినట్లు తెలిపారు. ఇకపై ఆమెను శ్రీమాయి మమతానంద్‌గిరిగా కూడా పేరును ప్రకటించారు. కిన్నార్ అఖారాలో ఆచార్య మహామండలేశ్వర్ లక్ష్మీనారాయణ త్రిపాఠి సమక్షంలో మమతా కులకర్ణి సన్యాసినిగా దీక్ష తీసుకున్నారు. అయితే ఆమెను మహామండలేశ్వర్‌గా నియమించడంపై విమర్శలు వచ్చాయి. కిన్నార్ అఖారాలోమమతను చేర్చుకోవడంపై ట్రాన్స్‌జెండర్ జగద్గురు కిన్నార్ మహామండలేశ్వర్ హేమాంగి సఖి ప్రశ్నలు లేవనెత్తారు. మమతా కులకర్ణి గత వివాదాలతోపాటు మహామండలేశ్వర్‌గా నియమించడంపై ఆమె పట్టుబట్టారు. మమతా పబ్లిసిటీకోసమే ఇదంతాచేస్తున్నారన్నారు. ఆమె గతమంతా అందరికీ తెలుసునని, డ్రగ్స్ కేసులో జైలుకు వెళ్లివచ్చారని గుర్తుచేసారు. చాలాకాలం తర్వాత ఆమె భారత్‌కు రావడం మహాకుంభమేళాలో పాల్గొనడం సన్యాసిగా ఎందుకు మారిందో తెలియాలని సమగ్ర దర్యాప్తుచేయాలని హిమాంగి డిమాండ్ చేసారు. ఆమెకు మహామండలేశ్వర్ హోదా ఎలా ఇచ్చారని సనాతన ధర్మానికి ఏంచెప్పాలనుకుంటున్నారని హేమాంగి సఖి ప్రశ్నించారు. మమతా కులకర్ణిఇకి ఆ అర్హత లేదని ఆమెకు ఆ హోదా ఎందుకు వచ్చారని అనైతికచర్య అని ఆగ్రహం వ్యక్తంచేసారు. మమతా కులకర్ణి 90వ దశకంలో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది.



1991లో నాన్బరల్ తమిళసినిమాతో రంగప్రవేశంచేసింది. తర్వాత హిందీ, కన్నడ, తెలుగు, బెంగాలీ, మలయాళ సినిమాల్లోను నటించింది. 2016లో రూ.2వేల కోట్లడ్రగ్స్ కేసులో ఇరుక్కుంది. చాలాసంవత్స రాలపాటు గడిచిన కేసులో మమతా కులకర్ణికి గత ఏడాది ఆగస్టులో బాంబే హైకోర్టు ఊరట కల్పించింది. 2016లో కెన్యాలోని అంతర్జాతీయ డ్రగ్ రింగ్‌లో జరిగిన సమావేశానికి కులకర్ణి తన భాగస్వామి విక్కీగోస్వామి ఇతర సహనిందితులతో కలిసి హాజరయ్యారన్న ఆరోపణలున్నాయి. ఈకేసులో బాంబే హైకోర్టును ఆశ్రయించగా సుదీర్ఘ విచారణ తర్వాత కోర్టు క్లీన్‌చిట్ ఇచ్చింది.

# హమాస్ చెర నుంచి మరో నలుగురు బందీలు విడుదల

**జెరూసలేం, జనవరి 25:** గాజా కాల్పుల విరమణ ఒప్పందం ప్రకారం నలుగురు మహిళా బందీలను శనివారం హమాస్ విడుదల చేసింది. ఆ నలుగురి పేర్లు కరీనా అరీవ్, డానియెల్ గిల్‌బోవా, నామా లెవి, లిరిఅల్బాజ్. ఇందుకు ప్రతిగా 100కుపైగా పాలస్తీనియన్లను ఇజ్రాయెల్ విడిచిపెట్టనుంది. ప్రస్తుతం విడుదలైన వారు మహిళా సైనికులు. గాజా సరిహద్దుకు సమీపంలోని నహల్ ఓజ్ మిలిటరీ బేస్‌నుంచి వారిని 2023,అక్టోబరు7న హమాస్ బంధించి తీసు



కెళ్లింది. తాజాగా ఆ నలుగురుని మిలిటరీ యూనిఫామ్‌లో తీసుకొచ్చి, రెడ్‌క్రాస్‌కు అప్పగించగా వారిని ఇజ్రాయెల్‌కు తీసుకెళ్తున్న వాహనం గాజాను వీడిందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

# అమెరికా రక్షణశాఖ మంత్రిగా పీట్ హెగ్సెత్
## ధ్రువీకరించిన సెనెట్



**వాషింగ్టన్, జనవరి 25:** ఫాక్స్ న్యూస్ అధినేతల్లో ఒకరైన పీట్ హెగ్సెత్‌ను అమెరికా రక్షణ శాఖ మంత్రిగా యుఎస్ సెనెట్ ధ్రువీకరించింది. ఎంపిక కోసం జరిగిన ఓటింగ్‌లో అనుకూలంగా 50ఓట్లు రాగా, వ్యతిరేకంగా 50 ఓట్లు వచ్చాయి. ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ హెగ్సెత్‌కు టై బ్రేకింగ్ ఓటు వేయడంతో నాటకీయ పరిణామాల మధ్య ఆయన రక్షణశాఖ మంత్రిగా ఎంపికయ్యారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆయన అధికారం చేపట్టకముందే నవంబర్‌లోనే పీట్ హెగ్సెత్‌ను రక్షణ మంత్రిగా ఎన్నుకున్నారు. ఈ క్రమంలోనే హెగ్సెత్‌పై ఆయన తల్లి గతంలో చేసిన విమర్శలు ఇప్పుడు తెరపైకి వచ్చాయి. మహిళలతో తన కుమారుడి ప్రవర్తనపై ఆమె సంచలన ఆరోపణలు చేశారు. స్వలాభం కోసం స్త్రీలను చులకన భావంతో చూస్తూ వారిపై అవాస్తవాలు మాట్లాడే వ్యక్తి అని దుయ్యబట్టారు. పీట్ హెగ్సెత్ రెండో భార్య సమంతను చాలా హించేవాడని,అతడి ప్రవర్తతో తామంతా ఎంతో విసిగిపోయామని పేర్కొన్నారు. హెగ్సెత్ తనను లైంగికంగా వేధించాడని ఓ మహిళ ఆరోపణలు చేయడంతో ఆయన ఎన్నిక వివాదాస్పదమయింది. 2017 అక్టోబర్‌లో పీట్ హెగ్సెత్ తనను లైంగికంగా వేధించారని ఓ మహిళ ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. కాలిఫోర్నియాలోని ఓ హోటల్‌లో తన ఫోన్‌ను హెగ్సెత్ లాక్కున్నారని, తలుపులు మూసివేశారని, బయటకు వెళ్లనీయలేదని వివరించారు. తనపై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలను ఆయన ఖండించారు. ఇద్దరి మధ్య అంగీకారంతోనే కలిశామని, అక్కడ తప్పేమీ జరగలేదని వివరణ ఇచ్చారు. మరోవైపు ఆయన ఆర్థిక దుర్వినియోగం, మద్యపానంచేసి ఉద్యోగానికి రావడం వంటి ఆరోపణలు వచ్చాయి. ఆయన మాజీ కోడలు సైతం హెగ్సెత్‌పై పలు ఆరోపణలు చేశారు. తనను, తన అత్తగారిని ఆయన తరచూ అసభ్య పదజాలంతో దూషించేవారని రక్షణమంత్రి బాధ్యతలు చేపట్టే అర్హత హెగ్సెత్‌కు లేదని దుయ్యబట్టారు.

# రాణాతోపాటే మరికొందరు నిందితులపై భారత్ నజర్!



**న్యూఢిల్లీ, జనవరి 25:** ముంబయి ఉగ్రదాడుల సూత్రధారి తహావ్వుర్ హుస్సేన్‌రాణాను భారత్‌కు రప్పించేందుకు మార్గం సులువయింది. ఇదే క్రమంలో మరికొందరు ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారులు, ఆర్థిక నిందితులను కూడా భారత్‌కు రప్పించాల్సిన అవసరం ఎంతో ఉంది. అమెరికా సుప్రీంకోర్టు రాణా అప్పగింతను ఆమోదించిన క్రమంలో ఇటు బ్రిటన్, కెనడా, ఇతర దేశాల్లో తలదాచుకుంటున్న ఉద్దేశ్యపూర్వక నిందితులను భారత్‌కు రప్పించాల్సిన అవసరం కూడా ఎంతో ఉంది. అమెరికాతోపాటుమరికొన్ని దేశాలు ఆర్థికనేరగాళ్లకు స్వర్గధామాలుగా నిలిచాయి. రాణాతోపాటే భారత్‌కు ఇప్పటికీ అనేకమంది విదేశాల్లో తలదాచుకుంటున్న నేరగాళ్లను రప్పించేందుకు అన్ని రకాల మార్గాలను అనుసరిస్తోంది. భారత్‌చట్టాల్లోని లొసుగుల ఆధారంగా వారు పరారయి ఇతర దేశాల్లో తలదాచుకుంటున్నారు. మొత్తం నిందితుల్లో మూడోవంతు అమెరికాలోనే తలదాచుకుం టున్నారు. వీరిలో ఆరుగురు కీలక నిందితులున్నారు. పాకిస్తానీ కెనడా వ్యాపారి రాణా ముంబయి దాడులకు కీలక సూత్రధారి. నాటిదాడుల్లో 160 మందికిపైగా చనిపోయారు. 2008 దాడులపట్ల ఆయనకు పూర్తి సమాచారం ఉంది. 2009లో ఆయన్ను డెన్మార్క్‌లోని ఆయన ఫ్లాట్‌లోనే అరెస్టు చేసారు. లష్కరేతాయిబాకు మద్దతుగా ఉంటున్నారన్న ఆరోపణలపై శిక్ష కూడా పడింది. ఇక తాజాగా అమెరికా కోర్టు భారత్‌కు అప్పగించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఖలిస్తానీ ఉగ్రవాది అర్షదీప్‌సింగ్ గిల్ అలియాస్ అర్ష్‌దల్లా పైనా భారత్ నజర్ ఉంది. కెనడాలో ఆశ్రయం పొందుతున్నాడు. 50 హత్యకేసుల్లో నిందితుడు. హత్య, సొమ్ములకోసం దాడి దౌర్జన్యం వంటి కేసులున్నాయి. 2004లోనే ఆతడిని ఉగ్రవాదిగా ప్రకటించారు. ఐఎస్ఐ పాకిస్థానీ నిఘా సంస్థకు అత్యంత సన్నిహితంగా ఉంటూ వస్తున్నాడు.

గత అక్టోబరులో దల్లాను అరెస్టు చేసారు. అప్పటినుంచి భారత్ ఆతడిని తమ అధీనంలోకి తీసుకురావాలన్న పట్టుదలతో ఉంది. అన్మోల్ బిష్ణోయ్ ఈపేరు భారత్‌లోనే కాదు విదేశాల్లోకూడా మారుమోగుతోంది. లారెన్స్ బిష్ణోయ్ తమ్ముడు అయిన అన్మోల 'బిష్ణోయ్ మాఫియా గ్యాంగ్‌నే నడుపుతున్నాడు. జైలునుంచే కార్యకలాపాలు సాగిస్తున్నాడు. పంజాబీ గాయకుడు సిద్దూ మూసేవాలా, రాజకీయ నేత బాబా సిద్దికీ కేసుల్లో నిందితుడు. అమెరికాలో ఎలాంటి డాక్యుమెంట్లులేకుండా ఉన్నాడన్న అభియోగాలపై అరెస్టుచేసారు. ఇపుడు ఆకేసు ఆధారంగానే భారత్‌కు రప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అదేవిధంగా మద్యం వ్యాపారి కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ అధినేతగా నడిచిన విజయ్‌మాల్యా 9వేల కోట్ల రుణ ఎగవేత కేసు ఎదుర్కొంటున్నాడు. 2016లోనే భారత్ వదిలి లండన్‌కు పరారయ్యారు. 2019లో ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారుగా కేంద్రం ప్రకటించింది. సుదీర్ఘ న్యాయపోరాటం జరుగుతోంది. సిబిఐ కోర్టు మరో 180 కోట్ల రుణ బకాయిల ఎగవేతకేసులో మళ్లీకేసు నమోదు చేసింది. ఇక వజ్రాల వ్యాపారి నీరవ్‌మోడీ గురించి ప్రత్యేకించి చెప్పనవసరంలేదు.



# హర్యానాలో బిఎస్పీ నేత హత్య
## కారులో వెళ్తుండగా దారుణం

**చండీగఢ్, జనవరి 25:** కారులో వెళుతున్న బిఎస్పీ నేతపై కొందరు సాయుధులు కాల్పులు జరిపారు. తీవ్రంగా గాయపడిన ఆయనను ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించారు. దీంతో బిఎస్పీ నేత హత్యపై ఆ పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. హర్యానాలోని నరైన్‌గఢ్‌లో ఈ సంఘటన జరిగింది. హర్యానాలోని అంబాలాకు చెందిన బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి హర్బిలాస్‌సింగ్ రజ్జుమజ్రా శుక్రవారం రాత్రి తన స్నేహితులైన పునీత్, గుగల్‌తో కలిసి కారులో ప్రయాణించారు. కాగా, నరైన్‌గఢ్ ప్రాంతంలో సాయుధ వ్యక్తులు ఆ కారుపై కాల్పులు జరిపారు. ఈ సంఘటనలో హర్బిలాస్‌సంగ్ రజ్జుమజ్రా, ఆయన స్నేహితుడు పునీత్‌కు బుల్లెట్ గాయాలయ్యాయి. చండీగఢ్‌లోని పిజిఐఎంఇఆర్‌కు వారిని తరలించారు. చికిత్స పొందుతూ హర్బిలాస్‌సింగ్ అర్థరాత్రి వేళ మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. పునీత్‌కు ప్రాణాపాయం లేదని చెప్పారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో నరైన్‌గఢ్ నుంచి పోటీ చేసి ఓడిపోయిన రజ్జుమాజ్రా హత్యపై బిఎస్పీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. హంతకులను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని హర్యానా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కాగా, హర్బిలాస్‌సింగ్‌పై కాల్పులకు సంబంధించిన విడియోక్లిప్‌ను కాంగ్రెస్‌నేత రణ దీప్ సింగ్‌సుర్జేవాలా ఎక్స్‌లో పోస్టు చేశారు. హర్యానా సిఎం నయాబ్‌సింగ్‌సైనీని ఆయన విమర్శించారు. బిజెపి ఎక్కడ అధికారంలో ఉంటే అక్కడ నేరాలు ప్రబలుతాయని ఆరోపించారు.

# మహాయుతి ఎన్నికలు చట్టబద్ధం కానేకాదు: కాంగ్రెస్ నేతల ధ్వజం

**ముంబయి, జనవరి 25:** బిజెపి ఆధ్వర్యంలోని మహాయుతి ప్రభుత్వం మహారాష్ట్రలో సహేతు కంగా ఎన్నికయిన ప్రభుత్వం కాదని అనేకమంది ఓటర్లను తప్పించారని, ఓటర్ల జాబితాల్లో అనేక అవకతవకలకు పాల్పడి ఇతర పార్టీల ఓటరు పేర్లను తొలగించి గద్దెనెక్కారని కాంగ్రెస్ నాయ కులు ఆరోపించారు. గత ఏడాది నవంబరులో జరిగిన ఎన్నికలు ఎంతమాత్రం చట్టబద్ధంగా జరిగిన ఎన్నికలు కాదన్నారు. కాంగ్రెస్ డేటా అనలిటిక్స్ విభాగం ఛైర్‌పర్సన్ ప్రవీణ్ చక్రవర్తి మహారాష్ట్ర మాజీ సీఎం పృథ్వీరాజ్ చవాన్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం ప్రజా స్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం కానేకాద న్నారు. సహేతుకమైన ఎన్నికల ప్రక్రియ అను నసరించలేదని అన్నారు. శతాధికవర్ష పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ మాత్రమే భారతకు స్వాతంత్ర్యసముపార్జనకోసం పోరాటం చేసిందని అంతేకాకుండా భారత్‌కు రాజ్యాంగబద్ధమైన గణతంత్ర దేశంగా తీర్చిదిద్దింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. 48 లక్షల కొత్త ఓటర్లు జాబితాలోకి వచ్చారని, అదే 2019 ఎన్నికల్లో అయితే కేవలం 32 లక్షలమంది మాత్రమే చేరారని గుర్తుచేసారు. ఈ కొత్త ఓటర్లందరూ కేవలం ఒకే ఒక్క పార్టీకోసం చేరినవారని వారంతా కూడా మహాయుతి తరపున ఓటుహక్కు నమోదుచేసుకున్న వారన్నారు. ఇదొక మిష్టరీ అని ఎంతమాత్రం సరైన పద్ధతి కాదని చక్రవర్తి ఆరోపించారు.



# భారతీయులను కాపాడిన పాక్ అధికారికి పౌర పురస్కారం

**ఇస్లామాబాద్, జనవరి 25:** గత సంవత్సరం జరిగిన హజ్‌యాత్రలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా తీవ్ర ఇక్కట్లు కలగడంతో దాదాపు 1,300 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ప్రాణాలకు తెగించి ఎందరో యాత్రికులను కాపాడిన పాకిస్థాన్‌కు చెందిన అధికారి ఆసిఫ్ బషీర్‌కు ఆ దేశం మూడో అత్యున్నత పౌర పురస్కారం 'సితారే-ఇంతియాజ్' ప్రదానం చేసింది. పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ ఈ అవార్డును ఆయనకు బహూకరించారు. గతేడాది నిర్వహించిన హజ్ యాత్రకు ప్రపంచ దేశాల నుంచి ఎందరో యాత్రికులు హాజరయ్యారు. తీవ్రమైన ఎండలు, ఉక్కపోత, వడ గాలుల వల్ల వారిలో చాలామంది అనారోగ్యానికి గురయ్యారు. 1,300 మందికిపైగా మృతి చెందినట్లు సౌదీ అధికారిక వర్గాలు ప్రకటించాయి. ఆ సమయంలో ఆసిఫ్ బషీర్.. మీనాలో హజ్ అసిస్టెంట్‌గా విధుల్లో ఉన్నారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా అపస్మారక స్థితిలోకి వెళ్లిన పలువురు యాత్రికులకు ఆయన తన బృందంతో కలిసి ప్రథమ చికిత్స అందించారు. 17 మంది భారతీయులు సహా 26 మందిని ఆయనతోపాటు బృంద సభ్యులు భుజాలపై ఎత్తుకుని ఆస్పత్రికి తరలించి వారి ప్రాణాలను నిలిపారు. ఇందుకుగానూ పాకిస్థాన్ మూడో అత్యున్నత పౌర పురస్కారం అందుకున్నారు.


29వ వర్ధంతి
26 జనవరి 2025



డాక్టర్ బి.వి. రావు
~ 1935 - 1996 ~

"ప్రతిఫలాపేక్ష లేకుండా తన కర్తవ్యాన్ని నిర్వర్తించిన వాడు జననమరణచక్రం నుండి విముక్తుడై, అనుబంధనాలలో అతీతమైన ఉత్తమ స్థితిని పొందగలడు..."
భగవద్గీత. 2వ అధ్యాయము, 51వ శ్లోకము

లక్షలాది కోళ్ళ పెంపకందారుల కుటుంబాలలో ఆనందం నింపిన కర్మయోగికి ఆయన 29వ వర్ధంతి సందర్భంగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము మరియు ఆయన ఆశయాలకు పునరంకితమవుతున్నాము.

V H GROUP
వేంకటేశ్వర హేచరీస్ గ్రూప్
NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE (Non-Govt. Public Charitable Trust)

## తలసీమియా బాధితుల సహాయార్థం.. ఎన్టీఆర్ ట్రస్ట్ సంగీత విభావరి

**విజయవాడ జనవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి:** తలసీమియా బాధితులను ఆదుకునేందుకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 15న విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో ప్రముఖ సంగీత దర్శకుడు తమన్‌తో సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి భువనేశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ కుటుంబంతో వచ్చి తిలకించాలని , టికెట్ అమ్మకాల ద్వారా వచ్చిన డబ్బులతో తలసీమియా బాధితులకు రక్త మార్పిడితోపాటు మందుల కిట్లు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. ప్రముఖులు, సాధారణ ప్రేక్షకుల గ్యాలరీలు, ప్రజల రాకపోకలు సాగించే మార్గాలపై సీపీ రాజశేఖరబాబు ఆమెకు వివరించారు. అనంతరం విలేకరులతో భువనేశ్వరి మాట్లాడారు. తలసీమియాతో చాలామంది చిన్నారుల బ్లడ్ బ్యాంకుకు వస్తున్నారు. వారికి ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా వైద్యసేవలు అందిస్తున్నాం. మేం ఐదు కేంద్రాలు ఏర్పాటు చేస్తుండగా, ఒక్కో కేంద్రానికి సుమారు రూ.60 లక్షల వరకు ఖర్చవుతోంది. రక్తం, మందుల కిట్లకు చాలా సొమ్ము అవసరం, అందుకే సంగీత విభావరి ద్వారా సమకూరుస్తాం. ప్రభుత్వ తోడ్పాటు లేకపోయినా ఎన్టీఆర్ ట్రస్ట్ సభ్యుల సహకారంతో సేవలు కొనసాగిస్తామని ఆమె వివరించారు.

## విజయవాడలో 28న ఒబిసి సమావేశం



కులసంఘాల సమావేశం పోస్టర్ ప్రదర్శిస్తున్న దృశ్యం

**విజయవాడ, జనవరి 25, ప్రభాతవార్త :** ఒబిసి డిమాండ్ల సాధనకోసం ఈనెల 28న నిర్వహించే అన్ని కులాల సంఘాల నిర్వహిస్తున్న సమావేశం జయప్రదం చేయాలని బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా ఎన్ మారేష్ పిలుపు ఎనిచ్చారు. శనివారం ఆయన రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత ను కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒబిసిల డిమాండ్లన్ని న్యాయమైనవి ఖచ్చితంగా బిసి డిమాండ్ల సాదనకు తన వంతు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. బిసిలను ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా మారేష్ మాట్లాడుతూ ఓబిసి డిమాండ్లపై విజయవాడలో జరిగే సమావేశంలో చర్చించి ఏకవాక్య తీర్మానంగా ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. కేంద్రంలో కీలకంగా వున్న కూటమి ప్రభుత్వం ఓబిసి డిమాండ్లపై కేంద్రంతో మాట్లాడి పార్లమెంటులో బిల్లుకు సహకరించాలన్నారు. 80పైగా బిసి కుల సంఘాలతో జరిగే ఈ సమావేశానికిబిజెపి ఎంపి ఆర్ కృష్ణయ , పలువురు బిసి మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరవుతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతో కేంద్రప్రభుత్వం ద్వారా ఓబిసిలకు జాతీయస్థాయి న్యాయం సాధించుకుందామని, చట్టసభల్లో బిసిలకు 50శాతం సీట్లు, ఉద్యోగాల్లో ప్రమోషన్లు కలి ్పంచాలని, 56శాతంకు బిసిల రిజర్వేషన్లు పెంచాలని, ఈ మేరకు రాజ్యాంగ సవరణ చేయాలన్నారు బిసిలకు అట్రాసిటి యాక్ట్ పెట్టాలని, ప్రవైటు రంగంలో ఉద్యోగాలకు, హైకోర్టు జడ్జిల నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బిసిలకు రిజర్వేషన్లుండాలన్నారు. బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, తదితర డిమాండ్ల సాధనకు జరిగే ఈ సమావేశంలో ప్రతి బిసి కుల సంఘం నుండి ప్రతినిథులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## రైల్వే జోన్‌కు రూ.14,991కోట్ల ఆదాయం

### - అభివృద్ధి పథంలో రైల్వే జోన్ - జిఎం జైన్ గణతంత్ర దినోత్సవ సందేశం



దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్

**గుంతకల్లు రైల్వే, జనవరి 25,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్‌కు ప్రస్తుత 2024-25ఆర్థిక సంవత్సరంలో రూ.14,991కోట్ల స్థుల ఆదాయాన్ని అర్జించిందని జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ వెల్లడించారు. భారత 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన రైల్వే సిబ్బందికి పంపిన సందేశంలో తమ జోన్ అధికార యంత్రాంగం, కార్మికుల సమన్వయం,సమిష్టి కృషి ఫలితంగా అద్వితీయమైన పనితీరును కనబరిచి అభివృద్ధి పథంలో పురోగమిస్తోందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్ ఆఖరు వరకు 197మిలియన్ల ప్రయాణికులను వారి వారి గమ్య స్థానాలకు చేరవేయడం ద్వారా రూ.4,268 కోట్లు,102.8మిలియన్ టన్నుల సరుకు రవాణా చేయడం ద్వారా రూ.10,011కోట్లతో పాటు ఇతర ఎర్నింగ్స్‌లతో కలిపి మొత్తం రూ.14,991 కోట్ల స్థుల ఆదాయాన్ని దక్షిణ మధ్య రైల్వే అర్జించిందని తెలిపారు. అలాగే 16కి.మీ నూతన రైలు మార్గాలతో పాటు,31కి.మీల డబ్లింగ్, 107కి.మీ త్రిప్లింగ్,తాజాగా అక్కన్న పేట-మెదక్‌ల మధ్య మరో 17కి.మీ విద్యుత్ రైలు మార్గాలను రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానం చేసామన్నారు. డీజిల్ ఇంజన్‌లతో తిరిగే 91రైళ్లకు విద్యుత్ రైలింజన్లతో నడుపుతున్నామన్నారు. 16రైళ్లకు లోకో హెడ్ ఆన్ జనరేషన్ సాంకేతికతను తీసుకోరావడం ద్వారా రూ.250 కోట్లను ఆదా చేసామన్నారు. రాయలసీమలోని గుత్తి-ధర్మవరం సెక్షన్‌లో 92కి.మీల రైలు మార్గంలో గంటకు 130కి.మీల వేగంతో రైలు సర్వీసులను నడిపేందుకు అనుమతించామన్నారు. పండుగల సమయంలో వివిధ రైలు సర్వీసులకు 8వేల అదనపు బోగీలను ఏర్పాటు చేశామని,655 ప్రత్యేక రైలు సర్వీసులను నడిపామన్నారు. అమృత భారత స్టేషన్ పథకంలో 119రైల్వే స్టేషన్లలో పునరాభివృద్ధి పనులు చేపట్టామన్నారు. జోన్ పరిధిలోని వివిధ రైల్వే స్టేషన్‌లలో ఇప్పటివరకు 187లిఫ్టులతో పాటు 85 ఎస్కలేటర్‌లను ఏర్పాటు చేయగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 26లిఫ్టులు,11ఎస్కలేటర్‌లను అందుబాటులో తెచ్చామన్నారు.

## పట్టణ ప్రణాళికాసంఘ డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ




పట్టణ ప్రణాళికా సంఘ డైరీ,క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 25,ప్రభాతవార్త** పట్టణ ప్రణాళికా సంఘ డైరీ,క్యాలెండర్‌ను రాష్ట్ర పట్టణ,గ్రామీణ,ప్రణాళికా శాఖ డైరెక్టర్ ఆర్‌జె విద్యుల్లత ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ పట్టణ ప్రణాళికా విభాగం పని తీరులో కొత్తగా వస్తున్న మార్పులక నుగు ణంగా ప్రణాళికా సిబ్బంది మార్పును స్వీకరించి,ప్రణాళికా విభాగం గౌరవాన్ని మరింత పెంచేలా కృషి చేయాలని పేర్కొన్నారు. గత 35 సంవత్సరాలుగా కొత్త విషయాలను అందించేలా ప్రచురితమవుతున్న క్యాలెండర్,డైరీ పట్ల ఆమె ప్రశంసలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు డైరెక్టర్ బి.శ్రీనివాసులు, జోనల్ అధ్యక్షులు వసీం బేగ్,డిప్యూటీ డైరెక్టర్‌లు కెవి రంగరాజు,ె స.హరిదాసు, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రణాళికా ఉద్యోగస్థుల సంఘాధ్యక్షులు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు అబ్దుల్ సత్తార్, శ్రీనివాసులు, జనరల్ సెక్రటరీ పి.మోహన్‌బాబు, ఇతర సభ్యు లు, డిటీసిపీ కార్యాలయ సిబ్బంది,వివిధ పుర పాలక సంఘాల టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన పి.వెంకటప్పయ్య పేర పుస్తకావిష్కరణ

**శ్రీకాళహస్తి,జనవరి 25 ప్రభాతవార్త** నాడు స్వాతంత్రోద్యమంలో పారాడారు. ఎన్నో సార్లు జైలుకు వెళ్ళారు. కార్మికుల తరఫున పోరాటాలు చేసారు. పెట్టుబడి దారులతో కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటం సాగించారు.కౌన్సిలం1925గా తన వార్డు ప్రజల కష్టాలను అధికారుల దృష్టికి తెచ్చారు. ఆయన జీవితం గురించి వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో చరిత్రశాఖలో అకడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ దీన్‌దయాళ్ ఓ ప్రత్యేక పుస్తకాన్ని రచించారు. ఆవిష్కరించనున్నారు.అయితే దేశం కోసం పోరాటాలు సాగించిన సామాజిక కార్యకర్త కుటుంబం నేడు కనీసం నిలువ నీడ లేక తల్లడిల్లుతున్నారు. శ్రీకాళహస్తిలో ముందు తరానికి చెందిన నాయకుడు పసుసులేటి వెంకటప్పయ్య.శ్రీకాళహస్తికి చెందిన పి.రాధాకృష్ణ,కమలమ్మ దంపతులకు 1925 జనవరిలో పసుపులేటి వెంకటప్పయ్య జన్మించారు.ఎస్ఎస్ఎల్‌సి వరకు శ్రీకాళహస్తిలో చదివిన ఆయన చిన్నతనంలోనే కమ్యూనిస్టు భావాలను జీర్ణించుకొని జాతీయోద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు.

## లోకోపైలట్ అప్రమత్తతతో వందే భారత్‌కు తప్పిన ప్రమాదం

**గుంతకల్లు రైల్వే,జనవరి 25,ప్రభాతవార్త** రైల్వే లోకో పైలట్ సమయస్ఫూర్తి, అప్రమత్తతతో వ్యవహరించడంతో వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌తో పాటు ఓ భారీ లోడ్‌తో వెళ్తున్న లారీ,ఆర్‌టిసి బస్సులకు రైల్వే లెవెల్ క్రాసింగ్ ఘోర ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే..పట్టణ శివారులోని హౌసింగ్ బోర్డు కాలనీ వద్ద గల ఇంజనీరింగ్ విభాగానికి చెందిన(బళ్లారి) మానవ సహిత లెవెల్ గేట్ నెంబర్ 156వద్ద బెంగళూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంపై యాంత్రిక లోపంతో ఓ భారీ లారీ,అనంతపురం జిల్లా ఉరవకొండ డిపోకు చెందిన ఉరవకొండ నుంచి గుంతకల్లు వస్తున్న పల్లెవెలుగు బస్సు నిలిచిపోయాయి. ఇదే సమయంలో బెంగళూరు నుంచి కాలబురగి వెళ్తున్న నెంబర్ 22232వందే భారత్ ఎక్స్‌ప్రెస్ గుంతకల్లు వైపు వస్తుంది. రైలు వస్తున్న విషయం తెలుసుకున్న బస్సులో ఉన్న ప్రయాణికులు భయాందోళనలతో బస్సు దిగి పరుగులు తీశారు. లెవెల్ క్రాసింగ్ వద్ద లారీ,బస్సులను గమనించిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ లోకో పైలట్‌లు సమయస్ఫూర్తితో చాకచక్యంగా వ్యవహరించి వెంటనే రైలును ఆపివేయడంతో లెవెల్ క్రాసింగ్ గేటు ఘోర ప్రమాదం తప్పింది.

## వైఎస్సార్సీ నేత విజయసాయిరెడ్డి రాజీనామా చేయడం చిన్న విషయం కాదు

### - పిసిసి అధ్యక్షురాలు షర్మిల




**విజయవాడ,జనవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీ నేత విజయసాయిరెడ్డి రాజీనామాపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. విజయసాయిరెడ్డి పార్టీని వీడటం చిన్న విషయం కాదన్నారు. విజయసాయి రెడ్డి జగన్‌కు అత్యంత సన్నిహితుడన్నారు. జగన్ ఏ పని ఆదేశిస్తే.. ఆ పని చేయడం.. ఎవరిని తిట్టమంటే వాళ్ళను తిట్టడం సాయి రెడ్డి పని అన్నారు.రాజకీయంగా కాదు.. వ్యక్తిగతంగా కూడా నా బిడ్డల విషయంలో అబద్ధాలు చెప్పిన వ్యక్తి విజయసాయి రెడ్డి అని అన్నారు. విజయసాయి వంటి నాయకులే జగన్‌ను వదిలేస్తున్నారంటే.. పరిస్థితిని అర్థం చేసుకోవచ్చని చెప్పారు. నాయకుడిగా జగన్ ఓడిపోయారని అన్నారు. విశ్వసనీయతను కోల్పోయిన నాయకుడు జగన్ అని అన్నారు. విజయసాయిరెడ్డి గతంలో ఎన్నో అబద్ధాలు చెప్పారు. ఇప్పటికైనా అసలు నిజాలేంటో ఆయన బయటపెట్టాలని డిమాండ్ చేశారు. జగన్ వ్యవహారసరళి,అతని దుర్మార్గాలను ప్రజలు గమనించాలన్నారు.

## నేడు 76వ గణతంత్ర దినోత్సవాలు




**తొట్టంబేడు, జనవరి 25 ప్రభాతవార్త** భారతదేశంలో గణతంత్ర్య దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం జనవరి 26న భారత గణతంత్ర్య దినోత్సవంగా జరుపుతారు. 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి బందులు భారత రాజ్యాంగం దేశపరిపాలనను మార్చడాన్ని గణతంత్ర్య దినోత్సవం అంటారు. రాజ్యాంగ సభలో 1949 నవంబరు 26న రాజ్యాంగం ఆమోదం పొందగా భారతదేశం స్వతంత్ర్య గణతంత్ర్యంగా ఆవిర్భవించేందుకు 1950 జనవరి 26లో ప్రజాతంత్ర్య పరిపాలన పద్దతితో పాటుగా అమలులోకి తీసుకురావాలని నిర్ణయించారు. జనవరి 26నే ఇందుకు ఎందుకు ఎంచుకోవడానికి చారిత్రకమైన కారణం ఉంది. 1930లో భారత జాతీయ కాంగ్రెస్ పూర్ణ స్వరాజ్‌ని ఆరోజే ప్రకటించుకుంది. అందుకు సంపూర్ణ స్వరాజ ్యమైన రాజ్యాంగం అమలు ఈ రోజున చేయాలని నిర్ణయించారు. దేశానికి సంబందించిన జాతీయ సెలవు దినాల్లో ఈరోజు కూడా ఒకటి. 1950 జవవరి 26న భారతదేశానికి రాసుకున్న రాజ్యాంగం అమలులోకి వచ్చింది. దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి గెలుపొందిను రాజనీతివేత్తలు, రాజకీయనేతలు, వివిధ రంగాల నుంచి నామినేట్ చేసిన నిపుణులు కలసి భారత రాజ్యాంగాన్ని చర్చలు, నిర్ణయాల ద్వారా రాశారు. 1946 నుంచి 1949 వరకు ఈ బృందం భారత పార్లమెంటు హాలులో సమావేశమై చర్చలు చేపట్టారు. జనవరి 26ను గణతంత్ర్య దినోత్సవంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఆరోజును స్వాతంత్ర్య దినోత్సవంగా వ్యవహరించారు. అయితే దేశ స్వాతంత్ర్య దినోత్సవంరోజున బ్రిటీషర్లు స్వయంగా నిర్ణయించడంతో నెహ్రు తదితర జాతీయోద్యమనేతలు జనవరి 26న దేశ గణతంత్ర్య దినోత్సవంగా చేశారు.

సంపూర్ణ స్వరాజ్యంః- భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చింది. దేశానికి రాజ్యాంగం తయారుచేయడానికి రాజ్యాంగ పరిషత్ ఏర్పడింది.



## తెలుగు ప్రజలు సంస్కృతి, సంప్రదాయాలు మరవద్దు

### - సిఎం చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి

**కుప్పం, జనవరి 25 ప్రభాతవార్త** తెలుగు ప్రజలు ఎక్కడున్నా మన సంస్కృతి, సంప్రదాయాలను మరువరాదని సిఎం చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. శనివారం కర్ణాటక రాజధాని బెంగళూరు నగరంలో బెంగళూరు టిడిపి ఫోరం అధ్వర ్యంలో సంక్రాంతి సంబరాలను ఘన ంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారా భువనేశ్వరి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. పెద్దలనుంచి వారసత్వంగా వచ్చిన సంప్రదాయాలను పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. పండగలు అంటే పేదలు, మధ్య తరగతి అనే తేడాలు ఉండవని కుటుంబసభ్యులు, స్నేహితులు కలసి ఆనందంగా జరుపుకునేవన్నారు. పండగలసమయంలో కుటుంబాలతో గడపాలని సూచించారు. తాము కూడా తమ కుటుంబీ కులతో సంక్రాంతి పండగను నారావారిపల్లిలో జరుపుకుంటామని గుర్తు చేశారు. తెలుగుజాతి అంటే పౌరుష ం, ఆత్మగౌరవం ఎక్కువ ఉన్నవారని పేర్కొన్నారు. సిఎం చంద్రబాబునాయుడు ప్రజల కోసం పనిచేసే వ్యక్తి అన్నారు. చంద్రబాబుతోనే ఐటి పరిశ్రమ వేళ్లానుకుందన్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని మరలా అభివృద్ధి వైపు నడిపిస్తున్నారన్నారు. తాను 2023లో నిజ ం గెలవాలి యాత్ర చేపట్టినపుడు తనకు ధైర్యంగా ముందుండి నడిపించింది తెలుగుదేశం కార్యకర్తలేనన్నారు. కార్యకర్తలకు తాము రుణపడి ఉంటామని కార్యకర్తలను తమ కుటుంబం మరువదని పేర్కొన్నారు. కార్యకర్తలు పార్టీ కోసం ప్రాణాలు, జీవితాలు పణంగా పెట్టి పనిచేశారన్నారు. ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ బెంగళూరు టిడిపి ఫోరంచే పదేళ్లుగా సంక్రాంతి సంబరాలు జరపడం ఆనందంగా ఉందన్నారు. టిడిపి ఫోరంకు తాను, ఎమ్మెల్సీ రా ంగోపాల్‌రెడ్డిలు రుణపడి ఉన్నామన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తమకు ఎంతో సహకరించారన్నారు. సిఎం చంద్రబాబు నాయు డుకు అందరూ అండగా నిలవాలని కోరారు. వైఎస్సార్సీ పాలనలో యువనేత, మంత్రి నారా లోకేష్ పద్మవ్యూహాన్ని తన పాదయాత్ర ద్వారా ఛేదించిన నవయుగ అభిమన్యుడు అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్న నారా భువనమ్మ తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకునేందుకు ఫిబ్రవరి నెలలో నిర్వహిస్తున్న ఫండ్ రైజింగ్ కార్యక్రమానికి అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు, టిడిపి నేత సురేష్‌బాబు, టిడిపి ఫోరం నేతలు రావి మోహన్ చౌదరి, మహిళా నేతలు పాల్గొన్నారు.

## అనంతపురంలో జరిగే గణతంత్ర వేడుకలు రాష్ట్రంలోనే ప్రత్యేకం!

### - వినూత్న ప్రక్రియకు శ్రీకారం చుట్టిన కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, జనవరి 25, (ప్రభాతవార్త బ్యూరో)** అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదివారం జరిగే గణతంత్ర వేడుకల్లో రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టు బోతున్నారు.. రాష్ట్రంలో 26 జిల్లాల్లో ఎక్కడ లేని విధంగా అనంతపురం జిల్లాలో గణతంత్ర వేడుకల్లో పాల్గొని జిల్లా అధికారులు ప్రత్యేక వస్త్రధారణతో వేడుకలకు హాజరుకావాలని ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. ఇందులో భాగంగా వివిధ శాఖలకు చెందిన పురుష జిల్లా అధికారులు తెల్ల అంగీ, అంగీ పై కోటు, నల్ల ప్యాంటు , వివిధ శాఖ చెందిన మహిళా జిల్లా అధికారులు ఒకే కలర్ చీరను కట్టుకొని వేడుకలకు హాజరుకావాలని జిల్లా అధికారులు ఆదేశాలు ఇచ్చినట్లు తెలియ వచ్చింది. మహిళా అధికారులు వంగ పూత కలర్ చీరను ధరించినట్లు తెలిసింది. గణతంత్ర వేడుకల్లో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు ప్రత్యేక డ్రెస్ కోడ్ లో హాజరుకావాలని జిల్లా అధికారుల ఆదేశించడం చర్చి అంశంగా మారింది.. రాష్ట్రంలో గణతంత్ర వేడుకలను ఇక్కడ చక్కగా నిర్వహించి ప్రత్యేకత చాటాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ భావిస్తున్నారు. గణతంత్ర వేడుకలను ఒక పండగ లా జరుపుకునేందుకు జిల్లా అధికారి యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది.. స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో గణతంత్ర వేడుకలను పగడ్బందీగా నిర్వహించేందుకు గత వారం రోజుల నుంచి ప్రత్యేక కసరత్తు జరుగుతుంది.

**- అధికారులకు ప్రత్యేక వస్త్రధారణ**

**- పురుష అధికారులకు తెల్లంగి, నలుపు ప్యాంటు**

**- మహిళాధికారులకు వంగపూత రంగుచీర**

**- జిల్లాలో ప్రత్యేక అవార్డులకు శ్రీకారం**

సాధారణంగా గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై వివిధ ప్రభుత్వ శాఖల్లో మంచి పనితీరు సాధించిన సిబ్బందికి, అధికారులకు ప్రశంసా పత్రాలు ఇచ్చి గౌరవించడం అనవాయితీ. అందులో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖల పనితీరు పై శకటాలు కూడా ప్రదర్శిస్తారు. విద్యార్థులచే సంస్క ృతి కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు. ఇది ఎప్పుడూ మామూలుగా జరిగేదే. ఇక్కడ ప్రత్యేకంగా ఏమంటే వివిధ రంగాల్లో ప్రావీణ్యత సాధించిన వారికి కూడా ఒక్కొక్క రంగంలో ఇద్దరు చొప్పున అవార్డుల ఇవ్వాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ నిర్ణయం తీసుకోవడం విశేషం. అందులో భాగంగా దరఖాస్తు చేసుకోవాలని పత్రికాముఖంగా కోరారు. కళ (సంగీతం, పెయింటింగ్, శిల్పం, ఫోటోగ్రఫీ, సినిమా, థియేటర్ మొదలైనవి).. సామాజిక పని (సామాజిక సేవ, ధార్మిక సేవ, కమ్యూనిటీ ప్రాజెక్టలలో సహకారం మొ,ప్రజా వ్యవహారాలు (చట్టం, ప్రజా జీవితం, రాజకీయాలు మొదలైనవి),. సైన్స్ ఇంజనీరింగ్ (స్పేస్ ఇంజనీరింగ్, న్యూక్లియర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, సైన్స్ దాని అనుబంధ సబ్జెక్టులలో పరిశోధన అభివృద్ధి మొదలైనవి), వాణిజ్యం పరిశ్రమ (బ్యాంకింగ్, ఆర్థిక కార్యకలాపాలు నిర్వహణ, పర్యాటకం, వ్యాపారం మొదలైన వాటితో సహా)., మెడిసిన్ (వైద్య పరిశోధన, ఆయుర్వేదం, హోమియోపతి, సిద్ధ, అల్లోపతి, నేచురోపతి మొదలైన వాటిలో ప్రత్యేకత/ప్రత్యేకతను కలిగిన వారు).,. సాహిత్యం విద్య (జర్నలిజం, టీచింగ్, బుక్ కంపోజింగ్, సాహిత్యం, కవితలు, విద్యను ప్రోత్సహించడం, అక్షరాస్యతను ప్రోత్సహించడం, విద్యా సంస్కరణలు మొదలైనవి). ,, సివిల్ సర్వీస్ (ప్రభుత్వ సేవకులచే పరిపాలనలో ప్రత్యేకత/శ్రేష్ఠత మొదలైనవి)., క్రీడలు (జనాదరణ పొందిన క్రీడలు, అథ్లెటిక్స్, సాహసం, పర్వతారోహణ, క్రీడల ప్రచారం, యోగా మొదలైనవి).,. ఇతర (పైన కవర్ చేయని ఫీల్డ్‌లు మరియు భారతీయ సంస్క ృతి ప్రచారం, మానవ హక్కుల పరిరక్షణ, వన్యప్రాణుల రక్షణ/పరిరక్షణ మొదలైనవి.

## అర్హుల జాబితాలను క్షణ్ణంగా పరిశీలించాలి

### రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల పథకాలపై ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సమీక్ష



**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను రాష్ట్రంలోని ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి అర్హులైన వారందరికీ అందించాలని నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ పథకాలను ప్రారంభిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లతో సి.ఎస్ శాంతి కుమారి సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సి.ఎం కార్యాలయ కార్యదర్శులు శేషా ద్రి, చంద్రశేఖర్ రెడ్డి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్‌మిట్టల్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, గృహనిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధప్రకాష్, పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఆ గ్రామంలో ఈ నాలుగు పథకాలను అర్హులైన లబ్దిదారులందరికీ అందించాలని స్పష్టం చేశారు. ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఈ పథకాల పండుగను ప్రారంభించాలని తెలిపారు. నాలుగు పథకాలకు గాను రేషన్ కార్డులకు సంబంధించి తహసీల్దార్ నేతృత్వంలో ప్రత్యేక టీమ్, ఇందిరమ్మ ఇండ్లకు గాని ఎండిఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి, డిప్యూటీ తహశీల్దార్ లేదా రెవెన్యూ ఇన్స్పెక్టర్ టీమ్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఉపాధి హామీ పథకం ఏపిఓ టీమ్‌లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోవాలని సి.ఎస్ సూచించారు. పథకాల ప్రారంభోత్సవ ఏర్పాట్లు శనివారం సాయంత్రం నుండే మొదలు పెట్టుకోవాలని సూచించారు. ఈ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండగ వాతావరణంలో నిర్వహించాలని, ఈ సభకు లబ్దిదారులందరూ హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి పథకానికి సంబంధించి లబ్ధిదారుల జాబితాను ఈ గ్రామసభలో ప్రముఖంగా ప్రదర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రారంభించే ప్రతి గ్రామానికి మండల స్పెషల్ అధికారి ఇంఛార్జిగా నియమించాలన్నారు. జిల్లా కలెక్టర్లు అర్హుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు.

## పెళ్లి చేసుకోవాలన్నందుకే శివనీల హత్య

### షాద్‌నగర్ ఏసిపి రంగస్వామి

### మహిళ హత్య కేసును ఛేదించిన పోలీసులు

### కన్హా శాంతివనంలో వార్డెన్‌గా పనిచేస్తున్నాడు

### రెండు హత్యలు, హత్యాయత్నం కేసుల్లో దేవదాసు నిందితుడు




**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 25:** సంగమేశ్వర లాడ్జిలో మహిళను దారుణంగా హత్య చేసిన నిందితుడిని రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. మహిళ హత్య కేసు మిస్టరీని ఛేదించారు. షాద్‌నగర్ డివిజన్ ఎసిపి రంగస్వామి శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పట్టణ సీఐ విజయ్‌కుమార్, ఎస్ఐలు సుశీల, బలరాం తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడారు. నందిగామ మండలం పిట్టలగూడకు చెందిన మహిళా కూలీ శివనీల (35) చేగూరులోని కన్హా శాంతివనంలో స్వీపర్‌గా పనిచేస్తున్నది. అదే ఆశ్రమంలో ప్రైవేటు వార్డెన్‌గా ఇంటర్ కాలేజీలో పని చేస్తున్న కర్నూలు జిల్లా, గోనెగొండ్ల మండలం బండమీది అగ్రహారం గ్రామానికి చెందిన దేవదాసు మృతురాలిలో సహజీవనం చేస్తున్నాడు. నింది తుడు బీఏ డిగ్రీ, డిప్లొమా ఈసీఈ చదివి 2012లో ఇంద్రసుహాసినిని వివాహం చేసుకు న్నాడు. అతనికి ఇద్దరు కూతుళ్లు. అయితే మనస్పర్ధలతో భర్త వదిలేసి పుట్టింటికి వెళ్లింది. భార్య వెళ్లిపోయాక కాంట్రాక్టు బేసిక్‌పై జూనియర్ లైన్‌మెన్‌గా ఆంధ్రప్రదేశ్‌లో ఎ ని చేశాడు. నిందితుడి నేర చరితను పరిశీలిస్తే.. బైలుప్పలకు చెందిన మ హిళ లక్ష్మిని పరిచయం చేసుకొని సహజీవనం చేశాడు. ఆ తర్వాత ఆమెపై అనుమా నంతో మోటార్‌సైకిల్‌పై తీసుకెళ్లి గొంతు నులిమి హత్య చేశాడు. శవాన్ని పెట్రోల్ పోసి తగలబెట్టాడని ఏసీపీ రంగస్వామి వివరిం చారు. అలాగే మరో కేసులో కర్నూలు జిల్లా కేంద్రంలో 2023 డిసెంబర్‌లో సిల్వర్ జూబ్లీ కాలేజీ వద్ద టిఫిన్ సెంటర్‌లో ఉండే మరో మహిళ లక్ష్మితో వివాహేతర బంధం పెట్టుకున్నాడు. ఆమె భర్త రమేశ్ వారిని కలవనీయకపోవడంతో 2024లో నిందితుడు వాళ్ల ఇంటికి వెళ్లి రమేష్‌పై హత్య ప్రయత్నం చేశాడు. ఈ కేసుల్లో త్రీటౌన్ కర్నూల్ పోలీస్ స్టేషన్‌లో పోలీసులు రౌడీ షీటర్ ఓపెన్ చేశారని ఏసీపీ తెలిపారు. ఆ తర్వాత అక్కడి నుంచి తన మకాం మార్చి రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని నందిగామకు వచ్చాడు. కన్హా శాంతివనంలోని కేసీసీ కాలేజీలో వార్డెన్‌గా పనిచేస్తూ హౌస్‌కీపింగ్ చేస్తున్న మృతురాలు పిట్టల శివనీలతో పరిచయం పెంచుకోగా ఆమె నిందితుడి మాటలు నమ్మి మోస పోయింది. పెళ్లి చేసుకుంటానని ఆమెను నమ్మించి మోసం చేశాడు. ఈ నెల 20న ఉదయం షాద్ నగర్‌కు పిలిచి స్థానిక సంగమేశ్వర లాడ్జిలో 202 రూమ్ బుక్ చేసుకొని ఆమెను చీర కొంగుతో ముడివేసి ఊపిరి ఆడకుండా చేసి చంపేశాడని ఏసీపీ తెలిపారు.

ఆమె శరీరంపై గల బంగారం, వెండి వస్తువులను దొంగిలించి బైక్‌పై పారి పోయా డు. వీటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసు దర్యాప్తును కమిషనర్ ఆఫ్ పోలీస్ అవినాష్ మహంతి ఆదేశాలతో శంషాబాద్ డీసీపీ రాజేష్, అడిషనల్ డీసీపీ రామ్‌కుమార్, స్థానిక ఏసీపీ రంగస్వామి పర్యవేక్షణలో పట్టణ సీఐ విజయ్‌కుమార్, ఎస్ఐలు బల రాం, సిబ్బంది జాకీర్, కరుణాకర్, నరేందర్, రాజేష్, సాయిచంద్ర, రఫీ, రాఘవేందర్ సహకారంతో నిందితుడిని పట్టుకున్నట్లు తెలిపారు.

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 26 - జనవరి - 2025






## భారతదేశ ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కు: కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

**కోనసీమ బ్యూరో, జనవరి 25 ( ప్రభాతవార్త ):**

భారతదేశ ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కు అని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక భట్లపాలెం బివిసి ఇంజనీరింగ్ కళాశాలలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం(ఎన్ వి డి) ఘనంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యం పరిడవిల్లా లంటే అర్హులైన వారంద రూ ఓటు హక్కును విని యో గించు కోవాలన్నారు.తల రాతలు మార్చే శక్తి ఓటు హక్కుకు ఉంద న్నారు ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే ప్రతి వ్యక్తి ఎలాంటి బేద భావాలు లేకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవా లన్నారు. దేశ భవిష్యత్తును నిర్ణయించేది ఓటరు లేనన్నారు ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియ జేసేందుకు పౌరుల బాధ్య తలను గుర్తు చేసి స్ఫూర్తిని నింపేందుకు ఏటా జనవరి 25న ఎన్విడి నిర్వహించు కోవడం జరుగుతుందన్నారు ఓటు హక్కు ప్రజాస్వామ్య వ్యవస్థలకైనా ప్రజలకు విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా ఎన్నికల సంఘం ప్రత్యేక కార్యక్ర మాలను అమలు చేస్తోందన్నారు. ప్రజాస్వామ్యానికి ప్రధాన రక్షణ ఎన్నికల సంఘం అని, ప్రజాస్వామ్యాన్ని బలపరచడానికి ఓటరు లందరూ స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచానికి చాటాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియలో పౌరుల భాగ స్వామ్యాన్ని పెంచే చర్యలల్లో భాగంగా ఎన్నికల సంఘం ఆవిర్భావ దినోత్స వమైన జనవరి 25న ప్రతి ఏటా జాతీయ ఓటర్ల దినో త్సవం (ఎన్విడి) జరుపు కోవడం ఆన వాయితీగా జరుగుతోందన్నారు. భారత దేశ ప్రజా స్వామ్య విశిష్టతను పెంచాలనే ఉద్దేశ్యంతో ప్రతి ఏటా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సార్వత్రిక వయోజన ఓటు హక్కుకు పూర్తి వాస్తవ రూపం కల్పించాలని, తద్వారా భారతదేశ ప్రజాస్వామ్య విశిష్టతను పెంచాలన్నారు. అలాగే ఎన్నికల ప్రక్రియలో పాల్గోనే తమ ప్రాథమిక భాధ్యతను గుర్తించేందు కు ఒక జ్ఞాపికగా ఉపయో గప డుతుందన్నారు. ప్రపంచ దేశాలకే మన ప్రజాస్వామ్య వ్యవస్థ ఆదర్శంగా నిలిచిందని, ప్రతి ఒక్కరు యూనివర్శ ల్గా 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కును పొందాలని, అదేవిధంగా అప్ప టినుండి భాత్యతగల పౌరులుగా హక్కులు సంక్రమిస్తాయన్నారు.

## విద్యార్థులకు 300 కంచాలు బహుకరణ



**నిడదవోలు , జనవరి 25, ( ప్రభాతవార్త ):**

తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలంలోని వేలివెన్ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం గ్రామానికి చెందిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బలభద్ర భాస్కర గుప్తా సుమారు 300 అన్నం ప్లేట్లను బహుకరించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె ఎల్ గణేష్ తెలిపారు. సుమారు 30 వేల రూపాయల విలువైన భోజనం చేసే కంచాలను విద్యార్థులకు బహుకరించడం పలువురికి ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు హెచ్ఎం. ఈ సందర్భంగా భాస్కర్ గుప్తా విద్యార్థులతో మాట్లాడుతూ చదువుకునే పిల్లలు అంటే తనకు అత్యంత ఇష్టం అని, ప్రతి విద్యార్థి శ్రద్ధగా చదువుకొని, ఉత్తీర్ణులై చదువు చెప్పిన ఉపాధ్యాయులకు, తద్వారా పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. జీవితంలో ఉన్నత ఉద్యోగాలు పొంద లన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థు లు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతీ విద్యార్థి దేశం పట్ల అభిమానిగా వుండాలి

**అమలాపురం , జనవరి 25, ( ప్రభాతవార్త ):**



స్థానిక విద్యా నిధి పాఠశాలలో 25వ ఓటర్స్ డే,గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముందుగా పాఠశాల చైర్మన్ ఎ.బి. నాయుడు మాట్లాడుతూ ప్రతీ పౌరుడు ఓటు హక్కు కలిగి ఉండాలని ఓటు హక్కు ద్వారా దేశాన్ని కాపాడుకోవచ్చని తెలియజేశారు. తరువాత గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. ప్రతి విద్యార్థి దేశం పట్ల అభిమానం కలిగి ఉండాలని దేశ స్వాతంత్ర్యం కోసం కృషి చేసిన నాయకులను వారి త్యాగాలను విద్యార్థులకు గుర్తు చేసి వారిలో అవగాహన కల్పించారు. తర్వాత పాఠశాల ప్రిన్సిపల్ టి.నాగ మాధవి మాట్లాడుతూ విద్యతోపాటు ప్రతి విద్యార్థి దేశ అభివృద్ధికి పాటు పడాలని తెలియజేశారు. అలాగే విద్యార్థులు దేశభక్తి గేయాలు,ఉపన్యాసాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్యామల మహాలక్ష్మి,వైస్ ప్రిన్సిపాల్ ఆంటోనీ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి : పశు వైద్యాధికారి శ్రీనివాస్



**అంబాజీపేట , జనవరి 25, ( ప్రభాతవార్త ):**

పశువుల ఆరోగ్యం పై పాడి రైతులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అంబాజీపేట ఇన్చార్జ్ పశు వైద్యాధికారి జి.శ్రీనివాస్ సూచించారు. మాచవరంలో సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ పశువులకు సోకే నష్టల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. పశువులు అనారోగ్యానికి గురికాకుండా ముందుజాగ్రత్త చర్యలుగా ప్రతీ మూడు నెలలకొకసారి మందులు వేయాలని సూచించారు. గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న పశువైద్య శిబిరాలను పాడి రైతులు సద్విని యోగం చేసుకొని పశువుల ఆరోగ్యాన్ని కాపాడా లన్నారు. అనం తరం పశువులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి కె.వి.వి. సత్య నారాయణ, కూటమి నాయ కులు మైపాల తాతాజీ, నాగాబత్తుల సుబ్బారావు, కొర్లపాటి గోపి, దొమ్మేటి సాయికృష్ణ, కొప్పినీడి ఈశ్వరరావు, కొప్పినీడి గోవింద రావు, రైతులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీల ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

**రావులపాలెం , జనవరి 25, ( ప్రభాతవార్త ):**



జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా అంగన్వాడీ ల ఆధ్వర్యంలో కొత్తపేట ఇంచార్జ్ సిడిపిఓ గజలక్ష్మి సూచనల మేరకు గోపాలపురం, రావుల పాలెం, ఊబలంక సెక్టార్ పరిధిలోని ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్లు ఆధ్వర్యంలో గోపాలపురంలో బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా అంగన్వాడీ సెక్టార్ సూపర్వైజర్లు మాట్లాడుతూ బాల్య వివా హాలు, వాటి ద్వారా వచ్చే పరిణామాలు, బాలికల హక్కులు వాటిని పొందే విధా నము, పిల్లల అక్రమ రవాణా విషయాలు పై అవగాహన కల్పిం చారు. అంతేకాకుండా బాలికలు ఆరోగ్యవం తమైన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బేటీ బచావో బేటీ పడావో అనే నినాదం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం ఉన్నత పాఠశాలలో పలు అంశాలపై కిశోర బాలికలకు చట్టాలు గూర్చి అవగాహన కల్పించారు. గ్రామం లో బాలికలు ప్లేకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఇందిర, స్వర్ణలత, సిబ్బంది, తల్లులు, అధిక సంఖ్యలో కిషోరీ బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత హెూమియో వైద్య శిబిరం



**సీతానగరం , జనవరి 25, ( ప్రభాతవార్త ):**

మండలంలో వంగలపూడి పంచాయతీ పరిధిలో అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ ఆధ్వర్యంలో ఉచిత హెూమియో వైద్య శిబిరం నిర్వహించారు.

కమ్యూనిటీ జిల్లా ఇంచార్జి మహమ్మద్ సిరాజ్ సహకారంతో వంగలపూడి పంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత హెూమియో వైద్య శిబిరానికి వచ్చిన వారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రపంచ శాంతి కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా హెూమియో వైద్య నిపుణు లు డాక్టర్ షేక్ సైద్ అహ్మద్ పరీక్షలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కుంచే చంద్ర భాస్కర రావు, కమ్యూనిటీ జిల్లా సభ్యులు నూరుల్ ఇస్లాం శాఖ భారతదేశ ప్రజా సంబంధాల అధికారి సజీల్ గోరి, కమ్యూనిటీ రాష్ట్ర ప్రజా సంబంధాల అధికారి జావిద్, వంగలపూడి మసీదు అధ్యక్షుడు షేక్ ఖాసిం ఫారూఖ్, ముహమ్మద్ అక్బర్, షేక్ అహ్మద్ అలీ,సభ్యులు నాగూర్ సాహెబ్, నబీ, బాను ఫారూఖ్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు..ప్రతీ పౌరునిహక్కు..ఓటే ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టు

### అంబాజీపేటలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

**అంబాజీపేట , జనవరి 25, ( ప్రభాతవార్త ):**



ఓటు... ప్రతీ పౌరుని హక్కు అని, 18 ఏళ్ళు నిండిన వయోజనులు ఓటరుగా పేరు నమోదు చేయించుకోవడం బాధ్యతగా గుర్తెరిగి ప్రజాస్వామ్యంను పరిరక్షించేందుకు కృషి చేయాలని తహశీల్దారు జె. వెంకటేశ్వరి అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురష్కరించుకుని స్థానిక జెడ్పీ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు కె. సాయిరామ్ అధ్యక్షతన శనివారం జరిగిన కార్యక్రమంలో తాసిల్దారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రతీ ఒక్కరూ ఓటును సద్వినియోగం చేయడం ద్వారా మంచి నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కుకు ఎంతో ప్రాధాన్యత ఉందని, దేశం దశ, దిశను మార్చే అస్త్రం రెండు అక్షరాలనే ఓటుకే ఉందని, ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టు అన్నారు. యువ ఓటర్లను ప్రోత్సాహించడమే జాతీయ ఓటర్ల దినోత్సవ ముఖ్యఉద్దేశ్యం అన్నారు. అనంతరం విద్యార్థులచే ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు, ఓటు వేసినట్లు గుర్తించే చూపుడు వేలు పై వేసే సిరా ముద్ర, జాతీయతను గుర్తించే వివిధ రంగులలో వేసిన ముగ్గుల పోటీలో విజేతలకు ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులను నాగాబత్తుల సాహెబ్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ నాగాబత్తుల వెంకట సుబ్బారావు, మాచవరం గ్రామ సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి దంపతులు విద్యార్థులకు అందజేశారు. సీనియర్ సిటిజన్ సాదనాల జానకి రామయ్యను ఘనంగా సత్కరించారు. అనంతరం ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు,నాయకులు సూదాబత్తుల రాము,మైలా ఆనందరావు, ఆర్.ఐ. ఏడుకొండలు,వీఆర్వోలు, బిఎల్వోలు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## వాకర్స్ వ్యాసరచన పోటీలు



**అమలాపురం ,జనవరి 25, ( ప్రభాతవార్త )**

గణతంత్ర దినోత్సవ సందర్భంగా అమలాపురం గోఖలే వీధి మున్సిపల్ పార్క్ విద్యా నిలయం మున్సిపల్ స్కూల్ లో వ్యాస రచన పోటీలు నిర్వహించారు. మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు యర్రమిల్లి అనంతలక్ష్మి,ప్రధాన ఉపాధ్యాయులు కర్రా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈపోటీలు జరిగాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన పి.ఆర్.ఓ. యర్రమిల్లి సత్య నారాయణమూర్తి విద్యార్థులు లక్ష్మణ్,చంద్రిక లకు బహుమతి ప్రధానంచేసారు. అనంతరం గణతంత్ర దినోత్సవ గొప్పతనం గురించి వివరించారు. విశ్రాంత ఉపాధ్యాయిని కూచి మంచి నాగమణి బహుమతు లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సెక్రటరీ గోటేటి లక్ష్మి, రామతులసి, విజయలక్ష్మి, పుత్సా రాజేశ్వరి,పేరి లలిత,ఎస్ పద్మావతి,కృష్ణ కామేశ్వర్,గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యా శాఖ పనితీరుపై ఆర్డీవో సమీక్ష



**గండేపల్లి , జనవరి 25, ( ప్రభాతవార్త ):**

గండేపల్లి మండల విద్యాశాఖ పనితీరుపై పెద్దాపురం రెవిన్యూ డివిజనల్ అధికారిణి కె. శ్రీ రమణి సమీక్ష నిర్వహించారు. మండల విద్యాశాఖాధికార్లు క్లష్టర్ ప్రధానోపాధ్యాయులతో మండల విద్యాశాఖ పనితీరుపై, ఉపాధ్యాయులు హాజరు ,విద్యార్దుల హాజరు,మధ్యాహ్నం బోజన పథక అమలు తీరు. పరీక్షల నిర్వహణ తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాతి బుజ్జి, తహశీల్దార్ఆర్. శ్రీనివాస్, మండల విద్యాశాఖాధికారులు కె.హెచ్. నాయక్ ,కె.వెంకటరెడ్డి ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్నాళ్లో వేచిన హృదయం 27న ప్రారంభం

**రాజమండ్రి , జనవరి 25, ( ప్రభాతవార్త )**

ఊహించని మలుపులు, ఆసక్తికర కథనాలతో సాగే సీరియల్స్తో ఆకట్టుకుంటోన్న జీ తెలుగు మరో కొత్త సీరియల్తో ప్రేక్షకుల ముందుకు రానుందని ఆసక్తికరమైన కథ, కథనంతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ ఎన్నాళ్లో వేచిన హృదయం జనవరి 27న ప్రారంభం కానుందని మీడియా ప్రతినిధి తెలిపారు. బాధ్యతలు, బంధాలే ప్రధానంగా సాగే అందమైన ప్రేమకథ ఎన్నాళ్లో వేచిన హృదయం సోమవారం నుంచి శనివారం వరకు మధ్యాహ్నం 2:30 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానున్నదని అన్నారు. ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ త్రిపుర (తన్వియ) అనే ఒక స్కూల్ టీచర్, వ్యాపారవేత్త అయిన బాలకృష్ణ (చందు గౌడ) మధ్య సాగే కథతో రూపొందుతోంది. చందు గౌడ, తన్వియ ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, ముంతాజ్, లక్ష్మణ్, ఉమ, కౌశల్, ప్రసాద్, కరాటే కల్యాణి, విశ్వ ఇతర పాత్రల్లో నటిస్తున్నారని అద్భుతమైన కథాంశం, ఆసక్తిక రమైన మలుపులతో కథ సాగుతుందన్నారు.

## సీతారామ కళాశాలలో ఘనంగా 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం

**శంఖవరం , జనవరి 25, ( ప్రభాతవార్త ):**



15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం సీతారామ జూనియర్ కళాశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని కత్తిపూడిలో గల జూనియర్ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులచే తాసిల్దార్ ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ తాతారావు మాట్లాడుతూ..భారతదేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థ చాలా ప్రత్యేకమైనదన్నారు. దేశ భవిష్యత్తును నిర్దేశించే ప్రజాప్రతినిధులను కేవలం ఓటు హక్కు ద్వారానే ఎంపిక చేసుకోవడం జరుగుతుందని, 40 శాతం ప్రజలు ఓటు హక్కుపై సరైన అవగాహన లేకపోవడం తో నిరంకుశత్వానికిగురై, తమ హక్కులు కొల్పోవడం ద్వారా ప్రజాస్వామ్యానికి విఘాతం కలుగుతుందన్నారు. .. ప్రతి సంవత్సరం కొత్త ఓటర్లు నమోదవుతున్నందున ఓటు హక్కు విలువను తెలియపరుస్తూ ఓటర్లకు చైతన్యం కలిగించాల్సిన అవసరం ఉందన్నారు. 18-19 మధ్య వయసులో ఉన్న యువత ఎక్కువ సంఖ్యలో ఉన్నందున వారంతా ఓటు హక్కు నమోదు చేసుకునేలా కళాశాల స్థాయిలో వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఎక్కువమంది ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు అనంతరం సీనియర్ ఓటర్లను సత్కరించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వీరబాబు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అక్క రావుసచివాలయం కార్యదర్శి వీరబాబు విఆర్ఓ పాండవులు అధ్యాపకులు పాల్గొన్నారు

## కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో సోషల్ ఆడిట్



**శంఖవరం , జనవరి 25, ( ప్రభాతవార్త ):**

కస్తూరిబా గాంధీ బాలిక విద్యలయం జూనియర్ కళాశాలలో సోషల్ ఆడిట్ చేపట్టారు, మండల కేంద్రమైన శంఖవరం లో గల కళాశాలలో మూడు రోజులు పాటు తనిఖీలు చేపట్టనున్నామని రాష్ట్రస్థాయి సామాజిక తనిఖీ అధికారి పంతం సింహాద్రి పేర్కొన్నారు తనిఖీల్లో భాగంగా ప్రధానంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజన పథకం బాత్రూం నిర్మాణ పనులు రికార్డులు ల్యాబ్స్ నిర్వహణ వంటి అంశాలతో పాటు కళాశాల రికార్డులు విద్యార్థుల రిజిస్టర్లు పరిశీలన జరుగుతుందని పేర్కొన్నారు కళాశాల ప్రత్యేక అధికారిని బాల మణి నుండి కళాశాల సంబంధించిన పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జిల్లా తనిఖీ అధికారి ఎం.మధుసూదన్ రావు ఉన్నారు

## ఉప సర్పంచ్ పదవికి 'నాయుడు' రాజీనామా

**అంబాజీపేట , జనవరి 25, ( ప్రభాతవార్త ):**

మండలంలోని మేజర్ పంచాయతీలలో ఒకటైన మాచవరం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ పదవికి సుంకర పేరయ్య నాయుడు శనివారం రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని ఎంపీడీఓ జి.వి.సరోవర్ కు అందజేశారు. జంటిల్ మెన్ ఒప్పందంలో భాగంగా మొదటి నాలుగు ఏళ్ళు ఉపసర్పంచ్ గా కొనసాగిన పేరయ్య నాయుడు తన పదవికి రాజీనామా చేయడంతో 2వ వార్డు సభ్యునిగా కొనసాగుతారని ఎంపీడీఓ వివరించారు. ఉప సర్పంచ్ పదవికి రాజీనామా విషయంపై నిర్ణయం తీసుకుని ఉన్నతాధికారులకు నివేదిస్తానని ఎంపీడీవో సరోవర్ తెలిపారు.

## సేవలకు డుమ్మా కొట్టిన సిబ్బంది



**సీతానగరం , జనవరి 25, ( ప్రభాతవార్త ):**

ఉదయం రండి, మధ్యాహ్నం రండి, రేపు రండి, వీలైతే వాట్సప్ లో పెట్టండి నేను అందుబాటులో లేను ఇదీ వంగలపూడి పంచాయతీలో డిజిటల్ అసిస్టెంట్ తీరు.తాము నెలన్నర కాలం నుంచీ కార్యాలయం చుట్టూ తిరుగుతూనే ఉన్నామని కనీసం దరఖాస్తు తీసుకునే వారే లేరని ఇంటి నిర్మాణానికి ఆదాయ ధృవీకరణ, కుల ధ్రువీకరణ పత్రాలను పొందడానికి తిరుగుతున్నా మని అదే గ్రామానికి చెందిన లక్ష్మీతో పాటు మరో మహిళ అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సచివాలయాల్లో ప్రజా సమస్యలు తక్షణ పరిష్కారం కోసం సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ ను నియమించింది. ఈ సచివాలయంలో మాత్రం ప్రజలకు సేవలు అంది ంచడానికి ఉద్యోగులు అందుబాటు లో ఉండరు. నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిరుగు తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఇలా ఐతే పదకాలకు అర్హత కోల్పో తామని అన్నారుమండల వ్యాప్తంగా సచి వాలయం సిబ్బంది కొరత తీవ్రంగా ఉన్న సందర్భం లో కొంతమంది ఉద్యోగులను ఇతర పంచాయతీల్లో కూడా విధులు నిర్వహించమని ఆదేశాలు ఇచ్చిన సందర్భంలో కొందరు ఉద్యోగులు ఇదే అదునుగా కాలయాపన చేయడం అలవాటుగా మారిందనే ఆరోపణలు విని పిస్తున్నాయి. అర్హులకు సంక్షేమ పథకాలు అందడంలో కీలక పాత్ర పోషించే అధికా రులు లబ్ధిదారులను పదే పదే కార్యా లయాల చుట్టూ తిప్పుకోవడం సుపరి పాలన విరుద్ధమని కావున ప్రజా ప్రతి నిధులు అధికారులు సమన్వయంతో ఉదోగులను నియమించుకుని ప్రజలకు సహకరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మద్యం దుకాణాలు కల్లుగీత సంఘాలకు కేటాయించాలి



**రాజమహేంద్రవరం , జనవరి 25, ( ప్రభాతవార్త ) :**
మద్యం షాపుల కేటాయింపులో కూటమి ప్రభుత్వం నేతలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీకి కట్టుబడాలని రాజమహేంద్రవరం కల్లుగీత కార్మిక సహకార సంఘాలు డిమాండ్ చేశారు. కల్లుగీత సహకార సంఘం గ్రూప్ వన్, టు ప్రతినిధులు ప్రెస్ క్లబ్ ఆవరణలో విలేకరుల సమావేశం శనివారం చేశారు. దీనిలో కల్లుగీత సహకారసంఘం ఒకటి అధ్యక్షులు మట్టా శేషు, కార్యదర్శి మట్టా శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు మద్యం షాపుల్లో కల్లుగీత సహకార సంఘాలకు 20% షాపులు కేటాయిస్తామని హామీ ఇచ్చారన్నారు. దీనిని 10 శాతం కుదించారన్నారు. ధనికులు ముఖ్యమైన ముఖ్యమైన నేతలు మాత్రం షాపులు చేజిక్కించుకుని లబ్ధి పొందుతున్నారన్నారు. సంఘం గ్రూప్ రెండు అధ్యక్షులు రేలంగి చంద్రమోహన్ మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో కూటమి గెలుపుకోసం మా కార్మిక కుటుంబాలు కృషి చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇతర పెద్దలు మద్యం షాపుల్లో శాతం పెంచాలని కోరారు. దీనిలో కోలమూరు సంఘం అధ్యక్షులు మేకా గణపతి, లాలాచెరువు సంఘం ప్రెసిడెంట్ బేకుమూడి అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు. రైటప్... సమావేశంలో మాట్లాడుతున్న కల్లుగీత కార్మిక సహకార సంఘాల నాయకులు

# ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది

- ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకం
- 18 సంవత్సరాల నుండి యువతీ యువకులందరూ ఓటర్లుగా నమోదు కావాలి : జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 25, ( ప్రభాతవార్త ) :**
ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, 18 సంవత్సరాల నుండి యువతీ యువకులందరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అన్నారు. స్థానిక ఆనం కళా కేంద్రంలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక శనివారం శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడుతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ ప్రజలందరూ ప్రజాస్వామ్య విలువలు కాపాడే విధంగా ఓటు హక్కు వినియోగించు కోవాలని తెలిపారు. ఎన్నికలు ఐదు సంవత్సరాలకు ఒకసారి వస్తాయని, ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకుని మంచి నాయకుల్ని ఎన్ను కోవాలని తెలిపారు. 18 సంవత్స రాల నిండిన యువతి, యువకులు అందరూ హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. ఇంకా ఓటు నమోదు చేసుకొని వారు ఎవరైనా ఉన్నట్లయితే వారికి అవగాహన కల్పించి, ఓటు హక్కు నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటు హక్కు కలిగిన యువత 50శాతం మాత్రమే ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని, నూరు శాతం వినియోగించుకునే విధంగా వారిలో చైతన్యం రావాలన్నారు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు అత్యంత కీలక భూమిక పోషిస్తాయని ప్రజా స్వామ్యానికి పునాది ఓటు హక్కు అన్నారు. ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే ప్రతి వ్యక్తి ఎలాంటి బేధ భావాలు లేకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశ భవిష్యత్తు ను నిర్ణయించేది ఓటరు మాత్రమే అని అన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియ జేసేందుకు పౌరుల బాధ్యతలను గుర్తు చేసి వారిలో స్ఫూర్తిని నింపేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. ఓటు హక్కును పై ప్రజలకు విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా ఎన్నికల సంఘం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలపరచడానికి ఓటరులందరూ స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచానికి చాటేలా పిలుపునిద్దామని కలెక్టర్ అన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణ, ప్రలో భాలకు తావు లేకుండా ఆలోచించి మంచి వ్యక్తులను ఎన్నుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు మాట్లాడుతూ గతంలో మండల స్థాయి అధికారులు ఓటు హక్కును నమోదు చేసే వారిని, ప్రస్తుతం టెక్నాలజీ పెరిగి సెల్ ఫోన్లో, ఆన్లైన్లో, మండల తాసిల్దార్ కార్యాలయాల్లో ఓటు హక్కు నమోదు చేసుకునే విధంగా ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందని తెలిపారు. నిజమైన ఓటు వేసి, మంచి నాయకులను ఎన్నుకోవాలని తెలిపారు. ఎన్నికలు అనేవి ప్రజల సార్వ భౌమాధికారానికి గుర్తుని ప్రభుత్వ ఏర్పాటుకు మూలమని, ఎన్నికల సంఘం ఎన్నికల్ని నిర్వయంగా, నిర్వహిస్తోం దన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన భాధ్యత ఓటర్లందరిపై వుందన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, కేతన్ గర్గ్ మాట్లాడుతూ మనందరికీ నచ్చిన రంగు బట్టలు, మనకు ఇష్టమైన ఆహార పదార్థాలు ఎలా తీసుకుంటామో, అలాగే నిజాయితీగా ఉన్న నాయకుల్ని ఎన్నుకోవాలని తెలిపారు. సేవా దృక్పథం, మంచి అవగాహన గల వ్యక్తులను ఎన్నుకొని ప్రజా స్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. అనంతరంసీనియర్ సిటిజెన్ ఓటర్లను సన్మానించి, యువ ఓటర్లకు ఫోటో ఓటర్ గుర్తింపు కార్డుల ను పంపిణీ చేశారు. అదేవిధంగా వ్యాసరచన, డిబేట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ప్రత్యేక ఎన్నికల జాబితా సంక్షిప్త సవరణలో ఉత్తమ సేవలందించిన బిఎల్ఓ లకు ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. ఓటర్ల దినోత్సవ సందర్భంగా తొలుత స్థానిక వై.జంక్షన్ నుంచి శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రం వరకూ నిర్వహించినవా ర్యాలీని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి జెండా ఊపి ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్, ఆర్డీవో, పి కృష్ణ నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి కె. వాసుదేవరావు, డిఆర్డిఏ పి ఎస్విఎస్ మూర్తి, డిపిఆర్ఓ ఐ కాశ య్య, దిలీప్ కుమార్, స్పోర్ట్స్ అధికారి డి ఎం ఎం శేషగిరి, నియోజక వర్గ ఎలెక్టోరల్ అధికారులు, జిల్లా అధికారులు, అధ్యాపకులు, విధ్యార్థులు , సీనియర్ సిటిజన్స్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంపై అవగాహనకై "సంవిధాన్ గౌరవ్ అభియాన్" : భాజపా నేత ఉమ్మిడి వెంకట్రావు



**ప్రత్తిపాడు , జనవరి 25, ( ప్రభాతవార్త ) :**
భారత రాజ్యాంగంపై అవగాహన పెంపొందించడానికి భారతీయ జనతా పార్టీ (బిజెపి) దేశవ్యాప్తంగా "సంవిధాన్ గౌరవ్ అభియాన్" కార్యక్రమాన్ని ప్రారంభించిందని జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకట్రావు చెప్పారు. ప్రత్తిపాడు నైపుణ్య కళాశాలలో శనివారం బిజెపి మండల అధ్యక్షుడు పూత వీరబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా నాయకులు ఉమ్మిడి వెంకట్రావు,కర్రి ధర్మరాజు,సింగిలిదేవి సత్తిరాజు పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ దేశానికి సమ్మిదాన్ని రూపొందించడంలో బాబాసాహెబ్ అంబేద్కర్ కీలకపాత్ర పోషించారన్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు రాహుల్ గాంధీ,బిజెపి సీనియర్ నాయకులు,కేంద్ర హోంమంత్రి అమిత్ షా అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని రాహుల్ గాంధీ అనడం విడ్డూరమని,రాహుల్ గాంధీ వ్యాఖ్యలను తిప్పుకొట్టేందుకు అంబేద్కర్ సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమం గణతంత్ర దినోత్సవానికి ముందుగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నైపుణ్య డిగ్రీ కళాశాల చైర్మన్ రెడ్డి సత్తిబాబు,ప్రిన్సిపాల్ ఈగల రాంబాబు,బిజెపి నాయకులు కంద వీర స్వామి,గున్నబత్తుల రాజుబాబు, నానిపల్లి శ్రీనివాస్, రామకుర్తి సూర్యనారాయణ , ఊట భాస్కర్,విద్యార్థులు పాల్గొన్నారు.

# సత్యదేవుని నిత్య అన్నదానానికి లక్ష రూపాయలు విరాళం



**అన్నవరం / శంఖవరం,జనవరి 25, ( ప్రభాతవార్త ) :**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదానానికి లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం గొల్లప్రోలు గ్రామానికి చెందిన మురుమళ్ళ పెంటయ్య 1,00,000 విరాళాన్ని శనివారం దేవస్థానం కార్య నిర్వహణ అధికారి వీర్ల సుబ్బారావు కు అందజేశారు. ప్రతి ఏడాది జూన్ 26 తారీకు అన్నదానం నిర్వహించాలని కోరారు .అన్నదానానికి విరాళం ఇచ్చిన కుటుంబ సభ్యులను దేవస్థాన అధికారులు అభినందించారు.

**సత్యదేవుని దర్శించుకున్న రైల్వే డిఆర్ఎం**

అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారిని శనివారం విజయవాడ రైల్వే డివిజనల్ డి ఆర్ ఎమ్ నరేందర్ ఆనంద్ రావు పటేల్ కుటుంబం సమేతంగా దర్శించుకున్నారు దర్శనానికి విచ్చేసిన వీరికి దేవస్థానం ఈ వో వీర్ల సుబ్బారావు అధికారులు స్వాగతం పలికారు స్వామివారి దర్శనానంతరం వేద పండితులతో ఆశీర్వాదం చేయించి స్వామివారి చిత్రపటం ప్రసాదం పిఆర్ఓ దామెర్ల కృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ యు సి సి కమిటీ సభ్యుడు గొర్రె నాగేశ్వరరావు దేవస్థానం అధికారులు కే కొండలరావు, గణపతి, వెంకటేశ్వరరావు, తలుపులయ్య, రమణ, రైల్వే సిబ్బంది రామారావు ,రమేష్, ప్రవీణ్, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు

# టెర్మినల్ ఘటన ప్రదేశాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బత్తుల



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 25, ( ప్రభాతవార్త ) :**
మధురపూడి విమానాశ్రయంలో నూతన టెర్మినల్ నిర్మాణ సందర్భంగా రాష్ట్రరు కూలిన నేపథ్యంలో శనివారం రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం, సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ ఘటన స్థలాన్ని పరిశీలించారు. దురదృష్టకర ఘటనపై అధికారులతో సమీక్షించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. పైన ఉన్న గిర్డర్ బోల్ట్‌లను బిగించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అధికారులు వివరించారని, ఆ సమయంలో అదృష్టవశాత్తు కార్మికులు ఎవరూ లేకపోవడం వలన ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని పేర్కొన్నారు. కాంట్రాక్ట్ తీసుకున్న చెన్నై రెనాటస్ ప్రాజెక్ట్స్, ఎండి మనోజ్ పూనప్పన్, వైస్ ప్రెసిడెంట్ కరు బాకరన్, ప్రాజెక్ట్ డిజిఎం శరవణన్ లను ఈ ఘటనపై ఎమ్మెల్యే బత్తుల నిలదీశారు. నివేదిక అందిన తర్వాత నిర్మాణంలో లోపాలున్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# లూటుకుర్రులో పశువైద్య శిబిరం



**మామిడికుదురు , జనవరి 25, ( ప్రభాతవార్త ) :**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ నిర్వహించే ఆరోగ్య శిబిరాలలో భాగంగా మండల పశు వైద్యాధికారి సిహెచ్ శ్రీరాం ఆధ్వర్యంలో మామిడి కుదురు మండలం లూటుకుర్రు గ్రామంలో శనివారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్, పి గన్నవరం నియోజకవర్గ సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు అడబాల తాత కాపు ప్రారంభించారు. ఈసందర్భంగా పాడి పశువులకు టీకాలు, గర్భకోశ పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నామన వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి సూర్యనారాయణ రాజు, వార్డు సభ్యులు, పాడి రైతులు, ఎల్.ఎస్. ఐ.మూర్తి, పి. హెచ్.ఏలు పాల్గొన్నారు.

# వార్త ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో గోవిందరావు కు పితృవియోగం



**అమలాపురం, జనవరి 25, ( ప్రభాతవార్త )**
అమలాపురం ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి, వార్త దినపత్రిక ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో, తూర్పుగోదావరి జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ వట్టికూటి గోవిందరావు తండ్రి వట్టి కూటి వెంకటరావు (90) గురువారం రాత్రి స్వగ్రామం మోడే కుర్రు లో కన్ను మూశారు. ఆయనకు ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తె లువున్నారు. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గోవిందరావు కు అమలా పురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండే పూడి సత్య నారాయణ, కోశాధి కారి గారపాటి పండుబాబు, గండేపల్లి రాంబాబు, శంకవరం హరినాథ్, రావులపాలెం దత్తు, ప్రత్తిపాడు గుబ్బల శివ, బాజీపేట పల్ల బాబ్జి, మామిడి కుదురు హమీద్ హసన్, అమలాపురం సుంకర ప్రసాద్, అరిగల వసంత్ పితృ వియోగం తో బాధ పడుతున్న ఆయన స్వగృహానికి వెళ్లి, ఆయనను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

# మామిడికుదురులో జాతీయ ఓటర్ల దినోత్సవం



**మామిడికుదురు , జనవరి 25, ( ప్రభాతవార్త ) :**
జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మామిడికుదురులో శనివారం ఓటు హక్కు పై అవగాహన ర్యాలీ శనివారం జరిగింది. స్థానిక దీప్తి కళాశాల విద్యార్థులు ప్లకార్డులను చేతపట్టి నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చేరారు. పాఠశాల ప్రాంగణంలో ప్రతిజ్ఞ చేశారు. జనవరి 2025 నాటికి 18 సం.లు పూర్తి అయిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేయించుకుని ఓటు హక్కు పొందాలని తహశీల్దార్ రమణాచార్యులు సూచించారు. డిప్యూటీ తహశీల్దార్ శరణ్య,వీఆర్వో శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. నిరంజని, దీప్తి కళాశాల అధ్యాపకులు రంగారావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటుకు మించిన ఆయుధం లేదు : ఎమ్మెల్యే సత్యానందరావు



**కోనసీమ బ్యూరో , జనవరి 25, ( ప్రభాతవార్త ) :**
ఓటుకు మించిన ఆయుధం మరొకటి లేదని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తపేటలోని విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు,ఆర్డీఓ శ్రీకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ మన భవిష్యత్తును నిర్ణయించే ఓటు మన చేతిలోని ఆయుధమని దాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం అధిక సార్లు ఓటు హక్కు వినియోగించుకొన్న సీనియర్ సిటిజన్ లకు మరియు కష్ట పరిస్థితి లలో సైతం ఓటును వినియోగించుకున్న దివ్యాంగులకు ఎమ్మెల్యే సత్యానంద రావు, ఆర్డీఓ శ్రీకర్ దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



**గండేపల్లి , జనవరి 25, ( ప్రభాతవార్త ) :**
15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని 18 గ్రామపంచాయతీలలోపోలింగ్ స్టేషన్ ల వద్ద బిఎల్ఓ లు ఆధ్వర్యంలో ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. గండేపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ శ్రీనివాస్ డిప్యూటీ తహశీల్దార్ , ఎంపిడిఓ నాతి బుజ్జి, ఎంఈఓ కె హెచ్.నాయక్ సిబ్బందితో కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేయించారు.ర్యాలీ నిర్వహించి,ఓటర్ల అవగాహన సదస్సులో సీనియర్ సిటిజన్ ఓటర్లను సన్మానించారు. కొత్త ఓటర్లకి ఓటు కార్డు లు అందజేసి ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

# గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 25, ( ప్రభాతవార్త ) :**
కాకినాడ పోలీస్ పెరేడ్ మైదానంలో జరుగుతున్న 76వ గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, అసిస్టెంట్ కలెక్టర్ భావన ,డీఆర్వో జె.వెంకటరావు, ఇతర అధికా రులతో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరయ్యే గౌరవ ప్రజా ప్రతి నిధులు అధికారులు, జిల్లా వాసులు, విద్యా ర్థులు, మీడియా ప్రతినిధులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేయాలని జేసీ రాహుల్ మీనా అధికారులను ఆదేశిం చారు. వివిధ శాఖల్లో రాష్ట్ర ప్రభు త్వ అమలు చేస్తున్న కార్యక్రమాల వివరాలతో కూడిన శకటాలు, స్టాల్స్ ఏర్పాటును వారు పరిశీలించారు. శకటాలు స్టాల్స్ రాత్రి 10 గంటల లోపు పూర్తి చేయాలని ఆయన ఆదే శించారు. ఎవరికి అప్పచెప్పిన పనులు వారు నాటికి నూరు శాతం పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు. ఉదయం 8.00 గంటల కు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ కు చేరుకోవాలని ఆయన సూచించారు. ఈ పరిశీలనలో జేసీ వెంట కాకినాడ రూరల్ తహశీల్దార్ కుమారి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ జిల్లా ఎన్నికల అధికారిగా అవార్డు అందుకున్న కలెక్టర్ షణ్మోహన్ సగిలి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 25, ( ప్రభాతవార్త )**
రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ చేతుల మీదుగా ఆయన ఉత్తమ అర్వోగా అవార్డు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు కాకినాడ ఆర్డీవో ఎస్. మల్లిబాబు, కాకినాడ అర్బన్ తహశీల్దార్ జితేంద్ర, జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి అవార్డులు స్వీకరించారు


BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, HYDERABAD (SOUTH)
ABR.CF.No: 463 OF 2024
BETWEEN:-
M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, Ameerpet BRANCH, represented by its Foreman/Branch Manager.
...Disputant
and
MR.CH.NARAYANA MURTHY & Others
...OPPONENTS
1. Mr.Chikkala Narayana Murthy, S/o Ch.Phakirayya, DOB:04.07.1975, Occ:Prop. M/s.Ganesh Manpower Services, D.No.4-1-48/D, Ganesh Nilayam, Padmanabha Colony, Main Road, Peddapuram, East Godavari Dist, A.P-533437, R/o H.No.4-1-1234, Padmanabha Colony, Peddapuram, East Godavari Dist, A.P-533437.
2. Mrs.Chikkala Triveni, W/o Ch.Narayana Murthy, DOB:10.11.1983, Occ:Prop. M/s.G.M.S.Securety Services, D.No.4-1-48/D, Ganesh Nilayam, Padmanabha Colony, Peddapuram, East Godavari Dist, A.P-533437, R/o H.No.4-1-1234, Padmanabha Colony, Peddapuram, East godavari Dist, A.P-533437.
3. Mr.Siriki Appanna, S/o S.Sankarudu, DOB:15.03.1981, Occ:Prop. M/s.Appanna Iron & Cement Traders, Shop No.6, Municipal Complex, Main Road, Santha market, Peddapuram, East Godavari Dist, A.P-533437, R/o H.No.19-1-395/1, Sudha colony, Peddapuram, East Godavari Dist, A.P-533437.
4. Mrs.R.Lakshmi W/o R.Venkata Ramana, DOB: 01-07-1981, Occ: Prop. M/s. Srinivasa Motor, #10-37, Sree Balaji Complex, main Road, Near Chaithanya Techno School, Jaggampeta, East Godavari Dist, A.P. R/o. H.No: 6-5-22/A1, Narayanapuram, Peddapuram, East Godavari Dist, A.P.
5.Mr.A.Prasad S/o. A.Ramu , DOB: 10.10.1979, WAS: S.G.T, Emp Code:0373282 ,M.P.P.School, Nallagonda, Seethanagaram (M), Rajahmundry, East Godavari Dist. R/o.H.No:55-2-8, VL Puram, Rajahmundry, East Godavari Dist, A.P.
Please take notice that the above dispute is filed against you for recovery of Rs.9,83,085=00 (Rupees Nine Lakhs Eighty Three Thousand Eighty Five) same is posted to 11-02-2025 to your appearance before the Office of Deputy Registrar of Chits Arbitrator, HYDERABAD (SOUTH) at 03:00 p.m. If you fail to attend the Office of Deputy Registrar of Chits / Arbitrator on that day the matter will be heard and decided exparte.
// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR //
Sd/- R.CHAKARDHAR
ADVOCATE
H.No:6-1-295/1, PADMARAO NAGAR
SECUNDERABAD.


Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# మహిళా రైతు యూట్యూబర్ !



**సోషల్‌మీడియా అంటే చదువుకున్న వాళ్లకి ఫ్యాషన్‌లు తెలిసిన వారికి నీకేం పని... అన్నారంతా. కానీ ఆమె ఈ తరాలకు రైతు జీవితాన్ని పరిచయం చేయాలనుకున్నారు. స్వచ్ఛమైన పల్లె అందాలు... ఆరుగాలం రైతు పడే కష్టాన్ని చూపిస్తూ అభిమానులను సంపాదించుకున్నారు. పంటకు తగ్గ రాబడినీ అందుకుంటున్నారు.... భాగ్యలక్ష్మి. ఆమె కథ ఇది!**

మాది హనుమకొండ ఏర్పాటు ఎర్రబెల్లి. వ్యవసాయ కుటుంబం, ఆర్థిక ఇబ్బందులతో మూడో తరగతి వరకు చదువుకున్నా. నా ఏడో ఏట నుంచే కూలీకి వెళ్లేదాన్ని. అప్పట్లో నా ప్రపంచమంతా వ్యవసాయమే. సొంతంగా సాగు చేయాలని కలలూ కనేదాన్ని. ముగ్గురు తోబుట్టువుల్లో చిన్నదాన్ని. నాకు పెళ్లి చేసేసరికి అమ్మానాన్నలకు వయసైపోయింది. మావారి వైపూ అదే పరిస్థితి. దీంతో తల్లిదండ్రుల నుంచి మాకెలాంటి సాయమూ అందలేదు. అద్దె ఇంట్లోనే కాపురం పెట్టాం. కట్టెల పొయ్యిమీదే వంట. గోడలకు మసి పడుతుందని యజమానులు ఇంట్లో పొయ్యి పెట్టనిచ్చేవారు కాదు. వర్షాకాలం మా ఆయన గొడుగు పట్టుకుంటే వంట చేసేదాన్ని. ఒకరోజు అకస్మాత్తుగా ఇంటి యజమాని వాళ్ల అమ్మ చనిపోతే అప్పటికప్పుడు ఇల్లు ఖాళీ చేయించారు. ఆ సమయంలో పొలంలోనే గడిపాం. అప్పుడే పిల్లలకు ఇలాంటి పరిస్థితి రానీయొద్దు అనుకున్నాం.

**ఒంటరిగా పదెకరాలు...** మా ఎకరా భూమితోపాటు కొంత కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసుకునేవాళ్లం. సొంత ఇల్లు కట్టుకున్నాం. జీవితం సాఫీగా సాగుతోందనుకుంటే మావారు మద్యానికి బానిసయ్యారు. దీంతో తరచూ ఇంట్లో గొడవలు. అందుకని పెద్ద కొడుకును హాస్టల్లో చేర్చా. చిన్నబ్బాయి నాతోనే ఇంటిదగ్గర ఉండేవాడు. పొలం పనులన్నీ ఒక్కదాన్నే చేసుకునేదాన్ని, ఇంతలో మావారు మిద్దె మీదనుంచి పడిపోయారు. దీంతో పక్షవాతం వచ్చింది. ఓ పక్క సాగు... ఆయనేమో ఇలా! అయినా ఒక్కదాన్నే పొలం పనులు చూసుకున్నా. తెల్లవారుజామున వెళితే చీకటి పడ్డాకే ఇంటికి చేరేది. ఏరోజైనా త్వరగా వస్తే పిల్లలు 'ఇంకా చీకటి పడలేదు... మళ్లీ పొలానికి వెళ్తావా' అనడిగేవారు. ఇంత చేసిన కష్టానికి తగ్గ లాభం వచ్చేది కాదు. ఏదో తెలియని వెలితి. నేనే కాదు మా ఊళ్ళో ఇతర రైతులూ అంతే, ఎంత కష్టపడ్డా మా జీవితాల్లో ఏ మార్పూ లేదు. పెట్టుబడి కూడా దక్కని పరిస్థితి అప్పుల బాధతో ఆత్మహత్యలు. మా రైతుల జీవితాలే ఎందుకింత దుర్భరమని బాధపడేదాన్ని.

**ఆన్‌లైన్‌లో అమ్మకాలు :** బాగా ఆలోచిస్తే దళారుల వల్లే రైతులకు లాభాలు చేజారుతున్నాయని అర్థమైంది. వాళ్ల ప్రమేయం లేకుండా నేరుగా పంటను ఎంపిక చేసుకుంటే బాగుంటుంది అనుకున్నా. అప్పుడే పిల్లలు సామాజిక మాధ్యమాల గురించి చెప్పారు. వాళ్ల సాయంతోనే చిపల్లెటూరు రైతుబిడ్డ' యూట్యూబ్ ప్రకటన ప్రారంభించా. కొత్తల్లో కెమెరా ముందుకు రావాలంటే భయమేసేది. దీనికితోడు చుట్టుపక్కలవాళ్ళు 'మనలాంటోళ్లకి కాదివి, ఈ వయసులో నీకివన్నీ అవసరమా' అని నిరాశపరిచేవారు. చదువు లేదు. కానీ నా జీవితాన్ని చెప్పగలను కదా అనుకుని కొనసాగించు. రైతుగా నా జీవితం, విత్తడం దగ్గర్నుంచి పంట చేతికొచ్చేవరకు వివిధ దశలు, పల్లెరుచులు.. వంటివాటిపై వీడియోలు చేస్తున్నాం. యూట్యూబ్, ఇన్‌స్టాలేషన్‌లో కలిపి 2 లక్షలకు పైగా ఉంచారు. మా వీడియోలను చూసి ఎక్కడెక్కడి నుంచో ప్రోత్సహిస్తూ మెసేజ్ లు వచ్చేవి. ఆర్డర్లూ మొదలయ్యాయి. పసుపు, కారం, పల్లీలు, ధనియాలపొడి... ఒక్కొక్కటిగా అమ్మకాలు ప్రారంభించాం. మంచి ఫీడ్‌బ్యాక్ రావడంతో కొనుగోళ్లు పెరిగాయి. దీంతో మరికొందరు రైతులతో కలిసి దీన్ని ముందుకు తీసుకెళ్లాలి అనుకుంటున్నా. మా కళ్లముందు పండిన, ఎలాంటి కల్తీలేని పంటను ప్రజలకు అందిస్తా, రైతుకి లాభం రావాలి, మా ధాన్యం తిన్నవారికి ఆరోగ్యం, సంతృప్తి కలగలి అనేదే నా కోరిక అయితే పిల్లలిద్దరూ తోడు ఉండటం వల్లే ఇదంతా సాధ్యం కాబోతోంది. ఈ విషయంలో మాత్రం గర్వపడుతుంటాను. □

# పల్లె సుందరి 'మిస్ గ్లోబల్ ఏషియన్'గా..



**అందాల లోకంలో మెరవడం అంత సులభం కాదు. పల్లె అమ్మాయిలు ఆ దిశగా కల కనడానికీ భయపడతారు. కానీ భావన చిన్నతంబు అలాకాదు. ఉన్న ప్రదేశం కాదు... సంకల్పమే ప్రధానమనుకుని ప్రయత్నించింది. 'మిస్ గ్లోబల్ ఏషియన్'గా నిలిచింది.**

**ఆ ప్రయాణం తెలుసుకుందాం..**

మాది చిత్తూరు నిర్మాణం పాతగుంట. నాన్న గోపీకృష్ణా రెడ్డి స్థిరాస్తి వ్యాపారి. అమ్మ లక్ష్మి. నాకు చిన్నప్ప ట్నుంచీ ఫ్యాషన్ అంటే ఇష్టం. మాదేమో పల్లెటూరు. ఆ రంగంలోకి వెళ్లే మార్గం... నడక, నడత నేర్పేవారు దొరకడం కష్టం. కానీ నా ఆసక్తిని గమనించిన అమ్మానాన్నలు నాకు అండగా నిలిచారు. దీంతో 18 ఏళ్ల వయసులో ర్యాంప్వక్, మాట్లాడేతీరు వంటివాటిల్లో శిక్షణ తీసుకున్నా. మోడలింగ్ లోకి వెళ్లాక అందాల పోటీలవైపు మనసు మళ్లింది.

2022లో ఏపీలో నిర్వహించిన అందాల పోటీల్లో మిస్ ఫ్యాషన్ ఐకాన్ కిరీటాన్ని గెలుచుకున్నా. తరవాత 2023లో ముంబయిలో నిర్వహించిన పోటీలో వివిధ రాష్ట్రాల యువతను వెనక్కి నెట్టి 'మిస్ ఇండియా ఐకానిక్ దివా'గా నిలిచింది. అదే నాకు మిస్ గ్లోబల్ ఏషియన్ పోటీల్లో పాల్గొనే అవకాశం ఇచ్చింది. ఆ పోటీలు తాజాగా మలేషియాలో జరిగాయి. ఆసియాలోని వివిధ దేశాల నుంచి 30మంది పాల్గొన్నారు. అయిదు రోజులుసాగిన పోటీల్లో ఇంట్రడక్షన్, స్పోర్ట్స్ అంటూ వివిధ పోటీలు జరిగాయి. ఒకరోజు సర్ప్రైజ్ టాలెంట్ రౌండ్ పెట్టారు. నేను సెమీ క్లాసికల్ డ్యాన్సర్‌ని. దీనితో నృత్యప్రదర్శన ఇచ్చా. అదీ ఆడిషన్‌లో ఎంపికైతేనే వేదిక మీదకెక్కే అవకాశం ఉంటుంది. అలా ఒక్కో వడపోత తరవాత ఫైనల్‌కి ఆరుగురిని ఎంపిక చేస్తారు. వారికే ప్రశ్నోత్తరాల రౌండ్ నిర్వహించారు. తొలి మూడు స్థానాల్లో ఉంటానని మొదట్లో నమ్మకంతో ఉన్నా. చివరకు 'కంటెస్టెంట్ నం.13ఫ్రమ్ ఇండియా... విన్నర్' అనగానే ఆనందం తట్టుకోలేకపోయా. అది నా కష్టానికి ప్రతిఫలం మరి.

**చదువుతూనే శిక్షణ ....** నేను తిరుపతి పద్మావతి మహిళా యూనివర్సిటీలో ఎమ్మెస్సీ ఇంటిగ్రేటెడ్ బయోటెక్నాలజీ చదువుతున్నా రిసెర్చి చేస్తున్నా. ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించే మైక్రో ఆర్గానిజమ్స్ మీద ప్రెజెంటేషన్ ఇచ్చి, 'బ్రైట్ ఐడియా ఇన్నోవేటర్ 'అవార్డునీ అందుకున్నా. ఓవైపు చదువు, మరోవైపు ఆన్లైన్లో గ్రూమింగ్ తరగతులు... తీరిక లేకుండా గడిపా. నాకు నటన అన్నా ఇష్టమే. 'శీతాకాలంలో సీత' అనే ఓ షార్ట్‌ఫిల్మ్‌లోనూ నటించా. దానికి ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్లో బెస్ట్ యాక్టర్ అవార్డు వచ్చింది. ఇంకా రెండు సంస్థలనీ నిర్వహిస్తున్నా. ఓ పల్లెటూరి అమ్మాయిగా మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టడం ఎంత కష్టమో నాకు తెలుసు ఇంకెవరూ అలా ఇబ్బంది పడకూడదనీ దక్షిణ భారతదేశ అమ్మాయిలను ఈ రంగం వైపు ఆకర్షించాలనీ 2003లో మిత్ర ఎంటర్‌టైన్‌మెంట్ ప్రారంభించా. తిరుపతిలో సంప్రదాయ దుస్తులతో రెండుఫ్యాషన్ షోలనీ నిర్వహించా. మేకప్ ఆర్టిస్టులు, డిజైనర్లతోపాటు మోడలింగ్లో రాణించేవారికి అవకాశాలు కల్పించడం వీటి ఉద్దేశం. ఈ షోలకోసం మోడళ్లకు ప్రత్యేక శిక్షణ !! ఇప్పించడమే కాదు, ప్రోత్సాహకంగా ఉంటుందని వాళ్లకి కార్యక్రమం పూర్తయ్యాక టైటిళ్లనీ ఇచ్చాం.

**పర్యావరణంపైనా ప్రేమే...** ఇక రెండోది మిత్ర ఫౌండేషన్. దీనిద్వారా వివిధ పాఠశాలలు, కళాశాలల్లో మొక్కలు నాటించడమే కాదు, పర్యావరణ పరిరక్షణపై అవగాహన, సేవాకార్యక్రమాలూ చేపడుతున్నా. వాడనప్పుడు లైట్లు ఆఫ్ చేయడం. బ్రష్ చేసేటప్పుడు ట్యాప్ బంద్ చేయడం... వంటి వన్నీ చిన్న విషయాలే. కానీ వనరుల్నిపరిరక్షి ంచగలవు. ఇలాంటివివిద్యార్థులకు చెబుతుంటా, వారైతేనే ఎక్కువ మందిలో మార్పునకు కారణమవుతారనినమ్మకం కుటుంబ ప్రోత్సాహంతోనే ఇవన్నీ చేయగలుగుతున్నా. భవిష్యత్తులో ప్లాస్టిక్‌కి ప్రత్యామ్నాయాలు తీసుకొచ్చే బయోటెక్నాలజీ యూనిట్‌ని తేవాలి, 'మిత్రని' మరింత ముందుకు తీసుకెళ్లాలన్నవి నా లక్ష్యాలు. □

## మన రాజ్యాంగం



జాతిజనుల కరదీపం
రాజ్యాంగం
ఎందరో వీరుల త్యాగఫలం
రాజ్యాంగం
మరెందరో మహనీయుల
పోరాట ఫలం రాజ్యాంగం
ఈ నేల మీద నడయాడిన
మహానుభావుల జీవితాను
భవం రాజ్యాంగం
చదువరుల మేధోమథనం
ప్రపంచప్రఖ్యాత పుస్తకాల
సంక్షిప్త సారం రాజ్యాంగం
చీకటి బతుకుల వెలుగు రేఖ
రాజ్యాంగం దగాపడ్డ తమ్ముళ్ల
ధైర్యం రాజ్యాంగం
కొదమసింగాలు లాగా
కదనరంగంలోకి ఉరికి
తమ రుధిరంతో యోధు
లెందరో భరతమాత నుదుట
దిద్దిన తిలకం రాజ్యాంగం
యుగయుగాల భారత
చరితకు చిహ్నం రాజ్యాంగం
తరతరాల దేశ సంస్కృతికి
నిలువెత్తు దర్పణం రాజ్యాంగం
చితికిన బతుకల స్నేహహస్తం
రాజ్యాంగం
సగటు భారత పౌరుని
హృదయ స్పందన
రాజ్యాంగం
చితికిన బతుకల స్నేహహస్తం
రాజ్యాంగం
సగటు భారత పౌరుని
హృదయ స్పందన
రాజ్యాంగం
కర్షకవీరుల స్వేదం
కార్మికసోదర రక్తం
రాజ్యాంగం
కుళ్ళిన వ్యవస్థకు
కొత్తనెత్తురు రాజ్యాంగం
పీడిత తాడిత జనులను
అక్కున చేర్చుకున్న
యంత్రం
తంత్రం
మాత్రంగం ప్రజాపాలన
సంవిధానం రాజ్యాంగం
జాతిని ఏకతాటిపై
నడిపించిన తారక మంత్రం
పంచవర్ష పథకం
నిరంతర అభివృద్ధి జపం
రాజ్యాంగం
తరాల మధ్య అంతరాలను
చెరిపేసిన చిన్మయానందం
రాజ్యాంగం
శ్రమకు తగ్గ కూలీకి
గ్యారంటీ రాజ్యాంగం
అలసి సొలసిన ప్రాణుల
కొనఊపిరి రాజ్యాంగం
బతుకుపోరులో చుక్కాని
రాజ్యాంగం
హక్కుల ఆశల సౌధం
ఆదేశసూత్రాల మనిహారం
బడుగు బలహీనుల
బతుకు భరోసా రాజ్యాంగం
స్వేచ్ఛాసమత మమతల
సమగ్ర సంకలనం రాజ్యాంగం
ఓ అమాయకుని....
నిర్భాగ్యుని.
చేతిలోని కాగడా రాజ్యాంగం
ఓ హిందువుకు భగవద్గీత
ఓ క్రైస్తువునకు బైబిల్
ఓ ముస్లిమ్‌కు ఖురాన్
వెరసి..ఖు
భారత రాజ్యాంగం

**రాళ్లబండి సంగం నాయుడు**

# అద్దం చూడొచ్చు

**అద్దంలో చూసుకుని మురిసిపోని వారుంటారా?** పిల్లల విషయంలో మాత్రం ఇది తప్పంటారు పెద్దలు. పళ్లు రావనీ, మాటల ఆలస్యం అవుతాయనీ పసిపిల్లల్ని అద్దం చూడనివ్వరు. అందుకు శాస్త్రీయంగా ఆధారాలు లేవు. సరికదా 4 నెలల నుంచి సంవత్సరం వయసున్న పిల్లలు అద్దం చూడటం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు.



పిల్లల్ని రోజులో కొద్ది సేపయినా అద్దం ముందు ఉంచితే... మెదడు పనితీరూ, కంటిచూపు మెరుగుపడతాయి. పిల్లలు తమని తాము గుర్తుపట్టడానికి ప్రయత్నించారట. అయితే వాళ్లకి రెండు సంవత్సరాల వయసు వచ్చేదాకా అద్దంలో ఉన్నది వేరే వాళ్లనే అనుకుంటారు. వాళ్లతో ఆడుకోవచ్చు అని అనుకుంటారు. పిల్లల కదలికలు మారడానికి ఇది తోడ్పడుతుందట. పిల్లలు ఒకవైపే చూస్తున్నారంటూ చాలామంది తల్లులు బాధపడుతుంటారు. వాళ్ల నిద్రపోయే యాంగిల్ సరిగా లేకపోవడమే కారణం. ఇందుకు ఫిజియోలను ఆశ్రయించే వారు లేకపోలేరు. అయితే ఇలాంటి వారి దగ్గర అద్దం ఉంచితే ప్రయోజనం ఉంటుందట. వాళ్లకి వాళ్లే తలతిప్పుతూ ఆడుకుంటారు. సమస్య మరీ ఎక్కువైతే మాత్రం వైద్యులను తప్పక సంప్రదించాలి. □

# ఇంట్లోనే స్ట్రీట్ ఫుడ్..

**మిరపకాయ బజ్జీ, ఉల్లిపాయ పకోడీ, పానీపూరీ, భేల్‌పూరి, సమోసా, ఆలూబోండా, వడాపావ్, పావ్‌భాజీ..ఎన్నెన్ని స్ట్రీట్ ఫుడ్స్! అలా వీధుల్లో నడుస్తుంటే ఆ పరిమళాలకు నోరూరినా.. వాటి మీద దుమ్మూధూళీ పడుతుందని కొనుక్కోడానికి వెనకాడతాం. అసలవన్నీ ఇంట్లోనే చేసుకుంటే,, ఎంచక్కా తినొచ్చు కదా! మీ కోసం కొన్ని.**

## మటర్ కుల్చా ..

**కావలసినవి:** మైదాపిండి, బఠాణీలు కప్పు చొప్పున, పసుపు ముప్పావు చెంచా, ఉప్పు రుచికి సరిపడా, చింతపండు గుజ్జు, ధనియాలు, నిమ్మరసం, కొత్తిమీర తరుగు టేబుల్ స్పూన్ చొప్పున, జీలకర్ర పొడి, పంచదార, నల్ల జీలకర్ర చెంచా చొప్పున, పెరుగు 2 టేబుల్ స్పూన్లు, మిరియాలు, వాము, ఈస్ట్ అర చెంచా చొప్పున, కొత్తిమీర తరుగు చారెడు, పుదీనా పావు కప్పు, అల్లం అరంగుళం వెల్లుల్లి ముక్క రెబ్బలు 4, పచ్చిమిర్చి తరుగు చెంచా, ఎండుమిర్చి, పిప్పలిపండ్లు, పచ్చిమిర్చి రెండేసి, జీలకర్ర, ఆమూర్ పౌడర్ అర టేబుల్ స్పూన్ చొప్పున, వెన్న పావు కప్పు, నూనె తగినంత, ఉల్లి, టమాటో తరుగు అర కప్పు చొప్పున, స్పెషల్ స్పైస్ మిక్స్ 2 చెంచాలు, గ్రీన్చట్నీ అర కప్పు



**తయారీ:** బఠాణీలను ముందు రాత్రి నానబెట్టాలి. మర్నాడు రెండు కప్పుల నీళ్లు, పసుపు, ఉప్పు వేసితినాలి. అరగ్లాసు గోరువెచ్చటి నీళ్లలో పంచదార, ఈస్ట్ వేసి కరిగించాలి. ఈ నీళ్లు, పెరుగులను మైదాపిండిలో వేసి కలపాలి. కొత్తిమీర తరుగు, పుదీనా, కొద్దిగా ఉప్పు, అల్లం, వెల్లుల్లి, జీలకర్ర పొడి, చింతపండు గుజ్జు, పచ్చిమిర్చి తరుగు మిక్సీజార్‌లో వేసి గ్రైండ్ చేయాలి. ఎండుమిర్చి, మిరియాలు, పిప్పలిపండ్లు, వాము, ధనియాలు, జీలకర్రలను ఒక్కొక్కటిగా వేస్తూ నూనె లేకుండా వేయించాలి. అవి చల్లారాక.. ఆమూర్ పౌడర్, కాస్త ఉప్పు జతచేసి గ్రైండ్ చేయాలి. నానబెట్టిన మైదాపిండిని పది భాగాలు చేయాలి. ఒక్కో దానితో చిన్న రొట్టెల చేసి.. దాని మీద నల్ల జీలకర్ర, కొద్దిగా కొత్తిమీర తరుగు చల్లి.. చపాతీకర్రతో ఇంకొంచెం సాగదీయాలి. దాన్ని పెనం మీద వేసి ఓ పక్కన కొన్ని నీళ్లు చిలకరించి.. మూత పెట్టాలి. నిమిషం తర్వాత మూత తీసి.. అట్లకాడతో అదుముతూ కొంతవరకూ కాలనిచ్చి తీయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే రొట్టెలు చేసుకోవాలి. వీటిని వెన్నతో మరోసారి వేగనివ్వాలి. ఉడికించిన బఠాణీల్లో ఉల్లి, టొమాటో తరుగు, పచ్చిమిర్చి ముక్కలు, స్పెషల్ ఎస్పైస్ మిక్స్ నిమ్మరసం, కొత్తిమీర తరుగు, గ్రీన్చట్నీ వేసి కలపాలి. అంతే.. కుల్చాలను తింటుంటే. వారెవా అనాల్సిందే!

## అక్కీ రోటీ ...




**కావలసినవి:** బియ్యప్పిండి 2 కప్పులు, ఉల్లి, కొత్తిమీర, సోయకూర తరుగు పావు కప్పు చొప్పున, అల్లం అంగుళం ముక్క, పచ్చిమిర్చి 3, జీలకర్ర చెంచా, రుచికి సరిపడా, కరివేపాకు నాలుగు ఉప్పు రెబ్బలు, నూనె తగినంత

**తయారీ:** అల్లం, పచ్చిమిర్చిలను కచ్చా పచ్చగా నూరాలి. వెడల్పాటి గిన్నెలో బియ్యప్పిండి, తగినన్ని నీళ్లు, ఉల్లి, కొత్తిమీర, సోయకూర తరుగు, కరివేపాకు, అల్లం, మిర్చి ముద్ద, ఉప్పు, జీలకర్ర వేసి బాగా కలపాలి. పిండిలో అన్నీ కలిసిపోయి, ఉండలు కట్టకుండా మెత్తగా అయ్యాక.. పన్నెండు భాగాలు చేసుకోవాలి. అరిటాకు లేదా పాలిథిన్ కాగితం మీద నూనె రాసి.. ఒక్కో బాల్ను చేత్తో తడుతూ రొట్టె చేసి కాలుతున్న పెనం మీద రెండు వైపులా బంగారు రంగు వచ్చేదాకా కాల్చుకుంటే సరి.. రుచికరమైన అక్కి రోటీ రెడీ,

## కచోరీ..

**కావలసినవి:** మైదాపిండి 2 కప్పులు, ఉప్పు, నూనె తగినంత, నెయ్యి 2 టేబుల్ స్పూన్లు,స్టఫింగ్ కోసం: పెసరపప్పు అర కప్పు, కారం రెండు చెంచాలు, ఛాట్ మసాలా, ధనియాల పొడి, ఆమూర్ పౌడర్ చెంచా చొప్పున, నెయ్యి 2 చెంచాలు.



తయారీ, మైదాపిండిలో కొన్ని నీళ్లు, కాస్త ఉప్పు, నెయ్యి, నూనె వేసి బాగా కలిపి అరగంట పక్కనుంచాలి. పెసరపప్పును రెండు గంటలు నానబెట్టాలి. నీళ్లు వడకట్టేసి కొంచెం బరకగా గ్రైండ్ చేయాలి. ప్యాన్‌లో నూనె వేడయ్యాక పెసరపప్పు ముద్దను వేయించాలి. అందులో నెయ్యి, కారం, ఉప్పు, చాట్ మసాలా, ధనియాల పొడి, ఆమ్‌చూర్ పౌడర్ జతచేసి ఇంకాస్త వేగనిచ్చి దించాలి. మైదాపిండిని చిన్న భాగాలుగా విడగొట్టి పూరీల్లా వత్తుకోవాలి. ఒక్కో పూరీ మీద రెండు చెంచాల స్టఫింగ్ను ఉంచి అంచులను దగ్గరగా చేసి.. చేత్తో తట్టి కచోరీ చేయాలి. అన్నీ అయ్యాక కాగుతున్న నూనెలో వేయిస్తే సరి..

## షాహీ టుకడా ..



**కావలసినవి:** బ్రెడ్ స్లైసులు 8, పంచదార ముప్పావు కప్పు, పాలు 5 కప్పులు, నెయ్యి పావు కప్పు, యాలకుల పొడి అర చెంచా, కుంకుమ పువ్వు కాస్త, పిస్తా, బాదం, జీడిపప్పు పలుకులు అన్నీ కలిపి ముప్పావు కప్పు

**తయారీ:** పిస్తా, బాదం, జీడిపప్పు పలుకులను నేతిలో వేయించాలి. అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో పాలు పోసి మధ్యలో కలియ తిప్పుతూ మరిగించాలి. పాలు చిక్కగా అయ్యాక.. యాలకుల పొడి, డ్రైఫ్రూట్స్ పలుకులు, కుంకుమ పువ్వు వేసి, ఇంకో రెండు నిమిషాలు దించేస్తే రబ్రీ తయారైపోతుంది. పంచదార పాకం తయారుచేయాలి. బ్రెడ్స్లల అంచులను తీసేసి, ఒక్కో బ్రెడ్న రెండు ముక్కలుగా కట్ చేయాలి. వీటిని పెనం మీద నేతితో బంగారు రంగు వచ్చే వరకూ వేయించి, పంచదార పాకంలో ముంచి తీయాలి. తినేటప్పుడు ఈ స్లైసుల మీద తగినంత రబ్డీ వేసుకుంటే సరి... షాహీ తుకణాలను ఆనందంగా ఆస్వాదించవచ్చు.

## కాఠీ రోల్ ..

**కావలసినవి:** గోధుమపిండి కప్పు, పనీర్ 200 గ్రాములు, యోగర్ట్, ఉల్లి, క్యాబేజీ, క్యాప్సికమ్, క్యారెట్ తరుగు ముప్పావు కప్పు చొప్పున, అల్లం వెల్లుల్లి పేస్టు అర టేబుల్ స్పూన్, ధనియాల పొడి, గరం మసాలా, జీలకర్ర పొడి, ఆమ్‌చూర్ పౌడర్, వాము, పసుపు అర చెంచా చొప్పున, ఛాట్ మసాలా , కాశ్మీరీ కారం, నిమ్మరసం ఒకటిన్నర చెంచా చొప్పున, ఉప్పు రుచికి సరిపడా, నూనె తగినంత, పుదీనా అర కప్పు, అల్లం అంగుళం ముక్క, కొత్తిమీర తరుగు పావు కప్పు, పచ్చిమిర్చి 2, వెల్లుల్లి రెబ్బలు 3



**తయారీ:** పుదీనా, కొత్తిమీర, అల్లం, పచ్చిమిర్చి, వెల్లుల్లి రెబ్బల్లో కొన్ని నీళ్లు, కొద్దిగా ఉప్పు కలిపి మెత్తగా నూరి గ్రీన్ చెట్నీ చేయాలి. ఒక పాత్రలో యోగర్ట్, అల్లం, వెల్లుల్లి పేస్టు, వాము, పసుపు, ధనియాల పొడి, గరం మసాలా, జీలకర్ర పొడి, ఆమ్‌చూర్ పౌడర్, ఛాట్ మసాలా, కశ్మీరీ కారం, నిమ్మరసం వేసి కలపాలి. అన్నీ బాగా కలిశాక పన్నీర్ ముక్కలు జోడించి కొంతసేపు నాననివ్వాలి. మరో బౌల్లో ఉల్లి, క్యాబేజీ, క్యాప్సికమ్, క్యారెట్ తరుగు, చెంచా ఛాట్ మసాలా, చెంచా నిమ్మరసం, కొద్దిగా ఉప్పు వేసి వెజ్ సలాడ్ చేయాలి. పిండిలో కాస్త ఉప్పు, అర టేబుల్ స్పూన్ నూనె, కొన్ని నీళ్లతో పిండి కలపాలి. అర గంట తర్వాత పల్చగా రోటీలు చేసి పెనం మీద కాల్చుకోవాలి. ప్యాన్‌లో రెండు టేబుల్‌స్పూన్ల నూనె కాగనిచ్చి.. మ్యారినేట్ చేసిన పన్నీర్ ముక్కలను నాలుగు నిమిషాలు ఉడికించి దించాలి. ఒక్కో రోటీ మీద గ్రీన్ చెట్నీ పరిచినట్లు రాసి.. మధ్యలో పనీర్ టిక్కా క్యూబ్స్, వాటి మీద వెజ్ సలాడ్ వేసి చుట్టి, అంచులను కలిపేసి.. బటర్ పేపర్‌తో సగం వరకూ చుట్టాలి. అంతే... తిని ఆనందించడమే తరువాయి. □

# దేవుడి ప్రణాళికలు గొప్పవి..

'నీ కుమారులం దరూ ఇక్కడనున్నారా అని యెష్షయిని అడుగగా అతడు–ఇంకను కడసారి వాడు న్నాడు. అయితే వాడు గొఱ్ఱెలను కాయుచున్నాడని చెప్పెను. అందుకు సమూయేలు– నీవు వాని పిలువనంపించు ము, అతడిక్కడికి వచ్చువరకు మనము కూర్చుందుమని యెష్షయితో చెప్పగా' (1 సమూయేలు 16:11). విశ్వాసులుగా తల్లిదండ్రుల బాధ్యత చాలా ఉన్నతమైనది. అదెంతో గొప్పది, బాధ్యతతో కూడినది. ఎందుకంటే దేవుడు తన స్వాస్థంగా పిల్లల్ని మనకు కానుకగా ఇచ్చాడు. ఆ పిల్లలను మనం దేవుడి కోసం పెంచాలి. దేవుడి అడుగుజాడల్లో పయనించేలా పెంచాలి. ప్రతి బిడ్డపై దేవుడికి ఒక ప్రణాళిక ఉంటుం ది. ఏ ప్రణాళిక లేకుండా దేవుడు మనకు పిల్లల్ని ఇవ్వడు. అయితే పిల్లలు ఎంతమంది ఉన్నా వారందరిని సమానంగా పెంచాలి. పక్షపాతం చూపించకూడదు. జ్ఞానం, తెలివితేటలు ఉంటే, వారు బాగా చదివితే, మంచి ప్రవర్తన కలిగి వుంటే..ఇలా తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేకమైన అభిమానాన్ని చూపిస్తుంటారు. తెలివితేటలు లేకపోతే, వారు కాస్త ఇతర పిల్లల కంటే భిన్నంగా పెరుగుతుంటే, వారిని కించపరుస్తూ మాట్లాడుతుంటారు. వారు నిరుత్సాహానికి గురి అయ్యేలా ప్రవర్తిస్తుంటారు. మాటలతో గాయపరుస్తారు. ఇంకా చెప్పాలంటే వారిని తృణీకరిస్తారు. ఇక్కడ దావీదుపై తండ్రి యెష్షయి ఇలాంటి వైఖరినే ప్రదర్శిస్తున్నాడు. దేవుడికి అయితే దావీదుపై గొప్ప ప్రణాళికలు ఉన్నాయి. కానీ ఆ విషయాన్ని తండ్రి గుర్తించలేదు. సరే గుర్తించలేకపోయినా పర్వాలేదు, కనీసం అందరి కుమారులతో పాటు సమానంగా పెంచాలి కదా? సమూయేలు దేవుడి ఆజ్ఞానుసారంగా అభిషేకించేందుకు వస్తే.. అందరి కుమారులతోపాటు దావీదును కూడా రమ్మని చెప్పాలి కదా? దావీదు చిన్నవాడని, గొర్రెలను మేపేందుకు అడవికి పంపించాడు. సమూయేలు అడిగితే అప్పుడు యెష్షయి చెప్పాడు..ఇంకా ఒక చిన్నకుమారుడు ఉన్నాడు అని. అప్పుడు సమూయేలు దావీదును పిలిపించుకుని, అభిషేకించాడు. అసలు దావీదు ఎవరు? దేవుడి హృదయానుసారుడు. దావీదు వంశం నుంచి యేసుక్రీస్తు ఈలోకానికి రావాలి. ఇంతగొప్ప దేవుడి ప్రణాళిక యెష్షయికి తెలియదు. కానీ పక్షపాతంతో తన పిల్లల్ని పెంచడం అనేది యెష్షయిలో ఉన్న ఒక లోపం, మనకు ఒక అధ్యాత్మిక గుణపాఠం. అవును దేవుడు మనకు అనుగ్రహించిన పిల్లల్ని సమానంగా పెంచాలి, ప్రార్థనా పూర్వకంగా పెంచాలి. వారికి దేవుడి ప్రేమను నిత్యం వివరిస్తుండాలి. వారి బాగోగుల కోసం కోపపడడం, దండించడం, క్రమశిక్షణలో పెంచడం ఇవ్వన్నీ మామూలే. కానీ దేవుడు ఒక గొప్ప ఉద్దేశ్యంతో ఇచ్చాడనే భావనతో పెంచితే అదే పదివేలు.




అంతర్వాణి

-పి.వాణిపుష్ప

## నూనె మరకలు మాయమైపోతాయి!

తాలింపు వేసేటప్పుడు ఎంత జాగ్రత్తగా ఉన్నా చుట్టూ నూనె చిందుతుంది. గారెలు, బూరెల్లాంటి పిండివంటల సంగతి ప్రత్యేకంగా చెప్పాల్సిందే. ఇలా తరచూ చిందే నూనె మీద దుమ్ము చేరితే ఒకపట్టాన వదలదు. శుభ్రం చేయాలంటే మహా కష్టం. ఈ సమస్యకి పరిష్కారంగా వచ్చిందే ఖిగ్రీజ్ సాటర్ గార్డ్ఖి లేదా ఖిస్టవ్ షీల్డ్. ఇది నాణ్యమైన స్టెయిన్లెస్ స్టీల్తో తయారైనం దున తుప్పు పట్టదు. మన్నిక ఎక్కువ. శుభ్రపరచడమూ తేలికే. ఇది అరలుగా ఉండి.. అవసర మైనట్లు అమర్చడానికి వీలుగా ఉంటుంది. నాన్స్టిక్ కోటింగ్ వల్ల నూనె అతుక్కోదు కనుక తేలిగ్గా కడిగేయొచ్చు. గాలికి మంట ఆరిపోకుండానూ ఆపుతుందీ సాధనం. □



# 'అఖండ 2: తాండవం' సంయుక్త ఆన్ బోర్డ్

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ అఖండ 2: తాండవం కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. వారి మునుపటి బ్లాక్ బస్టర్ అఖండకు ఈ సీక్వెల్ యాక్షన్, ఇంటెన్స్ నెక్స్ లెవల్‌కి తీసుకెళ్లనుంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మించిన ఈ చిత్రాన్ని ఎం తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. వెరీ ట్యాలెంటెడ్ సంయుక్త ఈ చిత్రంలో ఫీమేల్ లీడ్‌గా ఎంపికయ్యారు. వరుస విజయాలతో దూసుకుపోతున్న సంయుక్త కొన్ని హైప్రొఫైల్ ప్రాజెక్టులలో నటిస్తున్నారు. తన హీరోయిన్స్‌ని అద్భుతమైన పాత్రల్లో చూపించే బోయపాటి శ్రీను, సంయుక్తను చాలా క్రూషియల్ క్యారెక్టర్‌లో చూపించనున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. సీక్వెల్‌ను భారీ బడ్జెట్‌తో బిగ్ కాన్వాస్‌పై నిర్మిస్తున్నారు. ఈ సినిమాకి సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ సి రాంప్రసాద్, ఎడిటర్ తమ్మిరాజు, ఆర్ట్ డైరెక్టర్ ఎఎస్ ప్రకాష్. బాలకృష్ణ, బోయపాటి శ్రీను ఇద్దరికీ పాన్ ఇండియా స్థాయిలో మేడిన్ మూవీ అఖండ 2 ఇండియా అంతటా విడుదల కానుంది. సెప్టెంబర్ 25, 2025న దసరా సందర్భంగా థియేటర్లలోకి రానుంది.



నటీనటులు: గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, సంయుక్త, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: బోయపాటి శ్రీను, నిర్మాతలు: రామ్ ఆచంట, గోపి ఆచంట బ్యానర్: 14రీల్స్ ప్లస్, సమర్పణ: ఎం తేజస్విని నందమూరి, సంగీతం: థమన్ ఎస్ డీవోపీ: సి రాంప్రసాద్, సంతోష్ డి డిటాకై ఆర్ట్: ఏఎస్‌ప్రకాష్, ఎడిటర్: తమ్మిరాజు, ఫైట్స్: రామ్‌లక్ష్మణ్, పీఆర్వో: వంశీ శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో.

# 'ఎల్.వై.ఎఫ్' టీజర్ లాంచ్

శ్రీహర్ష, కషిక కపూర్ జంటగా నటిస్తూ మనీషా ఆర్ట్స్ అండ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, అన్నపరెడ్డి స్టూడియోస్ బ్యానర్లపై కిషోర్ రాటి, మహేష్ రాటి, ఏ రామస్వామి రెడ్డి నిర్మాతలుగా పవన్ కేతరాజు దర్శకత్వంలో వస్తున్న చిత్రం ఎల్ వై ఎఫ్. ఎస్పీ చరణ్, ప్రవీణ్, భద్రం, నవాబ్ షా, షకలక శంకర్, రవిబాబు, రియా, సంధ్య తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి మణిశర్మ సంగీతం అందించారు. కథ తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ చిత్ర టీజర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, "శ్రీహర్ష, కషిక కపూర్ యువ జంటగా నటిస్తూ ప్రేక్షకుల ముందుకు వస్తున్న చిత్రం ఎల్ వై ఎఫ్. మంచికథతో వస్తున్న ఈ చిత్రం గొప్ప విజయాన్ని సాధించాలి అని కోరుకుంటున్నాను. తీసే సినిమాలు ఎక్కువ బడ్జెట్లో కాకుండా మంచి కంటెంట్‌తో తక్కువ బడ్జెట్‌తో ఉంటే సినిమాలు బాగుంటాయి. ఎక్కువ బడ్జెట్ పెట్టి తర్వాత టికెట్ రేట్లు పెంచాలని ప్రభుత్వాన్ని అడగడం కంటే తక్కువ బడ్జెట్లో మంచి కంటెంట్ ఉన్న చిత్రాలు



ప్రేక్షకుల ముందుకు తీసుకు రావడం మంచిది. ఈ ఎల్ వై ఎఫ్ అనే చిత్రం అలా తక్కువ బడ్జెట్లో మంచి కంటెంట్ తో వస్తున్న చిత్రం. ఇటువంటి చిత్రాలను ప్రోత్సహించడంలో సినిమాటోగ్రఫీ మినిస్టర్‌గా నేను ముందుంటాను. ఓటిటిలో అయినా థియేటర్లో అయినా తక్కువ బడ్జెట్‌తో వచ్చే చిన్న సినిమాలు మంచి విజయాన్ని సాధిస్తున్నాయి. కొత్త సినిమాలతో పోటీపడుతూ కలెక్షన్స్ వసూలు చేస్తున్నాయి. ఈ చిత్రం కూడా అదే విధంగా సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను" అన్నారు.

నటీనటులు: శ్రీహర్ష, కషిక కపూర్, ఎస్. పి. చరణ్, నవాబ్ షా, ప్రవీణ్, భద్రం, రఘుబాబు, షకలక శంకర్, రియా, సంధ్య తదితరులు. టెక్నీషియన్స్: నిర్మాణం: మనీషా ఆర్ట్స్ అండ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, అన్నపరెడ్డి స్టూడియోస్, నిర్మాతలు: కిషోర్ రాఠీ, మహేష్ రాఠీ మరియు ఏ. రామస్వామి రెడ్డి, రచన, దర్శకత్వం: పవన్ కేతరాజు సినిమాటోగ్రఫీ: శ్యామ్ కె నాయుడు సంగీతం: మణిశర్మ, యాక్షన్: కార్తీక్ క్రౌడర్ ఎడిటర్: ఆర్. కె కొరియోగ్రఫీ: మోయిన్.

# వాస్తవాలు తెలుసుకుని రాయండి..

గత మూడు, నాలుగు రోజులుగా తెలుగు చిత్ర పరిశ్రమలోని కొందరు నిర్మాతల మీద ఐటీ దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రముఖ నిర్మాత దిల్ రాజు తన మీద జరిగిన ఐటీ దాడులు, మీడియాలో వచ్చిన ఆరోపణలు, కొందరు రాసిన రూమర్ల మీద స్పందించారు. ఈ క్రమంలో ఆయన ఏం చెప్పారంటే.. 'ఐటీ రైడ్స్ అనేవి కామన్‌గా జరుగుతుంటాయి. గతంలో అంటే 2008లో మాపై ఐటీ రైడ్స్ జరిగాయి. మళ్లీ ఇప్పుడు జరిగాయి. ఏ వ్యాపారంలో ఉన్న ఇలాంటి రైడ్స్ అప్పుడప్పుడు జరుగుతూనే ఉంటాయి. కానీ మీడియాలో కొందరు తెలిసీ తెలియక ఇష్టమొచ్చినట్టుగా వార్తలు రాశారు. ఖరీదైన డాక్యుమెంట్లు లభ్యం అయ్యాయని, కోట్ల రూపాయల నగదు లభ్యం అయ్యిందనే ప్రచారాలు చేశారు. కానీ అవన్నీ అవాస్తవాలే. మా అందరి దగ్గర కలిపి రూ.20 లక్షల నగదు మాత్రమే దొరికింది. వాటికి కూడా అన్నీ లెక్కలు ఉన్నాయి. డిస్ట్రిబ్యూషన్, ఎగ్జిబిషన్ ఇలా అన్నింటికి సంబంధించిన పత్రాలు అడిగారు. అన్నింటినీ చూపించాం. అలాగే బంగారంకి లెక్కలు చూపించాం. ఎవరి దగ్గర ఎంత ఉండాలో అంతే ఉంది. గత ఐదేళ్లలో మేము ఎలాంటి ఆస్తులను కొనుగోలు చేయలేదు. ఆ విషయాన్ని ఐటీ అధికారులకు తెలియజేశాం. ఐటీ రైడ్స్‌కి పూర్తిగా సహకరించాం. సినీ పరిశ్రమలో బ్లాక్ మనీ అనేది లేదు. దాదాపుగా ఎనభై శాతం మంది ఆడియన్స్ టిక్కెట్స్‌ను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుంటున్నారు. ఇక బ్లాక్‌మనీ ఎక్కడి నుండి వస్తుంది. అమ్మకు గత కొన్ని రోజులుగా జలుబు, దగ్గు ఉంది. ఇటీవల దగ్గు ఎక్కువ కావడంతో ఆసుపత్రిలో జాయిన్ చేశాం. దాంతో ఆమెకు గుండెపోటు అంటూ వార్తలు రాశారు. లంగ్స్ ఇన్‌ఫెక్షన్ వల్ల కాస్త దగ్గు ఎక్కువైంది. ఆమె వయసు 81 ఏళ్లు, ఆమె పూర్తి ఆరోగ్యంగా ఉన్నారు. ఆసుపత్రి నుంచి ఇప్పటికే ఆమె డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చారు. మీడియాలో ఇలా తెలిసీ తెలియక ఇష్టమొచ్చినట్టుగా రాస్తున్నారు. సెలెబ్రిటీలం కాబట్టి మా మీద ఎక్కువ క్యూరియాసిటీ ఉంటుంది. కానీ నిజాలు తెలుసుకుని రాయండి' అని అన్నారు.




నిర్మాత దిల్ రాజు

# 'మిషన్ 007' ట్రైలర్ లాంచ్

మహంకాళి పిక్చర్స్ పతాకంపై భరత్‌చౌదరి, ప్రియాంక నాంది హీరో హీరోయిన్లుగా జె.మోహన్‌కాంత్ దర్శకత్వంలో మహంకాళి నాగ మహేష్ నిర్మించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మిషన్ 007' ట్రైలర్ లాంచ్ హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా దర్శకుడు మోహన్ కాంత్ మాట్లాడుతూ, మా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు విచ్చేసిన అందరికీ ధన్యవాదాలు. మధ్యప్రదేశ్ టూరిజం బోర్డ్ ఇక్కడ ఒక మీటింగ్ పెట్టారు. చిన్న సినిమాలు అక్కడకు వచ్చి షూటింగ్ చేసుకుంటే సబ్సిడీ కూడా ఇస్తామని చెప్పారు. నేను వెళ్లి లొకేషన్‌లు కూడా చూసుకున్నాను. ఆర్.వి. నన్ను చక్కగా గైడ్ చేశారు. లైన్ ప్రొడ్యూసర్ క్రియేటర్ డ్రీమ్స్ అధినేత సాథ్‌ఖాన్ లేకపోతే మేం ఇంత హ్యాపీగా సినిమా కంప్లీట్ చేసుకునే వాళ్లం కాదు. హీరోయిన్ ప్రియాంకా అక్కడ పెట్టిన స్క్రీన్ టెస్ట్‌కు హాజరయ్యారు. తెలుగులో సింగిల్ టేక్‌లో 7డైలాగ్‌లు చెప్పి మమ్మల్ని ఆశ్చర్య పరిచారు. ఇక ఇమ్రాన్‌ఖాన్ హిందీలో పెద్ద సినిమాలు చేస్తున్నా.. మా సినిమా అంగీకరించడం గొప్ప విషయం. నటి తనూ హట్కర్ అయితే నేచురాలిటీ కోసం నిజంగా దెబ్బలు తిన్నది. సంగీత దర్శకులు సుభాష్ చాలా కష్టపడ్డారు. మధ్యప్రదేశ్ నుంచి వచ్చిన టూరిజం మినిస్టర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు. హీరో భరత్ అయితే సినిమా మొత్తం రిస్క్ తీసుకుని చేశారు. ఎందుకంటే దాదాపు అన్నీ రిస్కీ షాట్సే. సెంకడ్ హీరోగా చేసిన వంశీకృష్ణ కూడా అమేజింగ్ హార్డ్ వర్కర్. ప్రతి ఆర్టిస్ట్, టెక్నీషియన్ ఇది తమ స్వంత ప్రొడక్షన్ అన్నట్లుగా పనిచేశారు. అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు. మా నిర్మాత మహంకాళి నాగమహేష్ తొలి ప్రొడక్షన్ అయినప్పటికీ చెప్పిన దానికన్నా ఎక్కువ బడ్జెట్ అయినా, కాంప్రమైజ్ కాకుండా నిలబడ్డారు. అందరికీ నచ్చే మూవీ ఇది అన్నారు. నిర్మాత నాగమహేష్ మాట్లాడుతూ, ముందుగా మమ్మల్ని ఆశీర్వదించటానికి ఈ ఈవెంట్‌కు విచ్చేసిన పెద్దలకు నా ధన్యవాదాలు. మోహన్‌గారు లైన్ చెప్పినప్పుడు చాలా ఎగ్జైట్ ఫీలయ్యా. ముందుగా అనుకున్న బడ్జెట్‌ను క్రాస్ చేసి వెళుతున్నా.. సినిమా అవుట్‌పుట్ మీద ఉన్న నమ్మకంతో వెనక్కు తగ్గలేదు. యూనిట్ మొత్తం తమ స్వంత సినిమా భావించి పని చేశారు. ఖచ్చితంగా ప్రేక్షకుల్ని థ్రిల్‌కు గురి చేసే సినిమా అవుతుంది. మాకు అన్ని విధాలా సహకరించిన మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. హీరో భరత్ మాట్లాడుతూ, దర్శకులు మోహన్ గారు స్టోరీ చెప్పినప్పుడు ఆర్మీ బ్యాక్‌డ్రాప్ అనగానే భయం వేసింది. కానీ ఆయనలోని కాన్ఫిడెన్స్ చూసి నేను డేర్ చేశాను. ఆయన వెరీ ప్యాషనేట్. నిర్మాత నాగ మహేష్ దీన్ని ఒక హైబడ్జెట్ మూవీ రేంజ్‌కు తీసుకువెళ్లారు. వేరే నిర్మాత అయితే ఇంత క్వాలిటీగా అవుట్ పుట్ రావడం అసాధ్యం. ఆయన ధైర్యా నికి హేట్సాఫ్. హీరోయిన్ ప్రియాంక, తను, వంశీకృష్ణ ఇలాఅందరూ ప్రాణం పెట్టి చేశారు.





గాయత్రీ భరద్వాజ్ నయా లుక్

# 'గార్డ్-రివెంజ్ ఫర్ లవ్' టీజర్ రిలీజ్

అను ప్రొడక్షన్స్ నుంచి ఫిబ్రవరిలో నెలలో 'గార్డ్ - రివెంజ్ ఫర్ లవ్' అనే చిత్రం రానుంది. రివెంజ్ ఫర్ లవ్ అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమా థ్రిల్లర్, హారర్ వంటి అంశాలతో రూపొందింది. విరాజ్ రెడ్డి చీలం ఈ మూవీలో హీరోగా నటించారు. ఈ సినిమాలో మిమీ లియానార్డ్, శిల్పా బాలకృష్ణ కథానాయికలుగా నటించారు. అను ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అనసూయ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించగా.. జగ పెద్ది దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ అందరిలోనూ ఆసక్తిని పెంచిన సంగతి తెలిసిందే. సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌గా, స్పైన్ చిల్లింగ్ అంశాలతో ఈ చిత్రం తెరకెక్కింది. ఇక తాజాగా రిలీజ్ చేసిన ఈ టీజర్‌లో సుశాంత్ పాత్రలో సెక్యూరిటీ గార్డుగా విరాజ్ రెడ్డి కనిపిస్తున్నాడు. ల్యాబ్, అందులోని దెయ్యం అంటూ ఇలా హారర్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో కట్ చేసిన టీజర్ అంద రినీ భయపెట్టేలా ఉంది. ఇక ఈ టీజర్‌లోని బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ వెన్నులో వణుకు పుట్టించేలా ఉంది. విరాజ్ రెడ్డి చీలం యాక్షన్, డైలాగ్ డెలివరీ ఆకట్టుకునేలా ఉంది. టీజర్ చూస్తుంటే యాక్షన్‌ప్యాక్డ్ డ్రామాగా ఈ చిత్రం ఉండబోతోందని తెలుస్తోంది. లవ్ ట్రాక్‌ను కూడా ఈ టీజర్‌లో చూపించారు. సామ్‌సుశాంత్ ట్రాక్ యూత్‌కు నచ్చేలా, వారు మెచ్చేలా నే ఉంది. ప్రేమ పేరుతో ఊహించని శక్తులపై హీరో చేసే పోరాటాలు ఈ సినిమాకు హైలెట్ అయ్యేలా ఉన్నాయి. ఈ చిత్రానికి మార్క్ కెన్‌ఫీల్డ్ సినిమాటోగ్రాఫర్‌గా, సిద్ధార్థ్ సదాశివుని నేపథ్య సంగీత దర్శకుడిగా, రాజ్ మేడ ఎడిటర్‌గా పని చేశారు. ఈ మూవీకి ప్రణయ్ కాలేరు పాటలకు బాణీలను అందించారు. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో షూటింగ్ చేశారు. ప్రస్తు తం ఈ చిత్రం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకుంటోంది.



నటీనటులు: విరాజ్‌రెడ్డి చీలం, మిమీ లినోర్డ్, శిల్పా బాలకృష్ణ తదితరులు, సాంకేతిక బృందం: బ్యానర్: అను ప్రొడక్షన్స్, నిర్మాత: అనసూయ రెడ్డి, దర్శకుడు: జగ పెద్ది, నేపథ్య సంగీత దర్శకుడు: సిద్ధార్థ్ సదాశివుని, సంగీత దర్శకుడు: ప్రణయ్ కాలేరు, సినిమాటోగ్రాఫర్: మార్క్ కెన్ఫీల్డ్, మిక్సింగ్ అండ్ మాస్టర్: విస్టార్ అండ్ వాల్యూమ్ స్టూడియోస్, స్టంట్ డైరెక్టర్: పువెన్ పాంథర్, ఎడిటర్: రాజ్ మేడ పీఆర్వో: వంశీ కాకా.

# నువ్వే కావాలి సాంగ్ విడుదల

మహబూబ్ దిల్ సే, శ్రీ సత్య కలిసి చేసిన ప్రైవేట్ ఆల్బమ్ యూత్ ఫుల్ సాంగ్ నువ్వే కావాలి లాంచ్ ఘనంగా జరిగింది. ఈ పాటకి సురేష్ బనిశెట్టి లిరిక్స్ అందించగా, భార్గవ్ రవడ డిఓపి, ఎడిటింగ్ మరియు డైరెక్షన్ అన్ని తానే అయ్యి ఈ సాంగ్‌ను చిత్రీకరించారు. ఈ సాంగ్ మనీష్ కుమార్ మ్యూజిక్ అందించి పాట పాడగా, వైషు మాయ ఫిమేల్ వాయిస్‌కి ఆయనతో జతకట్టారు. యూరోప్‌లోని బార్సిలోన, మెక్సికో మరియు పారిస్ వంటి అద్భుతమైన లొకేషన్స్‌లో అందంగా చిత్రీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సోహెల్, నోయల్, రాహుల్ సిప్లిగంజ్, రోల్ రైడా, గౌతమ్ కృష్ణ, ప్రియాంక, సిరి హనుమంత్, గీతు రాయల్ మరియు ఇతర బిగ్ బాస్ సెలబ్రిటీలు మరియు క్రియేటివ్ హెడ్ క్రాఫ్టీ చందు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత చక్కగా ఆర్గనైజ్ చేసింది డైస్ ఆర్ట్ ఫిలిమ్స్. ఈ సందర్భంగా గౌతమ్ కృష్ణ మాట్లాడుతూ, నాకు మెహబూబ్, శ్రీ సత్య బిగ్ బాస్ ముందు నుంచే తెలుసు. అదేవిధంగా భార్గవ్ తో నాకు ముందు నుంచే పరిచయం ఉంది. ఈ సాంగ్ చాలా అద్భుతంగా చిత్రీకరించారు. ఇప్పటివరకు నేను చూసిన ప్రైవేట్ ఆల్బమ్ సాంగ్స్ అన్నిట్లో కల్లా ఇది కచ్చితంగా బెస్ట్‌గా నిలబడుతుంది. అద్భుతమైన లొకేషన్స్‌లో చాలా బాగా ఈ సాంగ్‌ని చిత్రీకరించారు. మహబూబ్ టిక్ టాక్ మొదలుపెట్టి యూట్యూబ్ వరకు ఎన్నో వీడియోస్, సాంగ్స్ కష్టపడి చేసి ఈ స్థాయికి వచ్చాడు. ఈ టీం అందరికీ ఆల్ ద బెస్ట్ మరియు కంగ్రాట్స్ తెలియజేస్తున్నాను అన్నారు. సిరి హనుమంత్ మాట్లాడుతూ, మెహబూబ్ ది ముందు నుంచి కష్టపడే తత్వం. ఖాళీ దొరికితే ఏ వీడియో సాంగ్ చేయాలనే ఆలోచిస్తూ ఉంటాడు. శ్రీ సత్య, మెహబూబ్ కలిసి సాంగ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ సాంగ్‌ని నాకు ముందే చూపించారు. మంచి లొకేషన్స్‌లో చాలా అద్భుతంగా చిత్రీకరించారు. ఈ సాంగ్‌తో మెహబూబ్, శ్రీ సత్య, భార్గవ్, మనీష్‌కి మంచి మంచి పేరు తీసుకురావాలని ఇంకా పెద్ద పెద్ద ప్రాజెక్ట్ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ప్రియాంక జైన్ మాట్లాడుతూ, సాంగ్ చాలా బాగా ఉంది. ఈ సాంగ్ రిలీజ్ కోసం ఎంతో కాలం నుంచి వెయిట్ చేస్తున్నా. ఇవాళ ఈ సాంగ్ ఇంత గ్రాండ్‌గా లంచ్ అవడం చాలా ఆనందంగా ఉంది. వాళ్లు ఈ సాంగ్ తీయడానికి ఎంత కష్టపడ్డారు నాకు తెలుసు. ప్రతిప్రేమ చాలా ఫ్రెష్‌గా అందంగా ఉంది.



# ఫిబ్రవరి 26న 'రాక్షస'

కన్నడ డైనమిక్ ప్రిన్స్ ప్రజ్వల్ దేవరాజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం రాక్షస. ఈ చిత్రాన్ని శివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26న ఒరిజినల్ వెర్షన్ కన్నడతో పాటు తెలుగులోనూ రిలీజ్ చేయనున్నారు. గతంలో శివరాజ్ కుమార్ నటించిన వేద చిత్రాన్ని విడుదల చేసిన ఎంవీఆర్ కృష్ణ రాక్షస తెలుగు రైట్స్‌ను దక్కించుకున్నారు. కంచి కామాక్షి కోల్‌కతా కాళీ క్రియేషన్స్ బ్యానర్‌పై రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ మూవీ తెలుగు ట్రైలర్‌ను శనివారం రిలీజ్ చేశారు. ఇందులో ప్రజ్వల్ దేవరాజ్ డిఫరెంట్ లుక్‌లో కనిపిస్తూ ఆకట్టుకున్నారు. కూతురుపై ఉన్న ప్రేమతో ఇందులో హీరో చేసిన చర్యలు సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. నోబిన్ పాల్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ హైలెట్‌గా నిలిచింది. లోహిత్ హెచ్ దర్శకత్వం వహించిన ఈ టైమ్ లూప్ హారర్ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ సినిమాపై బజ్‌ను పెంచగా, తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచేలా ఉంది. ఈ సందర్భంగా నిర్మాత ఎంవిఆర్ కృష్ణ మాట్లాడుతూ, ఈ చిత్రం ప్రేక్షకులకు థ్రిల్లింగ్ ఎక్స్పీరియన్స్‌ను అందిస్తుంది. ప్రజ్వల్ దేవరాజ్ ఫస్ట్ లుక్ పోస్టర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు ట్రైలర్‌కు మంచి ఆదరణ దక్కుతోంది. సినిమా కూడా అందరూ ఇష్టపడేలా ఉంటుంది. మంచి కంటెంట్ ఉన్న చిత్రాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. బాగా ఈ చిత్రానికి కూడా ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ దక్కుతుందని నమ్మకం ఉంది అని చెప్పారు. ఈ చిత్రంలో అరుణ్ రాథోడ్, శ్రీధర్, గౌతమ్, సోమశేఖర్, విహాన్ కృష్ణ తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: నోబిన్ పాల్, సినిమాటోగ్రఫీ: జైబిన్ పి జాకబ్.



చిత్రం: రాక్షస, నటీనటులు: డైనమిక్ ప్రిన్స్ ప్రజ్వల్ దేవరాజ్, అరుణ్ రాథోడ్, శ్రీధర్, గౌతమ్, సోమశేఖర్, విహాన్ కృష్ణ, జయంత్ తదితరులు. బ్యానర్: కంచి కామాక్షి కోల్‌కతా కాళి క్రియేషన్స్, నిర్మాత: ఎం వి ఆర్ కృష్ణ, సినిమాటోగ్రఫీ: జైబిన్ పి జాకబ్, సంగీత దర్శకుడు: నోబిన్ పాల్ దర్శకుడు: లోహిత్ హెచ్ పీఆర్వో: హర్ష

# 'మై సౌత్ దివా కేలండర్ 2025 లాంచింగ్ ఈవెంట్'

ప్రముఖ ఫొటోగ్రాఫర్ మనోజ్ కుమార్ కటొకర్ రూపొందించిన ప్రతిష్టాత్మకమైన సౌత్ దివా కేలెండర్ ద్వారా ఇప్పటికే పలువురు హీరోయిన్స్ పరిచయమై.. అగ్రశ్రేణిలో ఉన్నారు. తాజాగా 2025 కేలండర్‌ను 12 మంది స్టార్స్‌తో గ్రాండ్‌గా లాంచ్ చేశారు. హీరోయిన్స్ శ్రియా శరన్, కేథరిన్ థెరిస్సా, కాజల్ అగర్వాల్, మాళవికా శర్మ, తాన్య హోప్, ఐశ్వర్య కృష్ణ, కుషిత కొల్లాపు, వినాలీ భట్నాగర్, రియా సచ్ దేవ్, కనిక మాన్, పలక్ అగర్వాల్‌తో ఈ కేలండర్‌ను హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. కేలండర్ ఫౌండర్ మనోజ్ కుమార్ కటొకర్, భారతి సిమెంట్స్ మార్కెటింగ్ డైరెక్టర్ రవీందర్ రెడ్డితోపాటు ప్రముఖ సినిమాటోగ్రాఫర్ జ్ఞాన శేఖర్, దర్శకులు కరుణ కుమార్, సుజనా రావు ముఖ్య అతిథులుగా హాజరై తమ విషెస్ తెలియజేశారు. ఈ సందర్భంగా, మై సౌత్ దివా క్యాలెండర్ ఫౌండర్, ఫోటోగ్రాఫర్ మనోజ్ కుమార్ కటొకర్ మాట్లాడుతూ, 'మా క్యాలెండర్‌ను తొమ్మిది ఏళ్లుగా సపోర్ట్ చేస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. 12 మంది హీరోయిన్స్‌తో కూడిన ఈ కేలండర్ అందరికీ నచ్చుతుందని భావిస్తున్నా. మా కేలండర్ ద్వారా ఇప్పటికే కొత్తవారిని మోడల్స్‌గా పరిచయం చేశాం. అలాగే కొంత మంది హీరోయిన్స్‌గా మంచి గుర్తింపును అందుకున్నారు. ఈ ఏడాది మరో ఐదుగురిని ఇంట్రడ్యూస్ చేస్తున్నాం. ఈ జర్నీలో నాకు సపోర్ట్‌గా నిలిచిన మా పార్ట్నర్స్ భారతి సిమెంట్స్, కియారా జ్యుయెలరీ, ఈరా క్లినిక్స్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు" అని చెప్పారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ జ్ఞాన శేఖర్ మాట్లాడుతూ, 'ఈ కేలండర్‌లోని కలర్స్ చాలా బాగున్నాయి. మనోజ్ చాలా డెడికేటెడ్‌గా వర్క్ చేస్తారు' అని చెప్పారు. డైరెక్టర్ కరుణ కుమార్ మాట్లాడుతూ, 'పలాస' మూవీ టైమ్‌లో మనోజ్ నాకు చేసిన సపోర్ట్ మర్చిపోలేనిది. ఆయనతో నాకు ఐదేళ్ల జర్నీ ఉంది.



ఇప్పటికీ నా సినిమాల్లో హీరోయిన్స్ కోసం ఆయన రిఫరెన్స్ తీసుకుంటాను. ఈ సందర్భంగా 'పలాస' చిత్రాన్ని మార్చి 6న రీ రిలీజ్ చేయాలని ప్రకటిస్తున్నాం' అని చెప్పారు. దర్శకురాలు సుజనారావు మనోజ్‌కి బెస్ట్ విషెస్ తెలియజేశారు.

# గణతంత్ర రాజ్యంగా భారత్ వర్ధిల్లాలి: సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి25:** ప్రజాస్వామిక, సార్వభౌమ గణతంత్ర రాజ్యంగా భారతదేశం వర్ధిల్లాలని అందుకు మూలాధారమైన రాజ్యాంగం అమలులోకి వచ్చిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వతంత్ర సమరయోధులు, రాజ్యాంగ నిర్మాతలను స్మరిస్తూ సంవిధానాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రభుత్వం ఏర్పడినప్పటి కాలంలోనే అనేక ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ముఖ్యంగా మహిళల సాధి కారత కోసం వారికి ఉచిత బస్సు సౌకర్యం, రూ.500లకే సిలిండర్, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ సహాయాన్ని రూ.10లక్షలకు పెంపు వంటి సంక్షేమ పథకాలతో పాటు ఉద్యోగాల భర్తీవంటి కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని సిఎం గుర్తుచేశారు.

## పోలీసులు ఎదుట లొంగిపోయిన మహిళామావోయిస్టు

**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాతవార్త:** ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఐపిఎస్ పర్యవేక్షణలో ప్రభుత్వనిషేధిత సిపిఐ మావోయిస్ట్ పార్టీకి చెందిన భద్రాద్రి కొత్తగూడెం మణుగూరు ఏరియాకమిటీకి చెందిన పార్టీ సభ్యురాలు శనివారం పోలీసుల ఎదుట లొంగిపోయారని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం, ఊసూర్ పిఎస్‌పరిధిలోని మల్లంపేట గ్రామానికి చెందిన పార్టీ సభ్యురాలు మడవి మంగ్లీ నవ్య(26),మహేష్ బాబాసాహెబ్, ఓఎస్డి ములుగు ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన మడవి.మంగ్లీ ఈ చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయింది. కొరుగుట్ట గ్రామానికి చెందిన బోటి అనే మిలిషియా కమాండర్ ప్రోత్సాహంతో ఈమే మిలీషియా సభ్యురాలిగా పార్టీలో చేరారు.

## బాండ్ల మీద అప్పు రూ.3.49 లక్షల కోట్లు

### ఈ అప్పులు 2060 నాటికి చెల్లించాల్సిందే

### రాష్ట్ర సర్కార్‌కు స్పష్టం చేసిన రిజర్వ్ బ్యాంక్

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** తెలంగాణ సెక్యూరిటీ బాండ్ల వేలం ద్వారా సేకరించిన అప్పులను 2060 నాటికి పూర్తిగా చెల్లించాల్సి ఉంటుందని రాష్ట్ర సర్కార్‌కు రిజర్వ్ బ్యాంక్ స్పష్టం చేసింది. రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి రాష్ట్ర ప్రభుత్వాలు బాండ్ల ద్వారా బహిరంగ మార్కెట్‌లో చేసిన అప్పులను తిరిగి చెల్లింపులు చేసే విషయమై రిజర్వ్ బ్యాంక్ స్పష్టత నిచ్చింది. జనవరి 2015 నుండి ఈ నెల 15వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వాలు సెక్యూరిటీ బాండ్ల ద్వారా చేసిన మొత్తం అప్పు 3,49,137 కోట్ల రూపాయలుగా ఉన్నట్లు తెలిసింది. ఈ అప్పులన్ని గరిష్టంగా 45ఏళ్ల కాల పరిమితితో సమీకరించారని,ఈ లెక్కన 2060నాటికి వీటన్నింటినీ తీర్చాల్సి ఉంటుందని తాజాగా విడుదల చేసిన ఔట్ స్టాండింగ్‌స్టేట్ గవర్నమెంట్స్ సెక్యూరిటీస్ నివేదికలో తెలిపింది. వచ్చే నాలుగేళ్లలో తెలంగాణ రూ.60,947.18కోట్లు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొంది.

## రాజ్యాంగ నిర్మాతల ఆశయాలు నెరవేర్చేందుకు

### పాలకులు మరింత కృషి చేయాలి

**రాష్ట్ర ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి25:** రిపబ్లిక్ డే, జనవరి 26, సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బిఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు శుభాకాంక్షలు తెలిపారు.స్వతంత్ర భారతదేశంలో ప్రజాస్వామిక స్వయంపాలనను అమలులోకి తెచ్చి, భారతదేశాన్ని సార్వభౌమాధికార, సర్వసత్తాక, గణతంత్ర దేశంగా నిలుపుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 ఏండ్లయిందని కేసీఆర్ అన్నారు.ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని అందించిన రాజ్యాంగ నిర్మాతలకు ఈ సందర్భంగా కేసీఆర్ మరోసారి ధన్యవాదాలు తెలిపారు.



అంత్యక్రియల్లో పాల్గొని సోదరి సకలమ్మకు నివాళులర్పిస్తున్న మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్

## కెసిఆర్ సోదరి సలకమ్మ అంత్యక్రియలు

### హాజరైన మాజీ సీఎం కేసీఆర్

**మేడ్చల్, జనవరి 25. ప్రభాతవార్త:** మాజీ సీఎం కేసీఆర్ సోదరి చీటీ సకలమ్మ అంతక్రియలకు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుతో రాష్ట్ర ప్రముఖ నేతలు పాల్గొని నివాళులర్పించారు. మేడ్చల్ మండలంలోని పూడూర్ మునీరాబాద్ గ్రామాల మద్యలో గల సుభిషి విల్లాలో నివాసముంటున్న సకలమ్మ శుక్రవారం మృతి చెందగా శనివారం ఉద యం స్థానిక స్మశాన వాటికలో అంతక్రియలు జరిగాయి. అంత్యక్రియలకు శనివారం ఉదయమే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కుటుంబ కుటుంబ సభ్యులతో వచ్చారు. మాజీ సీఎం కేసీఆర్ తన సోదరి ఇంటికి వచ్చి ముందుగా నివాళులర్పించారు.అనంతరం ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం ఆయన స్మశానవాటిక వద్దకు అంతక్రియలు పూర్తి అయ్యేవరకు అక్కడనే ఉన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు కవిత, శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, నాయకులు వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, నంది కంటి శ్రీధర్, ఎర్రొళ్ల శ్రీనివాస్, స్థానిక నేతలు నందారెడ్డి, భాస్కర్ యాదవ్, రాజమల్లారెడ్డి, బాబుయాదవ్,గణేష్,భాగ్యరెడ్డి, జగన్‌రెడ్డి, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రిటికల్ మినరల్స్ మైనింగ్‌లో సహకారం

### సింగరేణి, ఐఐటీ మధ్య సమావేశం

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** సింగరేణికి మేథో విజ్ఞానాన్ని, సాంకేతికతను అందించేందుకు ఐఐటీ ముందుకొచ్చింది. బొగ్గు మైనింగ్ రంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి కాలరీస్ లిథియం లాంటి క్రిటికల్ మినరల్స్ రంగంలోకి ప్రవేశించాలన్న ఉద్దేశ్యంతో ఇటీవల రెండు సంస్థల మధ్య ఒప్పందం జరిగిన నేపథ్యంలో హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో శనివారం సంబంధిత అధికారులు సమావేశమయ్యారు.ఈ సమావేశంలో క్రిటికల్ మిన రల్స్ మైనింగ్ రంగంలో సంయుక్త పరిశోధన, అభివృద్ధి ప్రాజెక్టులపై చర్చ జరిగింది.క్రిటికల్ మినరల్స్ రంగంలోకి ప్రవేశించేందుకు సింగరేణి చేస్తున్న ప్రయత్నాలకు హైదరాబాద్ ఐఐటీపూర్తి సహకారం అందిస్తుందని ఆ సంస్థ డైరెక్టర్ బి.ఎస్.మూర్తి ఈ సందర్భంగా సింగరేణి సిఎండి ఎన్ బలరామ్‌కు హామీ ఇచ్చారు.

## ఇద్దరికి కీర్తిచక్ర, 14మందికి శౌర్యచక్ర అవార్డులు

**న్యూఢిల్లీ, జనవరి25:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్రం కీర్తిచక్ర, శౌర్య చక్ర అవార్డులను ప్రకటించింది వీటితోపాటే 93 గ్యాలంట్రీ అవార్డులను కూడా రాష్ట్రపతిద్రౌపది ముర్ము ఆమోదించారు. త్రివిధదళాలకుచెందినవారిని గ్యాలంట్రీ అవార్డులకు ఎంపికచేస్తున్నసంగతి తెలిసిందే. కీర్తిచక్ర అవార్డుకు ఒకరు, ముగ్గురినిశౌర్యచక్ర అవార్డులకు మరణానంతరం ఎంపికచేసారు. పంజాబ్‌రెజిమెంట్‌కు చెందిన 22 రాష్ట్రా రైఫిల్స్‌లోపనిచేస్తున్న మేజర్‌మంజిత్‌కు కీర్తిచక్ర అవార్డు లభించింది. ఆర్టిలరీ రెజిమెంట్‌కుచెందిన నాయక్ దిల్వార్ ఖాన్‌కు మరణానంతరం కీర్తిచక్ర అవార్డునిచ్చారు. ఇక శౌర్యచక్ర అవార్డుల్లో రాష్ట్రీ రైఫిల్స్‌నుంచి యాంటి టెర్రిస్టు ఆపరేషన్‌లో పాల్గొన్న మేజర్ ఆశిష్ దహియాతోపాటు మేజర్‌కునాల్, మేజర్‌సతేందర్‌ధంకర్, కెప్టెన్ దీపక్‌సింగ్, అసిస్టెంట్ కమాండెంట్ ఏషెన్‌థంగ్‌నికాన్, సుబేదార్ వికాస్ తోమర్, సుబేదార్ మోహన్‌రామ్, హవల్దార్‌రోహిత్‌కుమార్,హవిల్దార్‌ప్రకాష్ తమంగ్‌లకు శౌర్యచక్ర అవార్డులు లభించాయి. వీరుకాకుండా 93 మందికి ఎయిర్‌ఫోర్స్, ఆర్మీ, నావికాదళాలనుంచి అత్యున్నతపురస్కారాలను ప్రకటించారు.

# అలరించిన 'భారత్‌మాత హారతి'ర్యాలీ

### నేటి నుంచి వచ్చే రిపబ్లిక్‌డే దాకా యాత్రకొనసాగింపు: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్ (బేగంపేట), జనవరి 25,ప్రభాతవార్త:** నెక్లెస్ రోడ్డులో ఆదివారం జరుగనున్న భారత మాత మహా హారతి కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం ప్రసాద్ ఐ మ్యాక్స్ నుంచి నెక్లెస్ రోడ్డు వరకు జరిగే విగ్రహ ఊరేగింపు కార్యక్రమంలో కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి పాల్గొన్నారు. భారతమాత విగ్రహం ఊరేగింపు ర్యాలీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ట్రాక్టర్ ను డ్రైవ్ చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున బీజేపీ కార్యకర్తలు హాజరయ్యారు.భారత మాత హారతి కార్యక్రమంలో భాగంగా ర్యాలీ అనంతరం నెక్లెస్‌రోడ్డులోని కార్యక్రమ ప్రాంగణంలో భరతమాత విగ్రహాన్ని ఏర్పాటు చేసారు.అనంతరం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేసారు.ప్రతి ఏటా గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించే భారత మాత మహా హారతిని ఈ సారి కూడా అంతే వైభవంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలియజేసారు. ఆదివారం నుంచి ఈ యాత్రను ప్రారంభించి వచ్చే ఏడాది 2026 జనవరి 26వరకు నిర్వహిస్తామని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు,కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ హాజరు అవుతారని అన్నారు. గతంలో కూడా అనేక మంది ప్రముఖులు హాజరయ్యారని అన్నారు. ఈ సారి కూడా వారం దరూ హాజరవుతారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేసారు.దేశ ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని కిషన్ రెడ్డి స్పష్టం చేసారు.



భారత మాత హారతి ర్యాలీలో ట్రాక్టర్ నడుపుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

# యువత ఓటుహక్కు వినియోగించుకోవాలి

### తెలంగాణ రాష్ట్ర గవర్నరు జిష్ణుదేవ్ వర్మ

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జనవరి 25 ప్రభాతవార్త:** 18 ఏళ్లు నిండిన ప్రతీఒక్క యువత ఓటరుగా తమ పేరును నమోదు చేసుకొని ఎన్నికల్లో తమవంతు బాధ్యతగా ఓటుహక్కు వినియోగించుకొని ప్రజాస్వామ్యానికి ప్రగతి బాటలు వేయాలని తెలంగాణ రాష్ట్ర గవర్నరు జిష్ణుదేవ్ వర్మ సూచించారు. శనివారం ఉదయం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో జరిగిన 15వ జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ తెలంగాణ ఎన్నికల కమిషనర్ ఐ.రాణి కుము దిని, రాష్ట్ర చీఫ్ ఎన్నికల అధికారి సి.సుద ర్శన్‌రెడ్డి, హైదరాబాద్ జిల్లా అదనపు ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, జిహెచ్ఎంసి కమిషనర్ ఇలాంబర్తి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా స్టేట్ ఐకాన్ లఘుచిత్రాన్ని తిలకించారు.

అనంతరం గవర్నరు మాట్లాడుతూ 15వ ఓటరుగా నమోదు చేసుకొన్న పలువురికి ఎన్నికల గుర్తింపు కార్డులను అందజేశారు. అవార్డులు అందుకున్న అధికారు లలో రాజర్షి షా, ఆశీష్ సంగవాన్, వెంకటేష్, పి.ప్రవీణ్య, అనుదీప్





గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ నుండి అవార్డు అందుకుంటున్న పోలీస్ ఉన్నతాధికారి తదితర అతిథులు

జాతీయ ఓటరు దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉం దన్నారు. సభకుముందు భారత చీఫ్ ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ వీడియో సందేశాన్ని అందించారు.కొత్తగా దురిశెట్టి, బి.రాహుల్, అగర్వాల్, రమణకుమార్, జితేందర్‌రెడ్డి, జగదీ శ్వర్‌రెడ్డి, బి.తిరుపతి, శ్రీనివాస్‌రెడ్డి, విజయ కుమార్ తదితరులున్నారు.

# తిలక్ వర్మ జోష్‌తో రెండో మ్యాచ్ భారత్ కైవశం

### 2-0తో ఇంగ్లండ్‌పై భారత్ ఆధిక్యం

**చెన్నై, జనవరి 25:** చెన్నైవేదికగా ఇంగ్లండ్‌తో ఉత్కంఠభరితంగాసాగిన రెండో టి20 మ్యాచ్‌లో కూడా భారత్ విజయం సాధించింది. చివరి ఓవర్ వరకూ విజయం దోబూచులాటగా సాగిన ఈమ్యాచ్‌లో చివరకు భారత్ గెలిచింది. తొలుత బ్యాటింగ్‌చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లనష్టానికి 165 పరుగులు చేసింది. అనంతరం ఒక మోస్తరు లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా మరో 4 బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించింది. తిలక్‌వర్మ అర్ధ సెంచరీతో అజేయంగా నిలిచి జట్టును ఒంటిచేత్తో గెలిపించాడు. భారత్‌కు అద్భుత విజయం ఇచ్చి ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. టాస్‌ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్‌కు అర్షదీప్‌సింగ్ ఆదిలోనే షాక్ ఇచ్చాడు. తొలి ఓవర్‌లోనే ఫిలిప్ సాల్ట్‌ను ఔట్ చేసాడు. మరో ఓపెనర్ బెన్‌డకెటన్ కూడా ఎక్కువసేపు క్రీజులో ఉండలేకపోయాడు. ఈ దశలో కెప్టెన్ జోస్‌బట్లర్(45) నిలబడి రాణించాడు. ఇతర బ్యాటర్లసాయంతో స్కోరుబోర్డును 150 పరుగుల మార్కు దాటించాడు. తుది జట్టులో చోటు సంపాదించిన బ్రైడెన్‌కేర్‌నస 31, జెమీ స్మిత్ 22లు రాణించడంతో ఇంగ్లండ్ 20 ఓవర్లలో 9వికెట్లనష్టానికి 165 పరుగులుచేసింది. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి రెండు, అక్షర్ పటేల్ రెండు వికెట్లుతీస్తే అర్షదీప్‌సింగ్, హార్ధిక్ పాండ్యా, వాషింగ్టన్ సుందర్, అభిషేక్‌శర్మలు ఒక్కో వికెట్ చొప్పున తీసారు. 166 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. గత మ్యాచ్ హీరో అభిషేక్‌శర్మ 12తో పాటు సంజూశాంసన్ ఐదు, సూర్యకుమార్ యాదవ్12, ధ్రువ్‌జురేల్ నాలుగు, హార్ధిక్ పాండ్యా ఏడు పరుగులతో పూర్తిగా విఫలం అయి 78 పరుగులకే ఐదు వికెట్లు నష్టపోయింది. ఈ దశలో టెయిలెండర్లతో కలిసి తెలుగు క్రికెటర్ తిలక్ వర్మ జట్టును గెలిపించాడు. 55 బంతుల్లో 72పరుగులతో నాటౌట్‌గా నిలిచి భారత్‌కు విజయం తెచ్చాడు. మూడో టి20 మ్యాచ్ ఈనెల 28న రాజ్‌కోట్ వేదికగా జరగనున్నది.





జస్టిస్ జగదీష్ సింగ్ ఖేహర్ (పద్మవిభూషణ్)



వాసుదేవన్ నాయర్ (పద్మవిభూషణ్)



నల్లి కుప్పుస్వామి శెట్టి (పద్మ భూషణ్)



ఒసాము సుజికీ (పద్మ భూషణ్)



ఎ.సూర్యప్రకాష్ (పద్మ భూషణ్)



పంకజ్ ఉదాస్ (పద్మ భూషణ్)

# బాలకృష్ణకు పద్మభూషణ్, నాగఫణిశర్మకు పద్మశ్రీ

### డి.నాగేశ్వర్ రెడ్డి సహా 7 గురికి పద్మవిభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ, రెండు తెలుగు రాష్ట్రాలకు ఏడు 'పద్మ'పురస్కారాలు

**న్యూఢిల్లీ, జనవరి 25:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం 2025 సంవత్సరానికిగాను పద్మ పురస్కారాలనుప్రకటించింది. వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి ఈ ప్రతిష్టాత్మక అవార్డులకు ఎంపికచేసింది.రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటుచేసే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వీరందరికీ స్వయంగా ఈపురస్కారాలను అందచేస్తారు. మొత్తం 139 మందిని పద్మ అవార్డులకు ఎంపికచేస్తే వారిలో ఏడుగురికిపద్మవిభూషణ్, 19 మందికి పద్మభూషణ్ పురస్కారాలు లభించాయి. వీరుకాకుండా 113 మందికి పద్మశ్రీ అవార్డులు లభించాయి. వీరిలో 23 మంది మహిళలున్నారు. పది మంది విదేశీ ప్రముఖులు కాగా 13 మందికి మరణానంతరం పురస్కారాలు ప్రకటించారు.

**పద్మవిభూషణులు వీరే:** తెలంగాణలోని ఏసియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎ ంటరాలజీ అధినేత డాక్టర్ దువ్వూరి నాగేశ్వరరెడ్డికి పద్మవిభూషణ్‌పురస్కారం వరించింది. చండీఘర్‌కు చెందిన రిటైర్డ్ జస్టిస్‌జగదీష్‌సింగ్ ఖేహర్‌కు ప్రజావ్యవహారాలు విభాగంలో లభిస్తే గుజరాత్‌కు చెందిన కుముదిని రజినికాంత్ లఖియాకు కళలవిభాగంలో లభించింది. ఇదేవిభాగంలో కర్ణాటకకు చెందిన లక్ష్మీనారాయణ సుబ్రహ్మణియన్‌కు కూడా లభించింది. ఇక సాహిత్యం, విద్యకు సంబంధించి కేరళకు చెందిన ఎంటి వాసుదేవన్ నాయర్‌కు మరణానంతరం పురస్కారం లభించింది. అలాగే వాణిజ్యం పరిశ్రమకు సంబంధించి జపాన్‌కు చెందిన ఒసాము సుజుకికి మరణానంతర పురస్కారం అందించారు.అలాగే బీహార్‌కు చెందిన శారదా సిన్హాకు కూడా కళల విభాగంలోమరణానంతర పురస్కారం లభించింది.

**19 మందికి పద్మభూషణ్:**ఇకపద్మభూషణ్‌పురస్కారాలకు సంబంధించి నలుగురికి మరణానంతరం పద్మభూషణ్ పురస్కారాలు ప్రకటించారు. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌నుంచి చలనచిత్రరంగంలో విశేష సేవలందించినందుకుగాను ప్రముఖనటుడు దివంగత ముఖ్యమంత్రి తనయుడు ప్రస్తుత ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ పురస్కారం ప్రకటించారు. ఆయనతోపాటు మాదిగహక్కులపరిరక్షణకు నిరంతర పోరాటంచేసిన మాదిగరిజర్వేషన్ పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణమాదిగకు పద్మశ్రీ పురస్కారం వరించింది. ఇక పద్మభూషణ్‌పరంగాచూస్తే సాహిత్యం విద్య, జర్నలిజంలో కర్ణాటకకు చెందిన ఎ సూర్యప్రకాష్, కర్ణాటకనుంచి నటుడు అనంత్‌నాగ్, దేశరాజధానిఢిల్లీనుంచి సాహిత్యం విద్యవిభాగంలో బిబేక్ దేబ్రాయ్‌కు మరణానంతరం లభించింది. అస్సాంలో జతిన్‌గోస్వామి, కేరళ వైద్యుడు జోస్ చాకో పెరియప్పురం, ఎన్సీటీ ఢిల్లీకి చెందిన కైలాష్ నాథ్ దీక్షిత్, మహారాష్ట్రకు చెందిన మనోహర్ జోషిలకు వరించింది. జోషికి మరణానంతరం అవార్డునుప్రకటించారు. వర్తకం పారిశ్రామిక రంగంలో తమిళనాడునుంచి నల్లికుప్పుస్వామిచెట్టి కేరళనుంచి క్రీడావిభాగంలో పిఆర్‌శ్రీజేష్, గుజరాత్‌కు చెందిన పంకజ్‌పటేల్‌మహారాష్ట్రకు చెందిన దివంగత కళాకారుడు పంకజ్ ఉధాస్‌కు ఉత్తరప్రదేశ్‌కు చెందిన రామ్ బహాదుర్‌రాయ్‌కు సాహిత్యం, విద్య,జ ర్నలిజంలలో పద్మభూషణ్ పురస్కారాలు వరించాయి. సంఘసేవలో సాధ్విరితంబర, తమిళనాడుకు చెందిన ఎస్ అజిత్‌కుమార్, మహారాష్ట్రనుంచి శేఖర్‌కపూర్, తమిలనాడునుంచిశోభన చంద్రకుమార్, బీహార్‌నుంచి ప్రజావ్యవహారాల్లో దివంగతనేత సుశీల్‌కుమార్‌మోడీ, అమెరికాకు చెందిన వినోద్‌ధామ్‌కు సైన్స్ ఇంజనీరింగ్‌లలో పద్మభూషణ్ పురస్కారాలను కేంద్రంప్రకటించింది.

**113 మందికి పద్మశ్రీ పురస్కారాలు:** ఇక పద్మశ్రీ పురస్కారాలపరంగా మొత్తం 113 మందిని ఎంపికచేసారు. ఒడిశాకు చెందిన అద్వైత చరణ్ గడనాయక్, మహారాష్ట్రకు చెందిన అచ్యుత్ రామచంద్రపాలవ్‌లకు కళల్లో లభించింది. ఇక అమెరికాకు చెందిన అజయ్‌విభట్‌కు సైన్స్ ఇంజనీరింగ్‌లోను, అస్సాంకు చెందిన అనిల్‌కుమార్ బోరోకు సాహిత్యం విద్య,కళల్లో పశ్చిమబెంగాల్‌కు చెందిన అరిజిత్‌సింగ్‌మహారాష్ట్రనుంచి వాణిజ్యంపరిశ్రమల్లో అరుంధతీ భట్టాచార్య, త్రిపురనుంచి సాహిత్యంలో అరుణోదయ్‌సాహా, కెనడాకు చెందిన అరవింద్‌శర్మలకు సాహిత్యంలో పద్మశ్రీ వరించింది. ఒడిశా వైదుయడు అశోక్‌కుమార్ మహాపాత్రకువైద్యంలోను, యుపినుంచి అశుతోష్‌శర్మకు సైన్స్ ఇంజనీరింగ్‌లోనూ కళల్లో మహారాష్ట్రకు సంబందించి అశ్వినిభిడే దేశ్‌పాండే, రాజస్థాన్‌నుంచి బైజ్‌నాథ్‌మహారాజ్‌కు ఆధ్యాత్మిక రంగంనుంచి పద్మశ్రీ లభించింది. ఇక ఢిల్లీనుంచి బ్యారీ గాడ్‌ఫ్రేజాన్, రాజస్థాన్‌నుంచి బేగం బాతూల్, ఢిల్లీనుంచి భరత్‌గుప్త్, మద్యప్రదేశ్‌నుంచి బేరుసింగ్ చౌహాన్‌లకు పద్మశ్రీ లభించగా బీహార్‌నుంచి భీమ్‌సింగ్ భవేష్, కర్ణాటకనుంచి భిమవ్వదొడ్డబాలప్ప షిల్లేఖ్యతరాకు కళల్లోను అవార్డు వరించింది. ఎంపినుంచి భుదేంద్రకుమార్‌జైన్, ఢిల్లీనుంచి సిఎస్ వైద్యనాథన్, మహారాష్ట్రనుంచి చైత్రం దేవ్‌చంద్‌పవార్‌లకు లభిస్తే దివంగతనేత చంద్రకాంత్‌సేథ్,గుజరాత్‌కు చెందిన పురావస్తువిభాగంలో చంద్రకాంత్ సోంపురలను పద్మశ్రీ పురస్కారం లభించింది. ఫ్రాన్స్‌నుంచి సైన్స్ ఇంజనీరింగ్‌లో చేతన్ ఇ చిట్నిస్, మేఘాలయకు చెందిన డేవిడ్ ఆర్ స్యీమిలేహ్, ఒడిశా కళాకారుడు దుర్గాచరణ్ రణ్‌బీర్, జమ్ముకాశ్మీర్‌నుంచి ఫరూక్ అహ్మద్‌మీర్,యూపినుంచి గణేశ్వర్‌శాస్త్రి ద్రవిడ్, అసానసంనుంచి గీతా ఉపాధ్యాయ్‌లకు కళలు, సాహిత్యం, విద్యలో పద్మశ్రీ లభించింది. బెంగాల్‌నుంచి గోకుల్ చంద్రదాస్, తమిళనాడునుంచి గురువాయూర్ దొరై, మద్యప్రదేశ్‌నుంచి హరిచందన్‌సింగ్ భాట్టి హిమాచల్‌ప్రదేశ్‌నుంచి హరిమాన్‌శర్మ, పంజాబ్‌నుంచి హర్జీందర్‌సింగ్ శ్రీనగర్ వాలే, క్రీడల్లో హర్యానానుంచి హర్వీందర్‌సింగ్‌కు రాగా కర్ణాటక కళాకారుడు హసన్‌రఘుకు పద్మశ్రీ వచ్చింది. బీహార్‌వైద్యుడు హేమంత్‌కుమార్, యూపికి చెందిన హృదయనారాయణ్ దీక్షిత్,ఉత్తరాఖండ్‌కు చెందిన దివంగత ప్రతినిధి హగ్ కొల్లీన్ గాంట్జర్‌కు జర్నలిజంలోను అవార్డులు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాహితీవేత్త కెఎల్‌కృష్ణ, కేరళకు చెందిన కె ఓమనకుట్టి అమ్మ, దివంగత సివిల్‌సర్వీస్ ప్రతినిధి బీహార్‌కు చెందిన కిశోర్‌కునాల్, నాగాలాండ్‌నుంచి వ్యవసాయంలో హాంథింగ్,తమిళనాడునుంచి లక్ష్మీపతి రామ సుబ్బయ్యర్ పద్మశ్రీలులభించాయి. గోవాకు చెందిన లిబియా లోబో సర్దేశాయి, తమిళనాడు ఎండి శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మాడుగుల నాగపణిశర్మ, జార్ఖండ్‌నుంచి మహాబీర్ నాయక్, బెంగాల్‌నుంచి మమతా శంకర్,తెలంగాణనుంచి ప్రజావ్యవహారాల్లో మందా కృష్ణమాదిగ, మహారాష్ట్రలో సాహితీవేత్త మారుతిభుజంగరావు చితం పల్లి, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కళాకారుడు దివంగత మిరియాల అప్పారావు, బెంగాల్‌నుంచి నాగేంద్రనాథ్‌రాయ్,యూపినుంచి నారాయణ్ భూలయ్‌భాయ్‌కు మరణానంతరం అవార్డు లభించింది.

# నేడు మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు బంద్

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్సవాల సందర్భంగా ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లను మూసివేస్తూ పోలీసు శాఖ ఆదేశాలు జారీ చేసింది. మిలటరీ క్యాంటీన్లు, కల్లు దుకాణాలు కూడా ఆదివారం మూసి వుంచుతారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసిలకు టిక్కెట్లు ఇవ్వాలి

**బిసి మేధావులు ఉద్యోగ,ఉపాధ్యాయ కులసంఘాల సమావేశం డిమాండ్**

**హైదరాబాద్ (నాంపల్లి), జనవరి 25 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్రంలో మార్చి నెలలో జరగబోయే శాసనమండలి పట్టభద్రులు, ఉపాధ్యాయుల కోటాకింద జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తోపాటు ఇతర రాజకీయ పార్టీలు కూడా బిసిలకు జనాభా ప్రాతిపదిక టికెట్లు కేటాయించాలని, లేనిపక్షంలో ఆయా పార్టీలకు రాజకీయ పతనం, సమాధి తప్పదని వందలాదిమంది ప్రముఖులతో పెద్దయెత్తున సాగిన సమావేశం పలు సంయుక్తంగా హెచ్చరించారు. రాష్ట్రంలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసి అభ్యర్థులను పూల రవీందర్, ప్రసన్న హరికృష్ణలను బరిలో దింపుతున్నట్లు బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ప్రకటించారు. ఈ మేరకు శనివారం మధ్యాహ్నం లకిడీ కాపుల్‌లో జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో శాసనమండలి ఎన్నికలు బిసిల పాత్రపై పలువురు పాల్గొని ప్రసంగించారు.



రాష్ట్ర మహాసభ సమావేశంలో మాట్లాడుతున్న బృందా కరత్

## ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

### సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కరత్

**సంగారెడ్డి బ్యూరో జనవరి 25 ప్రభాతవార్త :** రైతులు, కార్మికులు పేద బడుగు బలహీన వర్గాల హక్కుల కొరకు నిరంతరం పోరాటం చేసేది సిపిఎం పార్టీని సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యురాలు బృంద కరత్ అన్నారు. సిపిఎం నాల్గవ రాష్ట్ర మహాసభలు శనివారం సంగారెడ్డి లో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బృందాకారత్ మాట్లాడుతూ ఎంతోమంది పోరాటయోధుల త్యాగ ఫలితమే, సిపిఎం ముందుకు నడిపిస్తున్నాయని అన్నారు. పెట్టుబడిదారులకు రాయితల కొరకు బడ్జెట్లో 3 లక్షల కోట్లు కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, గత 8 సంవత్సరాల కాలంలో 12 లక్షల రూపాయల రాయితీలను పెట్టుబడిదారులకు ఇచ్చిందని అన్నారు. కానీ అంగన్వాడి వర్కర్లకు మధ్యాహ్న భోజన కార్మికులకు ఆశా వర్కర్లకు ఇతర వర్గాల ప్రజలకు మేలు చేసే ఆలోచన చేయలేదని అన్నారు. సంగారెడ్డి జిల్లాలో సిపిఎం చేపడుతున్న ప్రజా సమస్యలపై పోరాటం అభినందనీయమని అన్నారు. 12,500 ఎకరాల గురించి పోరాటం చేయడం అద్భుతం అని అన్నారు. సమావేశంలో సిపిఎం నాయకులు బీవీ రాఘవులు తమ్మినేని వీరభద్రం. రాములు వీరయ్య. నాగయ్య పాల్గొన్నారు.



## స్వచ్ఛంద సంస్థకు స్కూలు బస్సు అందించిన ఎల్ఐసీ

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** మేడ్చల్‌లోని స్ఫూర్తి ఫౌండేషన్‌కు ఎల్ఐసీ స్కూల్ బస్సు అందించింది. శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ తేజస్వినికి ఎల్ఐసీ జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ స్కూల్ బస్సును అందజేశారు. ఈ సందర్భంగా పునీత్ కుమార్ మాట్లాడుతూ ఎల్ఐసీ గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ 2006 సంవత్సరంలో స్థాపించబడి విద్య మరియు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. ఆసుపత్రులు, పాఠశాల భవనాలు, లైబ్రరీ, కంప్యూటర్ సెంటర్, వృద్ధాశ్రమాలు, హాస్టల్ భవనాలు మొదలైన వాటి నిర్మాణాలకు సహకారాన్ని అందించినట్లు చెప్పారు. ఎల్ఐసీ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడానికి ఫౌండేషన్‌తో కలిసి పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీవ్యాల్ మాట్లాడుత, ఈ పాఠశాలలో 180 మంది విద్యార్థులు ఉన్నారని, వారిలో 60 మంది అనాథలు క్యాంపస్‌లోనే ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామయ్య, మధుసుధన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

### స్విస్ కంపెనీలను కోరిన మంత్రి శ్రీధర్‌బాబు





**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి25:** భారత్‌లో పరిశ్రమలను స్థాపించేందుకు అన్ని రకాలుగా తెలంగాణ అనుకూల రాష్ట్రమని, ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. శనివారం జూరిచ్ ఇన్నోవేషన్ పార్క్ వద్ద 40కి పైగా స్విస్ కంపెనీల ప్రతినిధులతో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూల పరిస్థితులు, ప్రభుత్వం తరఫున అందించే ప్రోత్సాహకాలను ఆయన పారిశ్రామికవేత్తలకు వివరించారు. కార్యక్రమంలో స్విస్ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు నికోలస్ గుగ్గర్, భారత్‌లో స్విట్జర్లాండ్ రాయబారి హెచ్‌ఈ మాయా టిస్సాఫీ తదితరులు పాల్గొన్నారు.

## సినిమాటోగ్రఫీ చట్టం ప్రకారం నడుచుకోవాల్సిందే

### బెనిఫిట్ షోల అనుమతిపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** తెలంగాణలో కొత్త సినిమాల విడుదల సందర్భంగా ప్రదర్శించే బెనిఫిట్ షోలపై హైకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. బెనిఫిట్ షోల అనుమతి విషయంలో ప్రభుత్వం సినిమాటోగ్రఫీ చట్టం ప్రకారం నడుచుకోవాలని స్పష్టం చేస్తూ విచారణను వాయిదా వేసింది. ప్రభుత్వం తరుపు న్యాయవాది వాదనలు విన్న హైకోర్టు సినిమాటోగ్రఫీ చట్టం ప్రకారం అర్ధరాత్రి 1.30గంటల నుంచి ఉదయం 8.40 గంటల మధ్య ఎలాంటిషోలకు అనుమతివద్దని, అలాగేఈకేసులో తదుపరి విచారణ ఫిబ్రవరి 21వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది.

## ముగిసిన ఎస్సీ వర్గీకరణ అధ్యయన పర్యటన

### ఫిబ్రవరి మొదట్లో ఏక సభ్య కమిషన్ నివేదిక

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ, వారి స్థితి గతుల అధ్యయనం కోసం ప్రభుత్వం నియమించిన జస్టిస్ షమీమ్ అక్తర్ ఆధ్వర్యంలోని ఏక సభ్య కమిషన్ తన విచారణను ముగించింది. రాష్ట్ర వ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో ఉమ్మడి జిల్లాల్లో పర్యటించి తమ బహిరంగ విచారణను పూర్తి చేసింది. కమిషన్ బహిరంగ విచారణలో 9వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. ఇందులో సాంఘిక సంక్షేమ శాఖకు 2 వేలు, కమిషన్ ఏర్పాటైన తర్వాత మరో 2 వేలు, జిల్లాల్లో 5 వేలకుపైగా దరఖాస్తులు అందాయి. వీటిలో ఎక్కువ భాగం తాము ఉన్నత విద్యకు దూరం అవుతున్న అంశం చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో ఎస్సీ కులాల వర్గీకరణకు సంబంధించి ప్రభుత్వానికి పూర్తి నివేదికను ఫిబ్రవరి మొదటి వారంలో అందజేసేందుకు కమిషన్ కసరత్తు ప్రారంభించింది. ఉద్యోగ నియామకాలకు సంబంధించి నోటిఫికేషన్లు జారీ చేసేందుకు ఈ నివేదిక కీలకం కావడంతో తమకు ఇచ్చిన గడువు లోపే నివేదికను అందజేసేందుకు సిద్ధంగా ఉన్నామని అధికారులు వెల్లడించారు.

# భారత్ స్టార్‌ల మధ్య పోటీ





## డేంజర్‌లో ముగ్గురు ఆటగాళ్ల కెరీర్

## టీ20లో ఇకపై వీరి రీఎంట్రీ డౌట్

**న్యూఢిల్లీ:** భారత జట్టులో స్థానం సంపాదించడం ఎల్లప్పుడూ కష్టమే. టీమిండియాలో చోటు కోసం ఎంతోమంది ప్లేయర్లు ఎదురుచూస్తున్నారు. ఐపీఎల్ వచ్చినప్పటి నుంచి ఆటగాళ్ల మధ్య చాలా పోటీ ఉంది. ఇప్పుడు ప్రతి స్థానానికి అనేక ఎంపికలు ఉన్నాయి. అందుకే ప్రతి ఆటగాడు తన స్థానాన్ని కాపాడుకోవడానికి స్థిరమైన ఆటను ప్రదర్శించాల్సిన అవసరం ఏర్పడింది. ఇప్పటికే స్థానం సంపాదించిన ప్లేయర్లు తమ స్థానాన్ని కాపాడుకోవడానికి తంటాలు పడుతున్నారు. రీప్లేస్‌మెంట్స్‌గా ఎంపికైన ఆటగాళ్లు టీ20 టీమ్‌లో తమకు వచ్చిన అవకాశాలను చక్కగా ఉపయోగించుకున్నారు. అందుకే వారు ఇప్పుడు ప్రధాన ఆటగాళ్లకు సమస్యగా మారారు. ఎందుకంటే, ఇప్పుడు వారి పునరాగమనం అంత సులభం కాదు.

ఈ క్రమంలో ప్రస్తుతం టీ20 జట్టులో తిరిగి రీ ఎంట్రీ ఇచ్చేందుకు కష్టపడుతున్న ముగ్గురు ఆటగాళ్ల గూర్చి తెలుసుకుంటే టీమిండియాలో సంజు శాంసన్‌కు, రిషబ్ పంత్‌కు మధ్య పోటీ ఎదురైంది. సంజు రాకతో రిషబ్ పంత్ రీ ఎంట్రీని కష్టంగా మార్చుతోంది. టెస్టు ఫార్మాట్‌లో రిషబ్ పంత్ సాధించినంత విజయాలు వన్డే, టీ20ల్లో అందుకోలేకపోయాడు. అయినప్పటికీ, టీ20లో ఈ ఆటగాడిపై భారత్ నిరంతరం విశ్వాసం వ్యక్తం చేసింది. అయితే, ఇప్పుడు టీమిండియాకు సంజూ శాంసన్ రూపంలో అద్భుతమైన వికెట్ కీపర్ కం బ్యాట్స్‌మెన్ దొరికాడు. శాంసన్‌కి ఇప్పుడు రెగ్యులర్ అవకాశాలు అందుకుంటూ ఓపెనర్‌గా దూసుకుపోతున్నాడు. గతేడాది కూడా ఈ ఫార్మాట్‌లో భారత్ తరపున మూడు సెంచరీలు సాధించాడు. ఇలాంటి పరిస్థితుల్లో సాధారణ రికార్డు ఉన్న పంత్ మళ్లీ టీ20 జట్టులోకి రావడం అంత సులువు కాదు.

ఇక యశస్వి జైస్వాల్‌కు అభిషేక్ శర్మ నుండి ఇబ్బందులు పెరుగుతున్నాయి. యశస్వి ఒకప్పుడు టీ20లో క్రమం తప్పకుండా ఆడేవాడు. అయితే కొంతకాలంగా అతను కూడా భారతదేశం కోసం పొట్టి ఫార్మాట్‌లో ఆడలేదు. అతని స్థానంలో అభిషేక్ శర్మకు అవకాశం లభిస్తోంది. ఈ ఆటగాడు తన ప్రదర్శనతో నిరంతరం అందరినీ ఆకట్టుకుంటున్నాడు. అభిషేక్‌కు ఆరంభం నుంచి వేగంగా పరుగులు సాధించే సత్తా ఉంది. తాజా ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టీ20 అద్భుత ప్రదర్శన చేశాడు. ఇటువంటి పరిస్థితిలో ఇప్పుడు యశస్వి తిరిగి రావడానికి అభిషేక్ సవాలును అధిగమించవలసి ఉంటుంది. కాగా కుల్దీప్ యాదవ్‌కు వరుణ్ చక్రవర్తి ముప్పుగా తయారయ్యాడు.

చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ చివరిసారిగా గతేడాది ప్రపంచ కప్ ఫైనల్లో భారత్ తరపున టీ20 మ్యాచ్ ఆడాడు. ఆ తర్వాత అతనికి టీ20 జట్టులో అవకాశం రాకపోవడంతో ఇప్పుడు వరుణ్ చక్రవర్తి అతనికి పెద్ద ముప్పుగా మారాడు. వరుణ్ తిరిగి వచ్చినప్పటి నుంచి, అతను విధ్వంసం సృష్టిస్తున్నాడు. ప్రధాన స్పిన్నర్‌గా తన స్థానాన్ని దాదాపుగా సుస్థిరం చేసుకున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో కుల్‌దీప్‌కు పునరాగమనం అంత సులువు కాదు.



## రెండో టెస్టులో.. పాకిస్థాన్ శుభారంభం

### 163 పరుగులకే వెస్టిండీస్ ఆలౌట్

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో రెండో టెస్టులో భాగంగా జరిగిన మ్యాచ్‌లో పాకిస్తాన్ శుభారంభం చేసింది. పాక్ బౌలర్ల ధాటికి వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 163 పరుగులకే ఆలౌట్ అయింది. పాకిస్తాన్ బౌలర్ల దెబ్బకు విండీస్ బ్యాటింగ్ ఆర్డర్ పేకమేడలా కుప్ప కూలింది. ముల్తాన్ వేదికపై శనివారం రెండో టెస్టు మొదలైంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన వెస్టిండీస్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే పాకిస్తాన్ స్పిన్నర్లు ఆది నుంచే విండీస్ బ్యాటర్లకు చుక్కలు చూపించారు. టెయిలెండర్ గుడకేశ్ మోటీ (55) అర్ధ శతకంతో చెలరేగగా, కేమార్ రోచ్ (25), జామెల్ వారికన్ (36 నాటౌట్) రాణించారు. టాప్, మిడిలార్డర్లో కలిపి కేవెం హాడ్జ్ (21) ఒక్కడే డబుల్ డిజిట్ స్కోరు సాధించాడు. ఓపెనర్ మికైల్ లూయిస్ (4)ను కశిఫ్ అలీ పెవిలియన్‌కు పంపగా, సాజిద్ ఖాన్ వన్డౌన్ బ్యాటర్ ఆమిర్ జాంగూ (0)ను రెండో వికెట్‌గా వెనక్కి పంపాడు. ఈ క్రమంలో 10వ ఓవర్లో తన వికెట్ల వేట మొదలుపెట్టిన నొమన్ అలీ తొలుత కెప్టెన్ క్రెగ్ బ్రాత్‌వైట్ (9)ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. అనంతరం సాజిద్ ఖాన్ అథనాజ్ (0)ను ఔట్ చేయగా, నోమన్ అలీ మరోసారి యాక్షన్‌లోకి దిగాడు. విండీస్ ఇన్నింగ్స్‌లో 12వ ఓవర్ మొదటి బంతి నుంచే చెలరేగిన ఈ వెటరన్ స్పిన్నర్ వరుస బంతుల్లో జస్టిన్ గ్రీవ్స్ (1), టెవిన్ ఇమ్లాచ్ (0), కెవిన్ సిన్‌క్లెయిర్ (0)లను అవుట్ చేశాడు.

**వాణిజ్యం**

## పసిడి ధరలు ఆల్‌టైమ్ రికార్డ్!

**ముంబై, జనవరి 25:** ట్రంప్ జమానాలో బంగారం ధరలు ఊపందుకున్నాయి. వచ్చే 6 నెలల వరకు బంగారం రేట్లు అస్థిరంగా కొనసాగు తాయని అంచనా వేస్తున్నారు. అప్పటివరకు అధిక ధరలు కొనుగోళ్లపై ప్రభావం చూపిస్తాయని పేర్కొంటున్నారు. ఇన్వెస్టర్లకు మాత్రం ఉపయోగకరమేనని అంటున్నారు. స్పాట్ గోల్డ్, గోల్డ్ ఫ్యూచర్స్‌లో దూకుడు కనిపిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ బంగారం ధర 2781 డాలర్లుగా ఉంది. అటు మనదేశం లోనూ బంగారం ధర పెరుగుతోంది. ఇండియన్ బులియన్, జ్యుయెలరీ అసోసియేషన్ (ఐబిజెఎ) ప్రకారం తొలిసారి రూ. 80,194 దాటింది. 2024, అక్టోబర్ 30నాటి రూ.79,681ని దాటేసింది. ట్రంప్ తాజా నిర్ణ యాలతో ఆర్థికవ్యవస్థలు దెబ్బతింటాయని ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. అందుకే బంగారం ధరలు పెరుగు తున్నాయి. బంగారం పెరగడానికి 4 కారణాలు, బంగారం పెరగడానికి నాలుగు కారణాలు కనిపిస్తున్నా యన్నారు బిజినెస్ నిపుణులు.

అంతర్జాతీయంగా పసిడికి డిమాండ్ పెరుగుతోందని, ట్రంప్ వచ్చిన తర్వాత ఆర్థిక మాంద్య భయాలు పెరిగి పోయాయని తెలిపారు. బంగారం నిల్వలు పెంచుకోవ డానికి అన్ని దేశాల సెంట్రల్ బ్యాంకులు ఫోకస్ చేస్తు న్నాయి. మరోవైపు అంతర్జాతీయంగా యుద్ధభయాలు పెరిగాయి. ఈ పరిస్థి తుల్లో స్టాక్‌మార్కెట్లు అంత సేఫ్ కాదని నిపుణులు అంచనా వేస్తు న్నారు. అందుకే బంగారంపై భారీగా పెట్టుబడులు పెరుగుతు న్నాయి. అలాగే మన స్టాక్‌మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు తమ షేర్లను అమ్ముకుంటున్నారు. దీంతో డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం పతనం అవుతోంది. అన్ని కారణాలతో బంగారం ధర పెరుగుతోం దని ఆర్థికవేత్తల అంచనా.

## అమ్మకాల్లో ఆటోమొబైల్ టాప్‌గేర్

**న్యూఢిల్లీ, జనవరి 25:** తయారీ కంపెనీల నుంచి డీలర్లకు చేరిన వాహనాల సంఖ్య 2024లో 11.6శాతం పెరిగి 2,54,98,763 యూనిట్ల కు చేరుకుందని సొసైటీ ఆఫ్ ఇండి యన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యా క్చరర్స్ (సియామ్) తెలిపింది. వినియోగదారుల నుంచి సాను కూల సెంటిమెంట్ నేపథ్యంలో ద్విచక్ర వాహనాలకు బలమైన డిమాండ్ ఈ వృద్ధికి దోహదం చేసిందని సియామ్ తెలిపింది. 2023లో హెల్‌సేల్‌గా అమ్ముడైన మొత్తం వాహనాల సంఖ్య 2,28,39,130 యూనిట్లు. 2024 ఆటో పరిశ్రమకు సహేతుకంగా మంచిదే. విని యోగదారుల సానుకూల సెంటిమెంట్, దేశ స్థూల ఆర్థిక స్థిరత్వం అన్ని వాహన విభాగాలలో వృద్ధిని అందించడంలో సహాయపడింది. భారత ప్రభుత్వ స్థిర విధాన పర్యావరణ వ్యవస్థ కొన్నేళ్లుగా కొనసాగడం 2024లో పరిశ్రమకు కలిసి వచ్చింది. భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో ద్వారా సానుకూల సెంటిమెంట్‌తో కొత్త సంవత్సరం ప్రారంభమైంది. ఈ ఊపు 2025లో వృద్ధి ని మరింత ముందుకు తీసుకువెళుతుంది అని సియామ్ ప్రెసిడెంట్ శైలేష్ చంద్ర తెలిపారు. ద్విచక్ర వాహన విభాగం హోల్‌సేల్‌లో గత యేడాది 14.5 శాతం దూసుకెళ్లి 1,95,43,093 యూనిట్లు నమోదైంది. స్కూటర్స్ విక్రయాలు 20శాతం అధిక మై 66,75,231 యూనిట్లు, మోటార్ సైకిల్స్ 12శాతంపెరిగి 1,23,52,712 యూనిట్లకు చేరుకున్నాయి. ప్యాసిం జర్ వాహనాలు 4శాతం పెరిగి 43 లక్షల యూనిట్లు, త్రీవీలర్స్ 7శాతం పెరిగి 7.3 లక్షల యూనిట్లకు చేరాయి. ప్యాసింజర్ వాహనాలు, త్రీవీలర్స్ ఒక యేడాదిలో ఈ స్థాయిలో హోల్‌సేల్ అమ్మకాలు నమోదు కావడం ఇదే తొలిసారి.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.